member that the first and second batches of Supplementary Estimates were presented in August and December respectively. The Supplementary Estimates presened then were solely for 'New Service' Schemes. (New Service means a service, expenditure of which is not contemplated in the Budget for the year and for which a a Supplementary statement of expenditure should be presented to the Legislature).

The present batch of the Supplementary Estimates relates not only to 'New Service' schemes but also to excesses over grants voted by the Assembly. Details of the Estimates are given in the Explanatory Note, copies of which have been placed on the Table of the House.

These Supplementary Estimates fall under 38 diferent grants including two wholly 'Charged' items. The total of all the Supplementary grants relating to the Revenue Account is Rs. 20.46 lakhs under 'Charged' and Rs. 670.86 lakhs under 'Voted'. The supplementary grant under Capital Account is Rs. 366.68 lakhs while that under Debt Heads amounts to Rs. 4130.76 lakhs uuder 'Charged' and Rs. 678.05 lakhs under 'Voted'.

But the above items do not all represent net increase over the Budget appropriations. In the case of the expenditure on equipment provided for the Kurnool and Guntur Medical Colleges and the Gandhi Medical College, Hyderabad (item 2 under Demand XVIII Medical), the entire amount of Rs. 15.00 lakhs will be reimbursed by the Government of India. Similarly the sum of Rs. 13.20 lakhs provided for scholarships to the students belonging to Backward Classes (item 1 under Demand XXVI Welfare of Scheduled Tribes, Castes, etc) will be reimbursed by the Government of India.

In certain other cases, supplementary grants have been necessitated by a change in classification e. g. expenditure on Leprosy Centrol Scheme shown under 'Demand XIX-Public Health' has been transferred to 'Demand XVIII-Medical'. Similarly, expenditure on operation and maintenance charges of the completed works relating to the Machkund Hydro Electric Joint Scheme originally provided for under 'Demand XLV-

Capital Outlay on Electricity Schemes has been transferred to 'Demand XXVIII Electricity.' In such cases, there will be corresponding savings under the Demand under which provisions were originally made.

Under the system of 'gross budgeting', the vote of the Legislature has to be taken for the gross items. This has led to the exhibition of a large amount of Rs. 1.14 crores under 'Demand XLV Capital Outlay on Electricity Schemes' even though there is a credit of Rs. 1.13 crores resulting in the net increase of only Rs. 1 0 lakh.

In certain cases the amounts provided will be ultimately met from Funds such as Famine Relief Fund. Under Grant IX Irrigation the amount of Rs. 28 lakhs provided for carrying out repairs etc., to minor irrigation works with a view to provide labour for the unemployed, and the amount of Rs. 73.91 lakhs provided for restoring the irrigation sources damaged by natural calamities, viz., heavy floods or rains in 1959, will be met from the Famine Relief Fund

In regard to Plan allocations certain new schemes under the Plan for which there is no budget provision have been introduced during the course of the year and in such cases token provisions of Rs. 100 are included in the Supplementary Estimates wherever the expenditure can be met by re-appropriation of funds within the grant. In other cases the actual amounts that are likely to be spent during the current year are provided.

As regards non-Plan items, instructions were issued as far back as January 1957 to all Heads of Departments to take steps to ensure that the provision is not exceeded under any of the heads under their control. The excesses mentioned above have occured inspite of the efforts made by the Heads of Department to keep down the expenditure. In fact, these excesses are more or less of the natnre of committed expenditure.

మిస్టర్ స్పీకర్ : ఈ Supplementary Demands ను తమ యెదుట గౌరవనీయ మంత్రిగారు ప్రవేశపెట్టారు. గౌరవసభ్యులు దీనిమీద కోత తీర్మానాలను 22-3-1960 వ తేదీ 3 గంటలలోపల దాఖలు చేయవచ్చును. దీని విచారణ, వోటింగు 25 తారీఖున జరుగుతుంది. ఇక నిన్నటి కార్యక్రమం గురించి గౌరవమంత్రిగారు చెప్పుతారు.

**BUDGET FOR THE YEAR 1960-61**
**VOTING OF DEMANDS FOR GRANTS**
*DEMAND No. XXV - Other Miscellaneous Departments Rs.* 1,22,50,900

*Mr. Speaker :* First, I think it is better that the Hon. Minister for Social Welfare replies. Then the Hon. Minister for Labour and Agriculture can reply.

*The Minister for Social Welfare (Smt. Masoma Begum) :* Mr. Speaker Sir, at the outset I must say that there have been no cut motions tabled as such for the "Women's Welfare" and I thank the hon. Members for not having done so.

*Mr. Speaker* : Probably, they did not know that you included the item in the 'Other Miscellaneous Departments'.

*Sri P. Sundarayya (Gannavarm):* There is nothing to be cut, sir. There are only Rs. 2 or 3 lakhs provided under this item and that too is for staff and establishment. About Rs. 3000 or so are provided for scholarships and other things. So, what is there to be cut in that?

*Smt. Masoma Begum :* Several hon. members, sir, have objected to this Demand having been classified under the Miscellaneous Departments and the hon. Speaker also has agreed that "Women's Welfare" should not have been included in this. This suggestion of yours, Sir, and that of the hon. members will be borne in mind when the demand for 1961-62 is moved.

One of the hon. members Sri Ramulu had mentioned that beggar home should really be a home for beggars. A beggar home as conceived by the Planning Commission for the present is merely intended for the disabled beggars and is therefore more or less a charitable institution with small scale industrtes like carpentry, leather works, hosiery, cane work, embroidery, nawar making, weaving, etc. There are at present two beggr homes run by the Social Welfare Department–one for men and one for women–at Hyderabad and the strength is 100in each. It is proposed to expand them by taking a few more inmates. The larger problem of eliminating begging which is a social problem is proposed to be tackled very rigourously after the beggar homes which the Corporations of Hyderabad and Secunderabad proposed to be

run with Government aid under the grants-in-aid schemes, begin to function.

An hon. lady member of the House, Sir, had referred to the Women's Welfare Department saying that the manner in which it has been classified in the budget is rather casual and it should be given greater importance She wanted to have details at least for the future so that the hon. members might offer useful suggestions. The Government, Sir, are fully aware of the importance of this department and that is why it has become a permanent one.

The following are the non-agency plan schemes that are proposed to be taken up in 1960-61 at the cost shown against each. I shall read out the schemes, Sir:

1. In Andhra — continuance of service homes at Hyderabad and Anantapur costing about Rs. 2·90 lakhs.

2. Continuance of four vocational training centres. I had the occasion of visiting one of these vocational training centres where typewriting and secretariat work are being taught to the girls and it is being run in a very nice way. We are thinking of introducing more such centres in other areas also.

3 Then, provision of hostel facilities for the three vocational training centres at Cuddappah. Eluru and Anantapur—Rs. 0 200 lakhs.

4. Expansion of administration in Andhra—Rs. 0.500 lakhs.

5. Rehabilitation programme—Rs. 0. 100 lakhs.

6. Improvement of existing women welfare branches—Rs. 0.200 lakhs.

7. Continuance of Arundhati Seva Sadanam, Allagudda in Kurnool district—Rs. 0.160 lakhs.

8. Continuance of service home at Kannapuram, newly opend this year—Rs. 0.430.

This is for the Andhra region. And now, for the Telangana:

1. Expansion of the administration—Rs. 0.870 lakhs.

2. Continuance of Women Welfare Branches and creches—Rs. 0. 600 lakhs.

3. Opening of three vocational centres—Rs. 0.560 lakhs.

And the total expenditure will be, Sir, Rs. 6.870 lakhs. The estimate for running the Women Welfare Department is Rs. 4.474 lakhs. The activities of the department were extended to the Telangana area only in 1959-60, by appointing an Assistant Women Welfare Officer for each District and by opening seven welfare branches. All the schemes find a place in the several publications that were brought out by the Planning Department which were circulated to the hon. members.

In 1960-61, three new vocational training centres and two creches are proposed to be opened in Telangana area.

The hon. lady member also referred to the Children's Protection Act and said that inspite of the Act, the living conditions of the several children have not improved. This is collosal problem, sir, which is receiving due attention. The fact that there is a department to look after such cases in the twin cities is serving as a deterrant as the number of cases of illtreatment of children is really going down.

The hon. member has also suggested that provision of cycle rickshaws to Mukhyasevikas should be made. This is not covered by this demand. However, I may observe that it does not seem to be a practical suggestion as the cycle-rickshaws can be used only in the dry season in the country-side. She has also suggested that it would be advantageous if the two gramsevikas working in a block, work in the same area jointly. This is also not covered by this demand. However, the suggestion does not seem to be again practicable as it may result in the waste of man-power. She also had referred to the Scheduled Tribes Finance Development Corporation but as this item also does not come under this Demand, I shall wait till the other Demand is moved.

వ్యవసాయ శాఖామంత్రి (శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి): అధ్యక్షా, ఈ Miscellaneous Demands కు సంబంధించినంతవరకు గౌరవ సభ్యులంద

రికి వివరాలు సమర్పించబడినవి. దాంట్లో ఈ Labour కు సంబంధించినంత వరకు Administration Sections ఏవిధంగా పనిచేస్తున్నవి, నూతనంగా వచ్చే పథకాలు ఏమిటి, వాటికి ఏవిధంగా ప్రయత్నం చేయవలెను అనేది వివరంగా చెప్పబడింది. ఈ Miscellaneous Demands లో మిగతా కొన్ని subjects చేర్చడం గురించి గౌరవసభ్యులు ఆక్షేపణ తెలిపారు. కొంతమంది ఈ Miscellaneous Demand లో Labour ను చేర్చడంవల్ల దీనిప్రాముఖ్యత తగ్గిపోయిందని ఇది ప్రత్యేకంగాఉంటే బాగుంటుందని చెప్పారు. శ్రీమతి అమ్మన్నరాజాగారు దీనిని కలగూరగంప చేశారని అన్నారు. ఆవిధంగా భావించడం భావ్యంకాదని మనవి చేస్తున్నాను.

ఈ రోజులలో లేబరుయొక్క ప్రాముఖ్యత ప్రత్యేకంగా నేను చెప్పవలసిన అవసరం లేదు. లేబరుయొక్క ప్రాముఖ్యత అందరికీ తెలుసు. వ్యవసాయ రంగంలో గాని, పారిశ్రామిక రంగంలో గాని, లేబరుయొక్క సంక్షేమము, వారి బాగోగుల గురించి ప్రభుత్వం ప్రత్యేకంగా ఆలోచిస్తోంది. వారిసౌకర్యం కొరకు ఏ విధంగా ప్రయత్నం చేయాలి, ఉన్న చట్టాలలో ఏ విధంగా మార్పులు తీసుకురావాలి, నవీనచట్టాలు ఏ రీతిగా తేవాలి, వారి working conditions బాగున్నవా, వారి వేతనాలు ఏ విధంగా ఉన్నవి; వారి సంక్షేమంకొరకు, వారి ఆరోగ్యంకొరకు, విద్యకొరకు ఏ విధమైన సౌకర్యము కలుగజేయాలి అనేది ప్రభుత్వం ఆలోచిస్తోంది. దానికొరకు కమిటీలువేసి, వాటిద్వారా వారి మంచిచెడ్డలు విచారించి, వారికి ఏ విధముగా సహాయము చేయాలో, అవి చట్టాలరూపేణ తీసుకురావడం జరుగుతోంది. అయితే అక్కడక్కడ clash of interests వస్తూంటాయి. మేనేజ్‌మెంట్ ఒక విధంగా, కార్మికులు ఒక విధంగా ఆలోచించడం జరుగుతోంది. వారి పర్యవేక్షణకొరకు ఉద్యోగస్థులను నియమించి ఏ విధంగా కంట్రోలు చేయాలో ఆలోచించడం జరుగుతోంది.

కొన్ని సంవత్సరాల క్రితము కార్మికుల బాగోగులు విచారించుటకు చట్టాలు లేకుండెను. కార్మికులు, యజమానుల mercy పైన ఆధారపడి ఉండే రోజులు గతించినవి. ఇప్పుడు కార్మికుల సంక్షేమం కొరకు నవీన చట్టాలను ఏ తీరుగా తీసుకురావలెనో ఆలోచనలు జరుగుతున్నవి.

కొందరు గౌ. సభ్యులు చెబుతూ కార్మికులకు ఎవిధంగాను సౌకర్యము కలిగించలేదని, వారికొరకు చేసిన చట్టాలు అమలులోకి రావడంలేదని, కార్మికులు నష్టపడుతున్నారని చట్టాలలో వారికొరకు ఉన్న వసతులు వారికి అందుబాటు కావటంలేదని కనీస వేతనాలు దొరుకుటలేదని, కూలి గిట్టుబాటు కావడంలేదని చెప్పారు. ఫ్యాక్టరీలలోకూడ ప్రమాదాలు ఎక్కువ అవుతున్నవని అవి అరికట్టడానికి ప్రయత్నము ఏమీ చేయుటలేదని చెప్పారు. ఉన్న సంఖ్యలను

...ట్టి చూస్తే ప్రతి సంవత్సరము ఏవిధముగా ప్రమాదాలు తక్కువ అవుతున్నదీ, కార్మిక సంక్షేమముకొరకు ఏవిధముగా ప్రయత్నం జరుగుతోంది, కొత్త పథకాలను ఏవిధంగా అమలులోకి తెస్తున్నది గమనిస్తే స్పష్టం అవుతుంది. ప్రతిపక్ష నాయకులు, కార్మిక రంగంలో పనిచేసే వివిధ వర్గాలవారు, వేరే సంస్థలకు సంబంధించిన మిత్రులు కొన్ని **constructive suggestions** యిచ్చారు. ముఖ్యంగా ప్రతిపక్షనాయకులు ఈ డిమాండ్ పైన మాట్లాడటం, వారు కొన్ని **constructive suggestions** యివ్వడం చాల బాగుంది. వారి **suggestions** తప్పకుండ దృష్టిలోకి తీసుకొని కార్మికులకు ఏ తీరుగా సౌకర్యములు కలుగచేయవలసినదీ ఆలోచించబడుతుందని తమద్వారా మనవి చేస్తున్నాను.

మనది వ్యవసాయ రాష్ట్రమనేది ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. అయినప్పటికికూడ **industrial development** కొరకు ప్రయత్నం చేస్తున్నాము. కేవలం వ్యవసాయంమీద ఆధారపడి ఉంటే కార్మికుల బాగోగులకు, వారియొక్క వేతనాలు ఎక్కువ కావడానికి వీలులేదు. కనుక వ్యవసాయ రంగంలో వత్తిడి తగ్గించి, కొందరిని పారిశ్రామిక రంగంలోకి తెస్తే ఈ రెండు రంగాలలోని కార్మికుల సంక్షేమము బాగుపడడానికి అవకాశం ఉంటుంది. అందువల్ల పారిశ్రామికంగా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని ఎన్నో విధాల ప్రయత్నం జరుగుతోంది. లేబరుకు సంబంధించినంత వరకు కేంద్ర ప్రభుత్వంనుంచి ఒక పాలసీ నిర్ణయించబడి రాష్ట్రముకు అందజేయబడుతున్నది. ఆ పాలసీ ప్రకారం ఫ్యాక్టరీస్‌లో అయితేనేమి **Boilers** లో అయితేనేమి లేబరు సంక్షేమం విషయమై అమలు జరపడానికి ప్రయత్నం చేస్తున్నాము. కార్మికులు తమ ట్రేడుయూనియన్ను రిజిస్టరు చేసుకొనుటకు సమైక్యంగా ఉండి తమ గ్రీవెన్సెస్ రిప్రెజెంట్ చేసుకొని పరిష్కారము చేసుకొనుటకు వీలు కలిగించబడినది. కనుక రాష్ట్రములో ఆవిధముగా ఏర్పడిన ట్రేడు యూనియన్లు ఉన్నవి, వాటిలో వివిధ పార్టీలు పనిచేస్తున్నవి. వారి అవసరాలకొద్దీ కష్టాలను పరిశీలిగా తొలగించాలో, అందుకొరకు కార్మికనాయకులు పనిచేస్తునే ఉన్నారు. కాని విదేశాలలో ఉన్నట్లు మనదేశములో ఒక పద్ధతి లేదు. కార్మిక సంఘాలు కార్మిక నాయకులుగా పనిచేయుటలేదు. కార్మికులు మన దేశములో నిరక్షరాస్యులుగా ఉన్నందున, తమ బాగోగులు విచారించి న్యాయముగా తమ గ్రీవెన్సెస్ రిప్రెజెంట్ చేసుకొనే పరిస్థితిలో లేరుగనుక బయటివారే కార్మికుల కష్టనష్టాలను రిప్రజెంట్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. రానురాను కార్మికులు చదువుకొంటున్నవారైనందున, ముఖ్యంగా తమ బాగోగులు తామే రిప్రెజెంట్ చేసుకొనుటకు ప్రయత్నం చస్తున్నారు-

ఆ విధముగా వర్కర్సు విద్యావంతులగుటకు ప్రభుత్వం సౌకర్యాలు కలుగజేస్తున్నారు.

యజమానులకు, కార్మికులకు తగాదాలు వచ్చినప్పుడు వాటిని ఏ విధంగా పరిష్కారం చేసుకోవాలనేది ఒక **Code of discipline**, కొన్ని నియమాలు ఏర్పాటు చేశాము. సమ్మెల ద్వారాను, దౌర్జన్యము ద్వారాను తగాదాలను పరిష్కరించడం కాకుండ **Code of discipline** ఒక **procedure** ఏర్పాటు చేయడం జరిగింది. కార్మికుల వేతనాలుకూడ **Cost of living** ననుసరించి మార్చడానికి 15 వ, 16 వ లేబరు కాన్ఫరెన్సులలో ఆ విషయానికి ముఖ్యంగా ప్రాముఖ్యత యివ్వబడింది. అన్ని వర్గాలకు, అన్ని పక్షాలకు సంబంధించిన ప్రతినిధులు ఆ కాన్ఫరెన్సులలో పాల్గొనడము, కొన్ని ముఖ్య నిర్ణయాలు తీసుకోవడము, ఆ నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్రప్రభుత్వానికి పంపించడము జరిగింది. వాటిననుసరించి, ఏ కార్యక్రమం జరిగినా, **Code of discipline** కూడ దృష్టిలో పెట్టుకొని ఈ పరిష్కారాలు చేయడానికి ప్రయత్నం జరుగుతూనే ఉంది. మిత్రులు పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు చెబుతూ ఆ విధంగా **Code of discipline, Code of procedure,** ముఖ్యంగా 16 వ లేబరు కాన్ఫరెన్సులో చెప్పినది ఈ రాష్ట్రములో అమలు చేయడం లేదని, కేవలం నామరూపేణ ఉందని చెప్పారు. అది వాస్తవం కాదని మనవిచేస్తున్నాను. తగాదాలు వచ్చినప్పుడు, **conciliation** కొరకు కొంతమంది ఆఫీసర్సు, నియమితులైనారు. వీరైనంతవరకు **concilialion** ద్వారా తగాదాలు తీర్చుటకు ప్రయత్నం చేస్తున్నారు. అది కాకపోతే **adjudication** కు పంపడము, ప్రత్యేకంగా కొన్ని లేబర్ కోర్టులు, **Industrial Tribunals** ఏర్పాటుకావడం, వాటిద్వారా గ్రీవెన్సెస్ తీర్చడానికి ప్రయత్నం చేస్తున్నారు. కాని మూడవ ప్రణాళికలో ఈ తగాదాలు, ఈ కోర్టులద్వారా తీరితే బాగుండదని కాలయాపన జరుగుతోందని, యీ కాలయాపన తీసివేయడానికి గాను, ఈ తగాదాలను **mutual** గా తీర్చుకోవడానికి ప్రాముఖ్యత యివ్వబడుతోంది. ఈ తగాదాలు వచ్చినప్పుడు కార్మికుల ప్రతినిధులు, యజమానుల ప్రతినిధులు ఒకచోట కూర్చొని, తమలో తాము చర్చించుకొని, ఏ తీరుగా పరిష్కారం చేసుకొనవలెనో, **mutual arbitration** ప్రకారం తగాదాలు తీర్చుకొంటే బాగుంటుందనే ఆలోచన ఉన్నది. కోర్టులకు వెళ్ళితే దానిపైన **appeals,** తరువాత హైకోర్టుకు, సుప్రీంకోర్టుకు వెళ్ళడం, ఇదంతా లేకుండ కేవలం **mutual** గా **adjustment** జరిగి పరిష్కారం చేసుకొంటే బాగుంటుందనే ఉద్దేశముతో ఆ విధమైన ఏర్పాట్లు జరుగుతున్నవి.

ఇదేగాక, కొన్ని వాలంటరీ ఆర్బిట్రేషన్స్ కూడ వెళ్తే బాగుంటుందనే ఆలోచన చేయబడుతున్నది. వచ్చిన తగాదాలన్నీ వీలున్నంతవరకు త్వరగా

పరిష్కారము చేయటానికి ప్రయత్నము జరుగుతున్నది. కోర్టువారు ఇచ్చిన అవార్డ్సు సరిగా ఇంప్లిమెంటేషన్ జరగటంలేదని ప్రతిపక్షసభ్యులు చెప్పారు. వారు ప్రత్యేకింగా ఒక కాంక్రీట్ కేసు అయినా ప్రభుత్వదృష్టికి ఇంతవరకు తీసుకువచ్చింది లేదు. వారు ప్రత్యేకంగా ఒక కాంక్రీట్ కేస్ ప్రభుత్వదృష్టికి తీసుకువస్తే తప్పకుండా చర్య తీసుకోబడుతుంది. ఈ ప్రభుత్వం యజమానులకు అనుకూలంగా ప్రవర్తిస్తున్నదని అన్నారు. ఆవిధంగా గౌరవసభ్యులు భావించ నవసరం లేదు. కార్మికులయొక్క సంక్షేమమే అన్నింటికన్నా ముఖ్యమైనది. ఉత్పత్తి చేసేవారు కార్మికులు. వారికి తగిన సౌకర్యాలు కలుగజేయాలి. 15వ లేబర్ కాన్ఫరెన్స్‌లో ఏదైతే వెలవిచ్చారో, దాంట్లో తెలపబడిన మినిమమ్‌నీడ్స్ కార్మికులకు అందజేయటానికి ప్రభుత్వము ఆలోచన చేస్తోంది. కాని అప్పుడప్పుడు కొన్ని చిక్కులు వస్తూఉంటాయి. అందువల్ల కొంత కాల యాపన జరిగితే ఒరగవచ్చును, ఎన్నో సంవత్సరాలనుండి ఉన్న పద్ధతులను మార్చాలంటే కొంత వ్యవధి కావాలి. ప్రస్తుతము పెరిగిపోయిన కాస్ట్ ఆఫ్ లివింగ్ దృష్టిలో పెట్టుకొన్నప్పుడు, వ్యవసాయ కార్మికులకు సరిఅయిన కూలి లభించటములేదు ; వారికి సరైన రక్షణలు ఇంతవరకు కల్పించబడలేదు అని అంటే అందులో అతిశయోక్తి ఎంతమాత్రం లేదు. వాళ్ళ కష్టాలకు తగిన ఫలితం మనం అందచేసినపుడే, వారి పిల్లలు చదువుకోటానికి, వారు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోటానికి అవకాశం ఏర్పడుతుంది. కాబట్టి మనం వారి కష్టాలకు తగిన ఫలితం అందేటట్లు చూడవలసి ఉన్నది. వారు నివ సించటానికి అవసరమైన గృహాలు నిర్మించవలసి ఉన్నది. ఈ విధమైనటువంటి సౌకర్యాలన్నీ ప్రభుత్వము చేయటానికి ప్రయత్నిస్తున్నది. కాని, ఇవన్నీ కేవలం ఒకే రోజులో చేయటం సాధ్యంకాదు. ఊరికే స్కీములు కాగితంమీద రాస్తే చాలదు. వాటిని నిర్మాణము చేయుటకు కొంత వ్యవధి అవసరం ఉంటుంది. పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు కూడ ఇండ్లవసతి కల్పించ టానికి ప్రభుత్వము ప్రయత్నము చేస్తున్నది. వారి వేతనాలు, కూలి నిర్ణయిం చుటకు కొన్ని వేజ్‌బోర్డ్సు ఏర్పాటుచేయటం జరిగింది. ఆ వేజ్‌బోర్డ్సు కొన్ని ప్రపోజల్స్ ఇచ్చారు. వారికి జీతాలు ఏవిధంగా ఇవ్వాలి ? వారికి కూలి ఎంత ఇవ్వాలి ? కాస్ట్ ఆఫ్ లివింగ్ ఎంత పెరిగింది ? మనకున్న పరిస్థితులదృష్ట్యా వారి ఆర్థిక పరిస్థితిని ఎంతవరకు అభివృద్ధి చేయగలము ?—ఈ విషయాలన్నీ ప్రభుత్వము ఆలోచిస్తున్నది. మినిమమ్ వేజెస్ కొరకు కొన్ని కమిటీలు ఏర్పాటు చేయబడ్డాయి. తొమ్మిది కమిటీలు ఏర్పాటుచేయబడ్డాయి. ఆ కమిటీలు రిపోర్ట్సు ప్రభుత్వానికి ఇవ్వటం జరిగింది. ఆ కమిటీలలో అన్ని పక్షాలవారికి ప్రాతినిధ్యం ఇవ్వబడింది. ఏవో కొన్ని కమిటీలలో ఇవ్వకపోతే ఇవ్వక పోవచ్చును.

శ్రీ పి. సుందరయ్య: ఆ తొమ్మిది కమిటీలలో మూడు కమిటీలలో మాత్రమే ఎ. ఐ. టి. యు. సి ప్రతినిధులు ఉన్నారు. మిగిలిన ఆరు కమిటీలలో లేరు. మంత్రిగారు ఏదో ఒక కమిటీలో మినహాయించి మిగిలిన కమిటీలలో వారికి ప్రాతినిధ్యం ఇచ్చినట్లు చెబుతున్నారు. వ్యవసాయ కార్మిక రంగంలో —ఎ. ఐ. టి. యు. సి లో ఉన్నవారికన్నా—మిక్కిలి అనుభవజ్ఞులు ప్రభుత్వం వారు వేసిన కమిటీలలో ఉన్నారని నేను అనుకోవటంలేదు.

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి: ఇవి చాలా చిన్నచిన్న కమిటీలు. ఇవి కేవలం రికమెండేటరీ బాడీస్ మాత్రమే. సెంట్రల్ కమిటి ఏదైతే ఉన్నదో, అందులో అందరికీ ప్రాతినిధ్యం ఇవ్వటము జరిగింది. కాబట్టి ఎ. ఐ. టి. యు. సి వారికి ఏమి అగౌరవము జరగలేదు. సరైన ప్రాతినిధ్యం వారికి ఇవ్వబడింది. ఈ చిన్నకమిటీలు చేసిన రికమెండేషన్స్ ఆ సెంట్రల్ కమిటీ ముందుకుపోతాయి తర్వాత గవర్నమెంట్ వద్దకు వస్తాయి. కాబట్టి చిన్నకమిటీలు చేసిన రికమెండేషన్స్ సవరించ దలచుకొంటే, సెంట్రల్ కమిటీవారు సవరించవచ్చును. దానిని దృష్టిలో పెట్టుకొని, కొన్ని చిన్నకమిటీలలో కొందరికి ప్రాతినిధ్యం ఇవ్వకపోవటం జరిగితే జరిగిఉండవచ్చునుగాని, ఇది కేవలం ఏదో పక్షపాతంతో చేసిన వ్యవహారం కాదని ప్రతిపక్షనాయకులకు మనవి చేస్తున్నాను. ముందు ఏర్పాటు చేయబోయే కమిటీలలో అందరికీ ప్రాతినిధ్యం ఇచ్చుటకు ప్రభుత్వం ఆలోచిస్తుంది. స్టేట్ లెవల్‌లో ఉన్న అన్ని పక్షాలవారికి సరైన ప్రాతినిధ్యం ఇవ్వబడింది. లేబర్ ఎడ్వయిజరీ బోర్డ్సులో, ఇవాల్యుయేషన్ అండ్ ఇంప్లిమెంటేషన్ కమిటీస్‌లో — కార్మికుల సంక్షేమంకొరకు ఏర్పాటు చేయబడిన అన్ని కమిటీలలో—ఐ. ఎన్. టి. యు. సి కి, ఎ. పి. టి యు. సి. కి, ఎ. ఐ. టి. యు. సి కి, అన్ని పక్షాలకు సరైన ప్రాతినిధ్యం ఇవ్వబడింది. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం పక్షపాతదృష్టితో వ్యవహరించటంలేదని గౌరవ సభ్యులకు నేను మనవిచేస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య: ఇరవై జిల్లాలలో ఏర్పాటు చేసినటువంటి ఎంప్లాయిమెంట్ అండ్ రిసెటిల్‌మెంట్ కమిటీలో ఎ. పి టి. యు. సి తరఫున ఒక్కరినికూడ వేయలేదు. అవి కేవలం ప్రభుత్వానికి రికమెండ్‌చేసే కమిటీలు కావు. అవి తాత్కాలికమైన కమిటీలు కావు. అవి పర్మనెంట్‌గా ఉండబోయే కమిటీలు. ఆ 20 జిల్లాలలోఉన్న 20 కమిటీలలో ఎ. పి. టి. యు. సి వారికి ప్రాతినిధ్యం ఇస్తారా?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి: అవి గవర్నమెంట్ తరఫునుండి ఏర్పాటు చేసిన కమిటీలుకావు. కలెక్టర్స్, తమ ప్రాంతంలోఉన్న పరిస్థితులను విచారించి కొందరిని రికమెండ్ చేయటం జరిగింది. కలెక్టర్స్ సూచించిన ప్రపోజల్స్‌ను

ఆధారంగా చేసుకొని ఆ కమిటీస్ ఏర్పాటుచేయటం జరిగిందిగాని, ఈప్రభుత్వం ఇక్కడనుండియే ఆలోచించి, ఏదో పక్షపాతదృష్టితో ప్రవర్తించి, ఏర్పాటు చేసిన కమిటీలుకావు. ఏమైనా—ముందు ఏర్పరచబోయే కమిటీలలో తప్ప కుండా అన్ని పక్షాలవారికి ప్రాతినిధ్యం ఇస్తాము. గౌరవసభ్యులు జిల్లాలలో ఏర్పాటుచేసిన సంఘాల విషయం సెలవిచ్చారు. ఇంకా కొన్ని జిల్లాలలో సంఘాలు ఏర్పాటు కావలసిఉన్నవి. మహబూబ్‌నగర్, మెదక్ జిల్లాలలో ఇంకా ఆ సంఘాలు ఏర్పాటు కావలసి వున్నవి, ఆ సంఘాలలో అన్నివర్గాల వారికి ప్రాతినిధ్యం ఇవ్వటానికి ప్రయత్నము చేస్తాము. ఇప్పుడుఉన్న కమిటీలు ఇదివరకే ఏర్పాటు చేయబడివున్నవి. వాటి టరమ్ ఎక్స్‌పైర్ అయినతరువాత వేరే నూతనంగా కమిటీలు ఏర్పాటు చేసేటప్పుడు, తప్పకుండా అన్ని వర్గాల వారికి—ముఖ్యంగా ఆ ప్రాంతంలో ఆ రంగాలలో పనిచేసే వ్యక్తులనుకూడ దృష్టిలో పెట్టుకొని—ప్రాతినిధ్యం ఇవ్వటం జరుగుతుంది. ఆ రంగంలో పని చేసేవారికి, ఆ కమిటీలలో ప్రాతినిధ్యం ఇవ్వటానికి ప్రభుత్వం ఎన్నడూ వెను దీయదని మనవి చేస్తున్నాను.

**శ్రీ పి. సుందరయ్య :** ఉదాహరణకు కృష్ణా, గుంటూరు జిల్లాలు తీసు కోండి. అక్కడ 45 పర్సెంట్ కమ్యూనిస్టు పార్టీవారు ఉన్నారనేది 55 ఎన్నికల ద్వారా అందరికీ తెలిసిన విషయమే. కృష్ణా, గుంటూరు జిల్లాలలో ఎ. పి. టి. యు.సి. కార్యకర్తలుగాని, ఐ.ఎన్.టి.యు.సి. కార్యకర్తలు ఏ ఏ రంగాలలో పనిచేస్తున్నారు? అక్కడ ఉన్న కార్మికులలో వాళ్ళకు ఎంత ఎక్కువ పలుకుబడి వున్నది? అక్కడ ఎ.పి.టి.యు.సి. వర్కర్స్ పనిచేస్తున్నారనేది అక్కడి కలెక్టర్‌కు కనపడలేదా? ఆ రెండు జిల్లాలలో అయినా—అక్కడ గట్టిగా పనిచేస్తున్న ఎ. పి. టి. యు. సి. వర్కర్స్‌కు అక్కడి కమిటీలలో ఎందుకు ప్రాతినిధ్యం ఇవ్వడంలేదు? అక్కడ ఎప్పుడూ పనిచేయనటువంటి ఐ. ఎన్. టి. యు. సి. కార్యకర్తలు కలెక్టర్‌కు ఎక్కడ కనిపించారు?

**శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :** ఐ.ఎన్.టి.యు.సి. వారుకూడ ఆ ప్రాంత ములో పనిచేస్తున్నారు. ఎ. పి. టి. యు. సి. వారుకూడా ఆ ప్రాంతములో పనిచేస్తూండవచ్చును. అక్కడ కమిటీ ఇదివరకే ఏర్పాటు చేయబడింది. అవి ఇదివరకే ఏర్పాటయిన కమిటీలు. వాటి టరమ్ అయిపోయిన తరువాత, తిరిగి రి-కాన్‌స్టిట్యూట్ చేసేటప్పుడు తప్పక వారికి ప్రాతినిధ్యం ఇచ్చే విషయం ఆలోచన చేస్తామని మనవి చేస్తున్నాను.

**శ్రీ పి. సుందరయ్య :** ఇప్పుడు ఉన్న కమిటీలలో వారికి ప్రాతినిధ్యం ఇచ్చి, వారిని చేర్చేదానికి ఏమిటి అభ్యంతరం? అక్కడ ఉన్న కమిటీలలో

అవసరంగా ఒకరిద్దరు ఎ. పి. టి. యు. సి సభ్యులను తీసుకోవడానికి ఏమిటి అభ్యంతరం ?

*శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : ఏమీ అభ్యంతరంలేదు. ఆ విషయం తప్పకుండా ఆలోచిస్తాము. ఉన్నవాళ్ళను తీసివేయాలంటే చిక్కుగాని—ఉన్న సంఖ్యను ఎక్కువచేస్తే మంచిదే. ఇంకా మంచిసలహాలు వస్తాయి. ఆ కమిటీల యొక్క సభ్యుల సంఖ్యను ఎక్కువ చేయటానికి ఆక్షేపణ లేదని మనవి చేస్తున్నాను.

తెలంగాణా, ఆంధ్రప్రాంతాలకు వేరువేరు చట్టాలు ఉన్నాయి. ఆ చట్టాలను ఏవిధంగా సమీకరణ చేయాలనేది ప్రభుత్వం ఆలోచిస్తున్నది. రెండు ప్రాంతాలలో ఉన్న ఫ్యాక్టరీలకు, బాయిలర్స్‌కు సంబంధించిన చట్టములను లేబర్ లాస్‌ను సమన్వయం చేయాలి. కార్మికుల సంక్షేమానికి తోడ్పడేవిధంగా వాటిని తగువిధంగా మార్చాలి. అందుగురించి ప్రభుత్వం గట్టిగా ఆలోచన చేస్తున్నది. రెండవ పంచవర్ష ప్రణాళికలో చేసుకొన్న పథకాల ప్రకారము, కార్మిక సంక్షేమం కొరకు వెల్‌ఫేర్ సెంటర్స్ ఏర్పాటుచేయాలి. వారికి కొంత రిక్రియేషనల్ ఫెసిలిటీస్ ఇవ్వాలి, వారికి ఎడ్యుకేషనల్ ఫెసిలిటీస్ కలుగజేయాలి. కార్మికుల పిల్లలు చదువుకోటానికి వీలుగా కొన్ని గ్రంథాలయాలను ఆ సెంటర్స్‌లో ఏర్పాటుచేస్తే, ఆ కార్మికుల బిడ్డలు చదువుకోటానికి అవకాశం ఉంటుంది. ఇప్పటికే కొన్ని సెంటర్స్ ఏర్పాటు చేయటం జరిగింది. ఆ సెంటర్స్‌లో యీ కార్యక్రమము జరుగుతున్నది అని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. ఇండస్ట్రియల్ సేఫ్‌టీ, అండ్ ప్రొడక్టివిటీ సెంటర్ ఒకటి ఏర్పాటుచేయాలని ఆలోచన చేస్తున్నాము. దానికి కొంత డబ్బు కూడ కేటాయించబడింది. అందుకు అవసరమైన భవనాలుకూడ యీ సంవత్సరములో నిర్మాణం అవుతాయి. కొన్ని ప్రాక్టికల్ డిమాన్‌స్ట్రేషన్స్‌ద్వారా, నిరక్షరాస్యులయిన కార్మికులకు ఆరోగ్యం గురించి, విద్యగురించి, ప్రత్యక్షంగా తెలియపరిస్తే, వారు తమ పరిస్థితులను సరిదిద్దుకోటానికి అవకాశము ఉంటుందనే ఉద్దేశ్యంతో ప్రాక్టికల్ డిమాన్‌స్ట్రేషన్స్‌కూడ ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉన్నది. ఇందుకు ప్రయివేట్ ఇండస్ట్రీస్‌వారిని కూడ సమీకరించి కొంతడబ్బు పోగుచేయటము జరిగింది. ఇంతవరకు దాదాపు 37 వేల రూ.లు కలెక్ట్ అయినది. ఇంకా కొంతడబ్బు ఇతర ఇండస్ట్రీస్‌నుండి సేకరించిన తర్వాత, యీ ఇండస్ట్రియల్ సేఫ్‌టీ మరియు ప్రొడక్టివిటీ సెంటర్స్ ఏర్పాటు చేయబడతాయి. వీటిద్వారా నిరక్షరాస్యులుగా ఉన్న కార్మికులయొక్క సంక్షేమం కొరకు కృషిచేయటం జరుగుతుంది అని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

ఫ్యాక్టరీస్‌కు సంబంధించినంతవరకు **inspections** సరిగా జరగడము లేదు; ఏదో లాంఛన ప్రాయంగా సంవత్సరానికి ఒకసారి జరుగుతున్నవని చెప్ప డము జరిగింది. ఇప్పుడువున్న **staff** ను బట్టి, గత సంవత్సరం ఈ సంవత్సరం జరిగిన **inspection** ను బట్టి కార్యక్రమము చురుకుగానే జరుగుతున్నట్లుగా తెలుస్తుంది. ప్రమాదాలు తగ్గినవి. దీనినిబట్టి **inspections** సక్రమముగా చేయ బడుతున్నట్లు తెలుస్తుంది. **Occasional visits** ద్వారా యజమానులు చట్ట వుల్లంఘనము చేయకుండా చూడడము, అందుకు **precautions** తీసుకొనడం-తద్వారా ప్రమాదాలు తగ్గినవి. ఈ విషయాలను దృష్టిలోకి తీసుకున్నప్పుడు ఈ డిపార్టుమెంటు చురుకుగా పనిచేస్తున్నదో, లేదో తామే నిర్ణయించాలని మనవి చేస్తున్నాను.

**శ్రీ పి. సుందరయ్య : Industrial Safety Museum** ఏర్పాటు గురించి గత మూడేళ్ళనాడు వాగ్దానము చేశారు. దానికి డబ్బును కేటాయించడము కూడా జరిగింది. 1956 ఫ్యాక్టరీ యినస్పెక్టింగ్ రిపోర్టులోకూడ దానినిగురించి వుంది. మూడేళ్ళదాకా, అసలు స్థలమునుకూడా తీసుకొనలేకపోవడానికి కారణ మేమిటో మంత్రిగారు చెబుతారా, దానికి సంబంధించి **cut-motion** కూడా వుంది.

**శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:** దాని విషయములో కొన్ని చిక్కులు వచ్చినవి. మొదట ఈ **Centre** ను సికింద్రాబాద్‌లో ఏర్పాటు చేయవలయునని ఆలోచన జరిగింది. తరువాత, 'ఆ స్థలంమాది' అని కార్పొరేషన్‌వారు ఆక్షేపణ తెలియ బరచడము జరిగింది. దానిని అక్కడనుండి మార్చాము. తరువాత సర్దారుటాకీస్ వద్ద ఒక స్థలమును చూడడం జరిగింది. దానికికూడా కొన్ని **rights establish** చేస్తూ కొంతమంది ఆక్షేపణ తెలిపారు. తరువాత యింకొక స్థలమును దాని కొరకు ప్రత్యేకించడం జరిగింది. దాని కెటువంటి ఆక్షేపణలు లేవు. కార్యక్ర మము చురుకుగా సాగుతున్నది. ఇదివరకు దీనిలో కొంత జాప్యం జరిగినప్పటికి, యీ సంవత్సరము తప్పక యీ కార్యక్రమం పూర్తి అవుతుందని వారికి నేను ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను.

ఈ డిమాండుకు సంబంధించకపోయినా, మెడికల్ డిమాండులో ఈ ఎంప్లాయీస్ యిన్స్యూరెన్సు స్కీము కార్యక్రమం చురుకుగా సాగుతున్నది. ఇన్స్యూరెన్సు స్కీము, కార్మికులకు అందచేయవలసిన యితర **benefits** గురించి ఆ శాఖ పనిచేస్తున్నది. వాటికి సంబంధించిన పథకాలు తయారు చేయడం జరిగింది.

**Employment exchange** అన్ని జిల్లాలలో యిదివరకే ఏర్పాటు చేయడం జరిగింది. కాని, మహబూబ్‌నగర్, మెదక్ జిల్లాలలో యిదివరకు

యీ ఏర్పాటు జరుగలేదుగనుక ఆ జిల్లాలలో కూడా యీ సంవత్సరం ఏర్పాటు చేయవలయుననే ఆలోచన ఉన్నది, ఇవిగాక, ఒక **separate exchange** నాగార్జునసాగర్ ప్రాంతంలో ఏర్పాటు చేయడం జరిగింది. కార్మికులు అక్కడ ఎక్కువగా నున్నారు. నిరుద్యోగ సమస్యను నిర్మూలించ డానికిగాను ఆవిధంగా అక్కడ ఒక కేంద్రమును ఏర్పాటు చేయడం జరిగింది.

ఇంతవరకు, కేవలం **public section** లోనే వుద్యోగాలను భర్తీచేయవలె నని వుండెను. రోజురోజుకు నిరుద్యోగులు ఎక్కువ అవుతున్నారని సభ్యులు చెప్పారు. ఎన్ని కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది, అవి ఎంతమందికి వుద్యో గాలు యివ్వగలిగినవి అనే **figures** చూస్తే అందులో ఒక విషయం గమనించ వలసివుంది, అవి వాస్తవాన్ని చిత్రించడంలేదు. దానికొక కారణమున్నది. మన శక్తినిబట్టి ఎంతమందినయితే యీ శాఖలలో యిముద్చు కొనడానికి అవకాశ ముందో అంతమందిని యిముడ్చుకుంటున్నాము. కాని కొంతమంది ప్రైవేటు రంగంలో ఉద్యోగం సంపాదించుకుంటున్నారు. వారికావిధముగా ఉద్యోగములు దొరికినట్లుగా యీ కేంద్రాలలో నమోదు కావడంలేదు. అందువలన యీ అంకెలు ఎప్పటికీ అలాగే ఉండి, ఎక్కువగా కనిపిస్తున్నవి. జనాభా పెరుగుదల మేరకు అందరికీ వసతి కల్పించవలయునన్న అప్పుడప్పుడు చిక్కులు వస్తూ ఉంటాయి. దీనిని ఏ విధంగా **regulate** చేయవలయుననే విషయం ప్రభుత్వం ఆలోచించి, ఉద్యోగాలు ఇవ్వడంలో కొంత ప్రయారిటీని ఏర్పాటుచేసి ఖాళీలు ఏర్పడినప్పుడు ఎవరు ముందు రిజిష్టరు చేశారో, వారిని పిలిచి ఉద్యోగ సౌకర్యం కల్పించడం జరుగుతున్నది. ప్రైవేటు రంగానికికూడా దీనిని విస్తరింప చేయ వలయునని, అక్కడ ఉద్యోగాలు యివ్వబడుతున్న సంఖ్యకూడా సేకరింపబడా లని ఆలోచన ఉంది. కేంద్రప్రభుత్వంకూడా యీ విషయాన్ని ఆలోచిస్తున్నది. ఆ **information** సేకరించుటకు ప్రత్యేకంగా ఒకశాఖ ఏర్పాటు చేస్తే బాగుం టుందనే ఆలోచనకూడా ఉంది. ప్రస్తుతం యీ **information** సేకరణకు ఒక ఉద్యోగిని ఏర్పాటు చేశాము. ప్రైవేటు రంగములో ఖాళీలు ఏర్పడినప్పుడు వారు తెలపాలని వారిపై నిబంధన పెట్టాము, ఆ విధంగా అందరికీ సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఇంతేగాక, నివసించడానికి యిండ్ల సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని నేను యిదివరకే మనవి చేశాను. ప్రతి సంవత్సరం కొన్ని యిండ్లు కట్టడం జరుగుతున్నది. ప్రత్యేకంగా పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు ఆ విధంగా కొన్ని యిండ్లు గత సంవత్సరం కట్టడం జరిగింది. వచ్చే సంవత్సరంకూడా ఆ విధంగా మరికొన్ని ఇండ్లు కట్ట వలయునని ప్రయత్నము జరుగుతున్నది. ఇండ్ల నిర్మాణమునకు సంబంధించి పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు ఒక ఆక్షేపణను తెలిపారు. ఎక్కడనో ఊరిబయట

యీ ఇళ్ళు కడుతున్నారు అందువలన అవి కార్మికులకు ఏమాత్రం సౌకర్య వంపింగా లేవు అన్నారు. అందుకు ఉదాహరణగా విజయవాడలో నిర్మించిన యిండ్లని చెప్పినారు ఈ యిండ్లను నిర్మించేముందు కలెక్టరు ఇవి ఎక్కడ నిర్మించితే కార్మికులకు అనుకూలంగా, సౌకర్యంగా ఉంటుందనే విషయాన్ని యోచించి, ఆ ప్రాంతములో నిర్మింపజేయడం జరుగుతూ ఉంటుంది. అయితే, ప్రత్యేకంగా పట్టణం మధ్యలో కట్టాలంటే, అక్కడ యిరుకుగాను, గాలి, వెలుతురు లేకపోవడం, సరియైన స్థలం దొరకకపోవడం కారణంగా అక్కడ నిర్మించడానికి వీలుకాదు, విశాలమైన ప్రదేశమున్నచోట కార్మికులకు వసతి కలుగచేస్తే వారికి ఎక్కువ గాలి. వెలుతురు వస్తుందనే దృష్టితోనే ఇవి నిర్మింప బడుతున్నాయని, కార్మికులను యిబ్బంది పెట్టాలనే ఉద్దేశం ఎంతమాత్రంలేదని నేను ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను.

అన్నింటికంటె ముఖ్యమైనది—**Shops and Establishment Act** ను విస్తరింపచేయవలయుననే ఆలోచన ఉంది. **Grade I Panchayats** కు కూడా యిది **extend** చేయవలెననే ఉద్దేశ మున్నది. ఇదివరకు కొన్ని పంచాయితీలకు దీనిని **extend** చేయడం జరిగింది. కాని సరియైన సిబ్బంది లేకపోవడంవలన, పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లుగారు చెప్పినట్లుగా, **inspection** సరిగా జరగకపోవ డము వాస్తవమే. దీనిని ఏ విధంగా సరిదిద్దాలి? **Plan provision** ను బట్టి యీ సంవత్సరం యీ **inspecting staff** ను ఎక్కువ చేస్తాం. వారు యీ నియమాలను పర్యవేక్షిస్తారు. తృతీయ ప్రణాళికలో మిగతా అవసరమైన **staff** ను ఏర్పాటు చేసుకొనడం జరుగుతుంది. ఈ ప్రాతిపదికపై యిప్పుడు ఉన్న చిక్కులను దూరం చేస్తామని మనవిచేస్తున్నాను.

ఇంతవరకు 9 **Minimum Wages Committees** ఏర్పాటు చేశారు. వీటిలోని కొన్ని కమిటీలు రిపోర్టులు ఇచ్చాయి. కొన్ని అమలులోనికి కూడ వచ్చాయి. ఇంకా కొన్ని రిపోర్టులు వస్తూఉన్నాయి. కొన్నింటిని **Law Department** కు **refer** చేశారు. కార్యక్రమం యీవిధంగా జరుగుతోంది. కొత్త పరిశ్రమలను **extend** చేయాలనే ఆలోచన ఉన్నది. **Salt industry, automobiles engineering, printing presses, button manufacturing** మున్నగు వాటన్నిటి విషయం ఆలోచనలో ఉన్నది. అన్నిటికీ అనువర్తింప జేస్తే బాగుంటుందనుకుంటున్నాము, అగ్రికల్చర్ ముఖ్యంగా ఎక్కువజనానికి సంబంధించినది. కార్మికులసంక్షేమం వ్యవసాయరంగంలో వున్నవారి సంక్షేమం మీద ఆధారపడి వున్నది. రిపోర్టు చేరినది. దానిలో కొంత **time extend** చేయాలని ఇండియా గవర్నమెంటుకు వ్రాయడం జరిగింది. ఇది విశాలమైన కార్యక్రమం కనుక కొన్ని చిక్కులు ఉన్నాయి. ఏవిధంగా అమలుచేయాలనే

విషయం ప్రభుత్వం ఆలోచిస్తూనే ఉన్నది. కార్మికులకు సంబంధించిన తగాదాలు తీర్చడానికి ఇప్పుడు గుంటూరులో ఒకటి, హైదరాబాదులో ఒకటి—రెండు లేబర్ కోర్టులు పనిచేస్తున్నాయి. కార్మికులలో ఎవరినైనా discharge చేసినపుడుగాని మరేసందర్భంలో అయినాగాని జరిగే strikes మొన్నగు విషయాలను deal చేస్తున్నాయి. Hyderabad Industrial Tribunal wages వగైరాలలో వచ్చే తగాదాలని పరిష్కరించు కార్యక్రమం చేస్తున్నది. ఆంధ్ర ప్రాంతంలో కూడ ఒక tribunal పెడితే బాగుంటుందని శ్రీ నరసింహారెడ్డి గారు అన్నారు. ఇప్పుడున్న కోర్టుతో ఉన్న తగాదాలు తీరుతున్నాయి. ఇంకా ఏర్పాటు చేయడం అవసరమని తోస్తే ఆలోచిస్తాము. కాని, ఇప్పుడే యీ సంవత్సరము ఏర్పాటు చేయాలనే ఆలోచన లేదు. అవసరమైతే, తప్పకుండా ఆంధ్రప్రాంతంలో కూడ ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తామని నేను మనవి చేస్తున్నాను. 16th Labour Conference యొక్క నిర్ణయాలను అమలులో పెట్టడంలేదని కొందరు సభ్యులు సెలవివ్వడం జరిగింది. ఆ సమావేశములో పరిశ్రమలలో code of discipline గురించి నిర్ణయాలు జరిగాయి. కేంద్ర ప్రభుత్వ లేబరుశాఖ మంత్రిగారు అధ్యక్షులుగా, అన్ని పక్షాలకు సంబంధించిన ప్రతినిధులు కూడి కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. ఆ code of discipline అన్నిరాష్ట్రాలకు పంపించారు. ఇతర రాష్ట్రాలలోకూడ దీనిని గురించి ఆలోచనలు జరుగుతున్నాయి. మనరాష్ట్రంలో ఒక కమిటీని ఏర్పాటుచేశాము. Evaluation and implementation of labour enactments విషయం ఉన్నది. తీసుకున్న నిర్ణయాలను, ఇచ్చిన awards ను అమలులో పెట్టుటలేదనే ఆక్షేపణ వస్తున్నది. అటువంటి ఆక్షేపణలు రాకుండ ఉద్యోగులచేత ఏ తీరుగా అమలు పెట్టించాలనే ఆలోచనకూడ ఉన్నది. కార్మికసంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పని చేయవలసియున్నది. Strikes మొన్నగునవి జరిగితే ఉత్పత్తి దెబ్బతింటుంది. అందువల్ల strikes ను encourage చేయకుండా ఉన్న తగాదాలను mutual arbitration ద్వారా తీర్చుకుంటే బాగుంటుంది. ఈ విషయంలో శ్రద్ధ తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. Conciliation లో కాలయాపన జరుగుతోందని చెప్పారు. 15 రోజులలోనే conciliation జరగాలనికూడ అన్నారు. కాని 15 రోజులలోనే జరగడానికి వీలుండదు కనుక ఇంకా కొంత వ్యవధినిస్తే బాగుంటుంది. కేవలం conciliation ద్వారానే జరిపించడంకంటె mutual adjustment ప్రకారం జరిగితే బాగుంటుందని నేను మనవి చేస్తున్నాను. Evaluation and Implementation Officer awards విషయంలోగాని మరేవిధమైన తగాదాలవిషయంలోగాని పరిశీలించి awards ను మేనేజిమెంటు అమలులో పెట్టునట్లు చేయాలని ఉన్నది. ఒకవేళ అటువంటిది జరుగకుండ ప్రత్యేక కేసులున్నట్లయితే ప్రభుత్వ దృష్టికి తెస్తే సరైన చర్య తీసుకోవడం

జరుగుతుంది. కటువంటివి ఇంతవరకు ప్రభుత్వ దృష్టికి రాలేదు. Awards వచ్చిన తరువాత implement చేయలేదని ఇప్పుడు సభ్యులు చెప్పడం మాత్రమే జరిగింది. ఒకవేళ implement చేయకపోతే కఠినచర్యలు తీసు కుంటామని మనవి చేస్తున్నాను. శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వరులుగారు 16th Labour Conference లో తీసుకున్న decisions అమలుచేయడం లేదనీ, Adjudication Courts ఆంధ్రలో ఏర్పాటుచేయడం లేదనీ; sugar textiles మున్నగువాటిలో పనిచేసేవారికి Wage Board decisions అమలు చేయడం లేదనీ చెప్పారు. Code of discipline విషయం నేనిది వరకే మనవి చేశాను. వీలున్నంత వరకు దానిని అమలు పెట్టించడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఒక Special Officer ను వేశాము. ఆయన employers కు employees కు మధ్య agreement కుదర్చడానికి ప్రయత్నిస్తు న్నారు. యూనియన్స్‌ను recognise చేయవలసి వచ్చినప్పుడు mutual good will తో ఏర్పాటు చేసుకుంటే బాగుంటుంది. ఆంధ్ర ప్రాంతంలో కోర్టులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎక్కువ కోర్టుల నేర్పాటుచేసి, తగాదాలు పెంచితే ప్రయోజనమేమిటి? పరస్పరం సంభాషణలవల్ల తగాదాలు తీర్చ డానికి ప్రయత్నించాలనేది ప్రభుత్వోద్దేశం కనుక కోర్టులను ఎక్కువచేసి తగాదాలను invite చేయాలనే ఆలోచనలేదు. Textiles, sugar, cement మున్నగు పరిశ్రమల విషయములో Board ఏర్పరచడము జరిగింది. అందులో textile కు సంబంధించిన రిపోర్టు అందినది. Sugar కు సంబంధించి interim report వచ్చింది. వాటిని ప్రభుత్వము ఆలోచిస్తున్నది. వాటిని తప్పకుండా అమలు చేయడానికి ఆలోచన జరుగుతుంది.

Civil Service Rules గురించి కూడ శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వరులు గారు చెప్పారు. Factory లలో laws ను అమలుచేయుటలో సివిల్ సర్వీసు రూల్సుకు వ్యతిరేకంగా జరుగుతోందన్నారు. కాని. ఆ విధంగా జరగడం లేదని నేను మనవిచేస్తున్నాను. సివిల్ సర్వీసు రూల్సు దానికి వ్యతిరేకంగా ఉండాలని, వాటినే అమలులో పెట్టాలని ప్రభుత్వం ఆలోచించడంలేదు. ఫ్యాక్టరీలలోగాని; ప్రభుత్వ పరిశ్రమలలోగాని ఫ్యాక్టరీ చట్టాలవల్ల కార్మికులకు సౌకర్యాలు కలిగించడమే న్యాయం. దానికి వ్యతిరేకంగా చేయాలనే ఆలోచనలేదని మనవి చేస్తున్నాను. 15th Labour Conference లో ప్రధానంగా చర్చించబడ్డ minimum wage, needs గురించి చెప్పారు. Minimum wage, need- తిండికి ఎంత ఖర్చవుతోందో, బట్టకు ఎంతఖర్చు అవుతుందో, నివశించడానికి ఇంటికి ఎంత ఖర్చవుతుందో- work out చేయుటకు కమిటీలు ఏర్పాటైనవి. ఈ విష యాలను దృష్టిలో వుంచుకునే ఇకముందుకూడ కమిటీలను ఏర్పాటుచేస్తాము.

త్వరలోనే wages నిర్ణయించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఏర్పాటైన 9 కమిటీలు రిపోర్టులు submit చేశాయి. కేంద్రంలో అమలులోవున్న wages కంటె వీరి రిపోర్టులలో ప్రతిపాదింపబడ్డ wages ఇప్పటి పరిస్థితుల దృష్ట్యా ప్రతిపాదించబడ్డాయి కనుక, బాగుంటాయి. Fifteenth Labour Conference లో తీసుకున్న తీర్మానాలు అమలులోనికి రావడంలేదని ఆరోపణ చేశారు. అది నిరాధారమైనదని ప్రత్యేకంగా వారికి మనవిచేస్తున్నాను. ప్రతి రంగంలోను కార్మికుల సంక్షేమము చూడవలసియున్నది. Wages, bonus, gratuity మున్నగు విషయాలను దృష్టిలో పెట్టుకొని చట్టాలు చేయాలనే విషయము ప్రభుత్వం ఆలోచిస్తూనే ఉన్నది.

పదిహేనవ లేబరు కాన్ఫరెన్సులో తీసుకున్న నిర్ణయాన్ని గౌరవించి యీ కమిటీలు కూడా ఆ ప్రాతిపదికపైన అమలు జరుగుతుందని నేను మనవి చేస్తున్నాను, మిత్రులు వెంకటస్వామిగారు కొన్ని విషయాలు శలవిచ్చారు. ఒక్కొక్క ఇండస్ట్రీలో రెండు, రెండు యూనియన్లు మూడు, మూడు యూనియన్లు ఉన్నాయని, ఆతీరుగా దానినుంచి తగాదాలు ఎక్కువ అవుతున్నాయని చెప్పారు. అది ఆతీరుగా ఉండడం మంచిదికాదని ప్రభుత్వము కూడా భావిస్తూనే ఉన్నది. ఒక ఇండస్ట్రీలోనే వేరే వేరే పక్షానికి చెందిన యూనియన్లు ఉండడం, ఒక పార్టీలోనే వేరే వేరే గ్రూప్పులుండడం అంత శ్రేయస్కరం కాదని మిత్రులకుకూడ తెలుసును. నేను అదే మనవిచేస్తున్నాను. దానినుంచి కార్మికులలో ఐక్యత లేకపోవడం, తగాదాలు పడడం, దానినుంచి కార్మికులకు రక్షణ, వారికి కావలసిన సౌకర్యములు కలిగించలేకపోవడం ఆతీరుగా జరుగుతున్నది. దానికొరకుగాను అన్ని పార్టీలకు సంబంధించినవారు ఒకే విధముగా "Code of discipline ను అమలుచేస్తాం, తగాదాలలోకి రాము" అని ఒక understanding కు రావాలి. ఎన్నికలు వచ్చినప్పుడు ప్రజాస్వామ్య సూత్రాలప్రకారం జరిపించుకోవాలి. మెజారిటీతో వచ్చిన యూనియనుకు మిగతా యూనియన్లు కట్టుబడి ఉంటారని వాళ్లే ఒక నిర్ణయానికివస్తే బాగుంటుంది. దీంట్లో ఇప్పుడు మార్పు చేయడానికి అవసరంలేదని మనవి చేస్తున్నాను. ఎందుకంటే రికగ్నైజ్డు యూనియన్సేకాక పదెనిమిదిమంది కలిసి ఒక group of workers గా ఏర్పడితే వాళ్ళకుకూడా రక్షణలు కల్పించడానికి చెప్పారు. ఆతీరుగా ఏర్పడిఉంటే రైవల్ యూనియన్సు ఏర్పాటు కావడానికి ప్రభుత్వం ఏవిధముగా బాధ్యులు అవుతారో తామే శలవివ్వాలి. ప్రభుత్వం దీనికి బాధ్యులుకారు. గ్రూప్స్‌గాని పార్టీస్‌గాని, వారే ఒక understanding కు వచ్చి యీ విధముగా చేస్తామని ఒక నిర్ణయానికివస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వెంకటస్వామి (సిరిపూర్-రిజర్వుడు) : ఆవిధముగా understanding కు రావడానికి కష్టంగా ఉంటుంది. అందువేత ఒక చట్టం తీసుకువచ్చి, లేబరు కమీషనరుద్వారా ఎన్నికలు జరిపించి ఏ యూనియన్‌కి మెజారిటీవస్తే దానికే రిప్రజెంటేషను ఇవ్వాలని నా మనవి.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : నేనుకూడ అదే మనవి చేస్తున్నాను. ప్రజాస్వామ్య సూత్రాల ప్రకారంగా ఎన్నికలు జరపించాలి. ఆ ఎన్నికలలో మెజారిటీగా వచ్చినదానిని మ్యానేజిమెంటు రికగ్నైజు చేయాలని మనవిచేస్తున్నాను. మెజారిటీ ప్రకారంగా అధికారంలోకి వచ్చిన యూనియనును కాక మిగతా రైవల్ యూనియనులను **Management** వారు **encourage** చేస్తున్నారని చెప్పారు. ఆవిధముగా చేయకుండా ప్రభుత్వము తప్పకుండా ఆలోచన చేస్తుంది. తరువాత గూండాయిజము గురించి శ్రీ వెంకటస్వామిగారు చెప్పారు ఫ్యాక్టరీలలో అక్కడక్కడ జరుగుతున్న గూండాయిజము గురించి పూర్తిగా కార్మికులపైననే ప్రభుత్వము ఒత్తిడి చేస్తున్నారుగాని యజమానులపైన చేయడంలేదని వారి ఉపన్యాసంలో చెప్పారు. కాని ఏవ్యవహారం పరిష్కారం చేయాలన్నా శాంతియుతంగా పరిష్కారం చేయాలనే ప్రాతిపదికపై ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది అదేపథకాన్ని దృష్టిలో ఉంచుకుని ఏకార్యక్రమాన్ని కొనసాగించినా అమలు చేస్తున్నది. కాని అక్కడక్కడ తగాదాలు వచ్చినప్పుడు **law and order** ను **maintain** చేయడానికిగాను ప్రత్యేకశాఖ లున్నాయి. ఆ శాఖలు శాంతని ఏతీరుగా నెలకొల్పాలని ఆలోచన తప్పకుండా చేస్తాయి. యజమానుల వైపునుంచి కూడా ఆ విధంగా వచ్చినప్పుడు కఠినంగా వారిని తప్పకుండా శిక్షించడం జరుగుతుంది. **Law and order** ను **maintain** చేయడానికి కేవలం కార్మికులే బాధ్యులుకారని యజమానులు కూడా కొంతవరకు బాధ్యులని చెప్పారు. అదికూడా వాస్తవమే. **Law and order** ను ఎవరైనా **disturb** చేయడానికి ప్రయత్నిస్తే వారు కార్మికులైనా యజమానులైనా తప్పకుండా శిక్ష ఇవ్వడం జరుగుతుంది. కాని ఇవ్వాళ కార్మికులకు యజమానులకు మంచి **relations** ఉండడానికి ప్రభుత్వం ఆ తీరుగా ప్రయత్నం చేయడమేకాక **grievances** ను సాధించడానికి **code of discipline** ను అమలులో పెట్టడానికి ప్రతి సంఘం కూడా ప్రయత్నం చేసినప్పుడే యీ కార్యం సాధ్యం అవుతుందని మనవి చేస్తున్నాను. అందుకొరకు **regular procedure** ఉండి, **grievances** ను **represent** చేసుకోవడం, **Concilation** ద్వారా వాటిని పూర్తిచేయడానికి ప్రయత్నం చేయడం, అది కానప్పుడు **adjudication** కి పోవడం, ఆ విధముగా కొన్ని సూత్రాలకు కట్టుబడి కార్మికుల యొక్క రక్షణను ఆ తీరుగా కల్పించుకుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. సుందరయ్యగారు

కూడా అదే కలవిచ్చారు. కార్మికులపైన ఏ విధముగా అభిప్రాయం ఉందో **management** కూడా తగాదాలు లేపినప్పుడు వాళ్ళపైన చర్య తీసుకోవాలన్నారు. అది వాస్తవమే. యజమానులు యీ తీరుగా కార్మికులను **victimize** చేస్తున్నారని ప్రభుత్వందృష్టిలోకి వచ్చినప్పుడు కేవలం **conciliations** తో పాటు తప్పకుండా, చర్యతీసుకుంటానని నేను ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. శ్రీ వెంకటస్వామిగారు ఆల్విన్ మెటల్ వర్క్సులో తగాదాల సందర్భములో **conciliation** లో కొంతకాలయాపన జరిగిందని చెప్పారు. తగాదాలను తీర్చడానికి **regular process** ఉంది. వాటిద్వారా ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. ప్రభుత్వంకూడా వీలున్నంతవరకు ప్రయత్నం చేస్తున్నదని వారికి చెప్పడం జరిగింది. ఇప్పుడు ఉపన్యాసములో చెప్పవలసిన అవసరము లేదు. తీసివేయబడిన కార్మికులను ఏ తీరుగా పనిలోచేర్చాలని ప్రభుత్వంవారు ఆలోచన చేస్తున్నారని ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. కేవలం ప్రభుత్వమే రైవల్ యూనియన్సును పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నదని గత సంవత్సరం చెప్పారు, ఈ సంవత్సరం కూడ చెప్పడం జరిగింది. ప్రభుత్వం ఒక యూనియనును సృష్టించాలని రైవల్ యూనియన్సుకు సహకారం ఇచ్చి పోటీగా నిలబెట్టాలనే అభిప్రాయం ప్రభుత్వానికి ఎన్నడూ లేదు. కాని ఎక్కడయినా **function** జరిగినప్పుడు రమ్మంటే అక్కడికి పోయినంతమాత్రాన ప్రభుత్వం సహకారం చేస్తున్నదనడం సరియైనది కాదు. అదీకాక శాసనరీత్యా ఒక ప్రొవిజను వుంది. ఎదుమంది వర్కర్సు ఒక గ్రూపుగా తయారయి తమ **grievances** ను **represent** చేసుకోడానికి అవకాశం ఉన్నప్పుడు, వారు **function** పెట్టుకుంటే అక్కడికి పోయినంత మాత్రాన ప్రభుత్వం రికగ్నిషను ఇచ్చి రైవల్ యూనియన్సును ప్రోత్సాహపరిచే కార్యక్రమం జరిగించవలచుకుందని ఆలోచన చేయవలసిన అవసరం లేదు. కేవలం వేరేవేరే పార్టీలు ఏవైతే వున్నవో వారు ఒక **understanding** కి రావాలి. రైవల్ యూనియన్సు పెట్టుకోకూడదనే అభిప్రాయం వారిలో ఉంటే బాగుంటుంది. దానికి ప్రభుత్వము ప్రోత్సాహం ఇస్తుందని మనవి చేస్తున్నాను. శ్రీ వెంకటస్వామిగారు **'Participation of workers in management and specially in Government sector'** గురించి చెప్పారు. ప్రభుత్వం యీ విషయమై ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ఇది ఒక **major policy** కనుక క్రమేపి ఏ తీరుగా చేయవలెనో ఆలోచన చేయాలి. **Workers' participation in Management** అవసరమని ప్రభుత్వము గుర్తించింది. కాని ఏ తీరుగా అమలులో తీసుకురావాలని ప్రభుత్వం ఆలోచన చేస్తూనేవుంది. దీనికి ప్రాముఖ్యత ప్రాధాన్యం తప్పకుండా ఇవ్వబడుతుందని మనవిచేస్తున్నాను.

వెంకటస్వామిగారు Compensation విషయము శెలవిచ్చారు. నాగార్జున సాగర్‌లో Compensation ఇవ్వలేదని, దాని ఆలోచనే చేయలేదని చెప్పారు. 1956 నుంచి 1960 వరకు Workmen Compensation విషయములు గురించి కొంత ఫోగట్టా తెప్పించాము. 1956 లో ఒకటే కేసు రిపోర్టు అయింది. అది ఒకటే పరిష్కారము చేయబడింది. 1957 లో 5 కేసులువస్తే ఆ 5 కేసులుకూడ పరిష్కరింప బడ్డాయి. 1958 లో 34 కేసులకు 27 కేసులు పరిష్కారము చెయబడ్డాయి. 1959 లో 35 కేసులకు 20 కేసులు పరిష్కరింప బడ్డాయి. 1960 లో 45 కేసులకు 39 కేసులు పరిష్కరింపబడ్డాయి. వెంకటస్వామిగారు చెప్పిన జాప్యము, పరిష్కారము కావడములేదనే విషయాలు ఈ రిపోర్టునుబట్టి కనపడడములేదు. ఇంకా మిగిలివున్న కేసులను తొందరగా dispose of చెయడానికి ప్రయత్నము చేస్తానని వారికి మనవిచేస్తున్నాను.

శ్రీ జి వెంకటస్వామి : Accident అయిన 6, లేక 7 నెలల తరువాత వారికి Compensation దొరుకుతోంది. Compensation officer ప్రతి నెలకు, లేక రెండు నెలలకో ఒకసారి నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రాంతానికి వెళ్ళి decision ఇచ్చినట్లయితే accidents వల్ల చనిపోయిన వారికిగాని లేక కాళ్ళు చేతులు విరిగినవారికిగాని తొందరగా సహాయము దొరుకుతుందని నా మనవి.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి : Procedure ప్రకారం జరుగుతుంది. ఆ Procedure లో కొంత కాలయాపన జరిగితే జరిగివుండ వచ్చును, కాని కేవలము ఆలస్యము చేయాలనే ప్రభుత్వ ఉద్దేశ్యము కాదు. వారు చెప్పిన సలహాలను కూడ దృష్టిలో పెట్టుకొని వీలైనంత త్వరలో procedure ప్రకారం ఇవ్వడానికి ప్రయత్నము జరుగుతుందని మనవిచేస్తున్నాను. తగాదాలు వచ్చినప్పుడు ఫ్యాక్టరీ డిపార్టుమెంటు conciliatory methods విషయంలో పనిచేస్తున్నదని, దానిని ఫ్యాక్టరీ డిపార్టుమెంటు నుంచి తీసేసి లేబర్ డిపార్టుమెంటుకు పంపిస్తే బాగుంటుందని బి. జి. ఎమ్. ఎ. నరసింగరావుగారు చెప్పారు. ఇది ఏతీరుగా ఉపయోగపడుతుందో నాకర్థము కాలేదు. ఇప్పుడు జిల్లాలలో ఇనస్పెక్టర్ల సూపర్‌విజన్‌లోనే వ్యవహారము జరుగుతోంది. ఏమైన తగాదాలు వచ్చినపుడు conciliation సరిగానే జరుగుతోంది. Mutual గానే settle చేస్తే బాగుంటుందని చెప్పాము. తమ ప్రాబల్యాన్ని ప్రాముఖ్యతను వినియోగించి mutual గా settle చేయడానికి అసలు ఈ code of discipline వ్యవహారము లేకుండాచేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. Standing Wage Boards ను అన్ని industries లో ఏర్పాటుచేయాలని వారు సెలవిచ్చారు. పెద్ద ఇండస్ట్రీస్‌లో ఆ తీరుగా ఏర్పాటు

చేయడానికి ప్రయత్నము జరుగుతూనే ఉన్నది మేజర్ ఇండస్ట్రీస్ అయిన షుగర్, సిమెంటు, టెక్స్‌టయిల్సులలో ఇదివరకే Wage Boards ఏర్పాటు అయినవి. దీనికి సంబంధించిన రికమెండేషన్సు ఇదివరకే కొన్ని వచ్చినవి ప్రభుత్వము ఆలోచన చేస్తున్నది. మినిమమ్ వేజెస్ ఆక్టును ఇండస్ట్రీస్‌కు తిరుగా వర్తింపచేయాలనే ఆలోచన ప్రభుత్వము చేస్తూనే ఉంది. శ్రీకాకుళం జిల్లాలోవున్న cashew nuts factories లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం విషయము మిత్రులు రాములుగారు చెప్పారు. వారు చాల అధ్వాన్నస్థితిలో ఉన్నారని, వారికేమీ సౌకర్యాలు లేవనికూడ చెప్పారు. కొంతవరకు వారికి సౌకర్యము చేయబడుతోందని భోగట్టా వుంది. పరిశ్రమలలో పనిచేయువారికి వచ్చు occupational disease ను అరికట్టాలని ప్రభుత్వము ఆలోచిస్తున్నది. Salt factories గురించి కూడ చెప్పారు. వీటిల్లో పనిచేయువారికి కూడ Factories Act ప్రకారమే రక్షణలు కల్పించాలని ప్రభుత్వ మాలోచన చేస్తున్నది. అంజయ్యగారు, వెంకటస్వామిగారు చెప్పిన విషయాలనే చాల మట్టుకు చెప్పారు. ఇదివరకున్న staff సరిపోవడం లేదని, Rival unions అక్కర లేదని code of discipline ను పూర్తిగా అమలులో పెట్టాలని చెప్పారు. దానికి సంబంధించి ఇదివరకే సమాధానము చెప్పాను. Staff ను ఎక్కువ చేయడము విషయములో ప్రభుత్వము ఆలోచన చేస్తున్నది. Staff ను ఎక్కువ చేసినట్లయితే ఇనస్పెక్షన్ వగైరాలు చెయడానికి అవకాశముంటుంది. Contraventions జరగకుండా ఏర్పాటు కావడానికి ఇంకా staff ను ఎక్కువ చేయాలని ప్రభుత్వ మాలోచిస్తున్నది. ప్రతిపక్షనాయకులు సుందరయ్యగారు మినిమమ్‌వేజెస్ కమిటీలు ఏవయితే constitute అయినవో వాటిల్లో కొంత కాలయాపన జరుగుతోందని చెప్పారు. అది కొంతవరకు వాస్తవమే. దానిలో ప్రత్యేకముగా కొన్ని procedures వున్నవి. ఆ కమిటీలు ఆయా ప్రాంతాలకు వెళ్ళి కొంత భోగట్టా సేకరించవలసి వుంటుంది. అప్పుడున్న prevailing rates వగైరా statistics ను సేకరించవలసి వుంటుంది. అక్కడకు వెళ్ళినపుడు కొన్ని సాక్ష్యాలు సేకరించడం జరుగుతుంది. ఎందుకంటె పరిస్థితుల కనుగుణముగా wage structure నిర్మాణము కావడానికిగాను rates ఎలావున్నవి తెలుసుకోవలసి వుంటుంది. వివిధ ప్రాంతాలలో వేరువేరు రేట్లు వున్నాయి. తెలంగాణాలో వేరేరేట్లు వున్నవి. ఆంధ్రలో వేరేరేట్లు వున్నవి. జిల్లాజిల్లాకు వేరేవేరే రేట్లు వున్నవి. ఇప్పుడున్న రేట్లను ఏకరుగా మార్పుచేసి ప్రస్తుత పరిస్థితుల కనుగుణముగా తీసుకొని రావాలన్నప్పుడు జాగ్రత్తగా పరిశీలించవలసిన అవసరముంది. వెనుక జాప్యము, కాలయాపన జరిగితే జరగవచ్చు. Minimum Wages Committees కొన్ని రిపోర్టులు ఇచ్చాయి. దానిలో కొన్నిటిని Minimum Wages Advisory Board

ఆలోచన చేసినది. కొన్ని అప్పుడే నిర్ణయం చేశాము. అప్పుడే కొన్ని అమలు లోకి వచ్చాయి. ఇంకా కొన్ని కమిటీలు తమ రిపోర్టులను submit చేయలేదు. వాటిని expedite చేయడానికి ప్రభుత్వము ఆలోచిస్తున్నది. Inspection of factories విషయము చెప్పారు. ఇప్పుడున్న staff తో inspections కొన్ని జరుగుతున్నాయి. ఇంకా తొందరగా, జాగ్రత్తగా inspection చేయ డానికి ఏర్పాటు చేస్తాము. ఇంకా staff ను ఎక్కువ చేయడము విషయములో కూడ ప్రభుత్వమాలోచిస్తున్నది. కొత్తగూడెంలో కార్మికులు 11, 12 మైళ్ళు నడిచివెళ్ళి, నడచివచ్చి అక్కడ పనిచేయడము జరుగుతోందని, వారికి సౌకర్యాలు లేవని చెప్పారు. అక్కడనుంచి బొగ్గు తీసుకొనివచ్చే train లో వీరిందరిని తీసుకొని రావడానికి వెనుదీస్తున్నారని చెప్పారు. ఆ తీరుగా 11 మైళ్లు పోయి, 11 మైళ్ళు వచ్చి పనిచేయాలంటే నిజముగా మానవుడు చేసే పని అయితే కాదు. తప్పకుండా కార్మికుల సౌకర్యార్థం ప్రభుత్వము ఆలోచన చేస్తుంది. ప్రతిరోజు 11 మైళ్లు పోయి 11 మైళ్లు రావాలంటే అదే ఒక పని అయిపోతుంది గాని వారు ఎలా పని చేయగలుగుతారు అని చెప్పిన విషయము కూడ ఆలోచన చేయవలసినదే. ఇండ్ల విషయములో ఫారెస్టు డిపార్టుమెంటునుంచి కొన్ని ఆటంకాలు వస్తున్నవని చెప్పారు. ఆ కట్టిన ఇండ్లు అయినా inventilated గా వున్నవని చెప్పారు. వారుచెప్పిన suggestions ను దృష్టిలో పెట్టుకొని సౌకర్యములు కలుగచేయడానికి ప్రయత్నము చేస్తాము. మనకున్న ప్లాను ప్రొవిజన్‌ను బట్టి కార్మికులకు ఏ తీరుగా రక్షణ కల్పించాలి, వారికి గృహావసతి ఏ తీరుగా కల్పించాలని ప్రభుత్వ మాలోచిస్తున్నది. ఈ కమిటీల constitution లో పక్షపాత వైఖరితోచేసినది ఏమీలేదు. అన్నిపార్టీ లకు ప్రాతినిధ్యము ఇవ్వడము జరిగింది.

శ్రీ బి. జి యమ్ ఎ. నరసింగరావు : (కణితి) ప్రభుత్వ రంగములో వున్న పరిశ్రమలలో ప్రభుత్వపు పాలసీ ఏమిటి ? Code of discipline అనేది ప్రభుత్వ పరిశ్రమలలో చేసే కార్మికులకు వర్తించేదానికి ఏమి action తీసు కొంటున్నారు ? ప్రభుత్వ పరిశ్రమలలో తగువులువస్తే settlement కు ఏమి machinery వుంది ? ప్రైవేటుపరిశ్రమలలో ఏవిధముగా తగువులు తీరుస్తు న్నారో అదే విధముగా ప్రభుత్వ పరిశ్రమలలో కూడ తీర్చడానికి ప్రభుత్వము ఒప్పుకొంటున్నదా ? ఇది మంత్రిగారు తెలవిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ యస్. రామచంద్రారెడ్డి : వారు చెప్పిన విషయము నిజముగా ఆలో చించవలసినదే. Code of discipline వ్యవహారములో అన్ని సెక్టారులకు సమ దృష్టితో వ్యవహారం చెయడను జరుగుతుంది. ప్రభుత్వ యంత్రాంగ ములో వున్న పరిశ్రమల్లో ప్రత్యేక పాలసీని అనుసరించి ఏదో చేయాలనే వ్యవహారములేదు. అందులో పనిచేసేవారు కార్మికులే. ఇందులో పనిచేసేవారు

కార్మికులకే అయినప్పుడు ఆ విధముగా భేదము చేయాలనే అభిప్రాయము ప్రభుత్వానికి ఎన్నడూ లేదని వారికి మనవిచేస్తున్నాను. Shops and Establishment Act ఇంకా integrate కాలేదని చెప్పడం జరిగింది. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలోవున్న చట్టాలను సమన్వయము చెయ్యాలనే ప్రభుత్వోద్దేశము. మనము పంచాయితీలను extend చేస్తున్నాము త్వరలోనే ఈ రెండు ప్రాంతాల చట్టాలను సమన్వయము చేయాలని ప్రభుత్వమాలోచన చేస్తున్నది.

శ్రీ బి. ధర్మబిక్షం (నక్రికల్): హైదరాబాదులో అమలునందున్న Shops and Establishment Act నల్గొండ జిల్లాలోను, నాగార్జునసాగర్ ప్రాంతములోను వర్తింపబడ్డములేదు. దాని గురించి తెలవిస్తారా? నాగార్జున సాగర్ ప్రాంతము పెద్ద ఇండస్ట్రియల్ సెంటరు భువనగిరి, సూర్యాపేట పెద్ద వ్యాపార కేంద్రాలుగా వున్నవి. అందుచేత ఆ జిల్లాలోకూడ వర్తింప చేయడానికి ఏర్పాటు చేస్తారా?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి: అన్నిజిల్లాలకు వర్తించేటట్లు సమిన్వయ చట్టాన్ని తీసుకొని వస్తున్నాము. ఇప్పుడు ఎక్కడ అమలుకావడంలేదో నాకు తెలియదు. నల్గొండ జిల్లాలోను నాగార్జునసాగర్‌లోను ఇప్పుడు ఎందుకు అమలు చేయుటలేదనేది తప్పకుండా ఆలోచన చేయబడుతుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి): క్రిందటి తడవ మంత్రి సంజీవయ్యగారు వున్నపుడు integrated act తెస్తామని చెప్పారు. దానికి బదులు నిన్న గెజిటులో ఒక ఆక్టువచ్చింది. మద్రాసుఆక్టును అలాగేవుంచి తెలంగాణా ఆక్టులోనుంచి దానికి సంబంధించిన కొన్ని భాగాలుమాత్రమే తీసి దానికి add చేస్తున్నారు. దీనివల్ల integration యొక్క main purpose పోతోంది. ప్రభుత్వముయొక్క పాలసీ ఏదైనా మారిందా? Integrated Act ను తీసుకొని రావడానికి ఇది ఏవిధముగా సహాయపడుతుందో కాస్త వివరముగా చెపితే బాగుంటుంది. ఈ house లోనే ఈబిల్లును తీసుకొనివస్తానుని చెప్పారు. అలాగే ఆబిల్లు వచ్చింది. కాని తెలంగాణా ఆక్టులోని కొన్ని ముఖ్యభాగాలు తీసి మద్రాసుఆక్టుకు add చేశారు. దీనివల్ల more comprehensive Bill రావడానికి వీలులేకుండా చేశారన్నమాట.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి: మద్రాసుబిల్లు బాగుంది అనుకొన్నప్పుడు దానిని ప్రాతిపదికగా తైకొని తెలంగాణా ఆక్టులోని మంచిభాగాలను అన్నిం దానిలో ఇమిడ్చి ఆక్టు చేసినట్లయితే అందులో ఏమి దోషంవుంది? కొత్తగా లెజిస్లేషన్ రావలసిన అవసరం అంతగా వుండదని భావిస్తున్నాను.

**శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :** ఈ విషయమై క్రిందటితడవ నేను ఒక non-official bill ను కూడ తీసుకొనివచ్చాను. మద్రాసు ఆక్టునే తెలంగాణాకు extend చేయడంటే దానిలో కొన్ని defects వున్నాయని అన్నారు. తెలంగాణా ఆక్టులో కొంతమంచి వుంది, కొన్ని defects వున్నాయని అన్నారు. అందుచేత extention ను తీసుకునిరామని comprehensive bill ను తీసుకు వస్తామని ఆలోజన చెప్పారు. కాని ఇవాళ extention and amendment Act ను తీసుకొని వచ్చారు. పాలసీలో ఎందుకు మార్పు వచ్చిందని అడుగుతున్నాను.

**శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :** పాలసీలో ఏమీ మార్పులేదు. మద్రాసు ఆక్టులో మంచిగా వున్న సెక్షనులను తీసుకొని తెలంగాణా ఆక్టులోని మంచి సెక్షనులతో కలిపి సమన్వయము చేస్తున్నాము. దానిలో భేదము ఎక్కడ వస్తోందో నా కర్థముకాలేదు. New legislation అని మార్పే వస్తుంది కాని ఆ sections లో ఏమంత మార్పురాదు. పాలసీలో ఏమీ మార్పు లేదని మనవి చేస్తున్నాను.

**శ్రీ బి. ధర్మభిక్షం :** అధ్యక్షా, అప్పుడే బిల్లు సిద్ధమై వుందని మంత్రి సంజీవయ్యగారు ప్రకటించారు. అవకాశము లేక ప్రవేశపెట్టడం లేదని కూడ చెప్పారు. దానిని ప్రవేశపెట్టడములో ఎందుకు ఆలస్యము చేశారో చెపుతారా?

## (*Sri P. Satyanarayana in the Chair*)

**టెంపొరరీ చైర్‌మన్ :** Integration కు సంబంధించినంత వరకు దీనినే integration గా భావిస్తున్నామని మంత్రిగారు చెప్పారు.

**శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :** అధ్యక్షా, అప్పుడు మేము అడిగినప్పుడు బిల్లు తయారై వుందని చెప్పారు. బడ్జెటు సెషనులో తీసుకొని వచ్చారా అని అంటే బడ్జెటు సెషనులోరాదు. అప్పటికి publish చేస్తాము. జులై సెషనులో రావచ్చు అని చెప్పారు. కాని ఇప్పుడు మద్రాసు ఆక్టుకు extention and amendment act అని తీసుకొని వచ్చారు కనుక ఆ integrated Act లేదా? లేకపోతే అప్పుడు చెప్పినది ఏమైన పొరపాటా? దీనినే integrated Act అని అనుకోమంటారా?

**టెంపొరరీ చైర్‌మన్ :** దీనినే ఒక విధంగా integrated Act గా భావిస్తున్నామని మంత్రిగారు చెప్పారు...

**శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :** దీనిలో మనము సాధించవలసినది ఏమిటో, మన purpose ఏమిటో ఆలోచించాలిగాని వేరేకొత్త legislation తీసుకొని రావాలని ఎక్కడవుంది. దీనిలో మార్పులు తీసుకొని రావచ్చును. ఇప్పుడు

సమర్పించినట్లుగా సవరణలు తీసుకొనిరావడానికి అవకాశముంది. పాలసీలో ఏమి మార్పులేదు. ఇంకా వీటిలో సవరణలు తీసుకొని రావాలని గౌ. సభ్యులు ప్రయత్నిస్తే సవివరయముగా చర్చించి ఆ సూచనలను అమలులోకి తీసుకొని రావచ్చు. వారుచేసిన సూచనలు బాగుంటే దీనిలో ఇముడ్చడానికి ప్రయత్నము చేస్తామని మనవిచేస్తున్నాను. శ్రీమతి అమ్మన్నరాజాగారు స్త్రీల విషయము చెప్పారు. నా శాఖకు సంబంధించిన విషయాలేమీ చెప్పలేదు. దానికి మసూమా బేగమ్‌గారు సమాధానము చెప్పారు. కార్మికులయొక్క సంక్షేమముకొరకు ఏ తీరుగా కొత్తచట్టాలను తీసుకొరావాలి అనేది ప్రభుత్వదృష్టిలో వుంది, Production కు బాధ్యులు ఈ కార్మికులే. వ్యవసాయరంగములో గాని, పారిశ్రామిక రంగములోగాని వీరే ముఖ్యపాత్ర వహిస్తున్నారు. వారి సంక్షేమం కొరకు ప్రభుత్వము ప్రయత్నం చేస్తున్నది. అదే ఉద్దేశముతో చట్టాలు, కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. ఇండ్ల సౌకర్యములు, వైద్య, విద్యా సౌకర్యములకు గాను ఏర్పాట్లు జరుగుతున్నాయని ప్రత్యేకముగా మనవి చేస్తున్నాను.

ఈ సందర్భములో ప్రతిపక్ష సభ్యులు ఎవరెవరయితే cut motions ఇచ్చారో వారందరు, ఇప్పుడు నేను యిచ్చిన సమాధానముల దృష్ట్యా, అన్నీ కూడ withdraw చేసుకుంటారని ఆశిస్తున్నాను.

శ్రీ జి. వెంకటస్వామి : అధ్యక్షా, ఇక్కడ హైదరాబాదులో Allwin Factory ఉన్నది. అందులో 51% షేర్లు గవర్నమెంటుకు ఉన్నవి. ఆ factory లో పనిచేస్తున్న కార్మికుల యొక్క Provident Fund, Factory Management లోని వారు illegal గా utliise చేసుకున్నారు. అంతే కాకుండా Health and Insurance Scheme కు సంబంధించిన fund ప్రభుత్వానికి కట్టవలసి ఉన్నది. కట్టలేదు. ఈ రెండు అయిటములను Management వారు illegal గా ఉపయోగించుకున్నారు, కాబట్టి, వారి మీద చర్య తీసుకుని prosecute చేయవలసి ఉంటుంది. మంత్రిగారు దీనికి సమాధానము ఏమి చెబుతారు ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : ఈ రెండు విషయములను గురించి ప్రభుత్వము తప్పకుండా ఆలోచిస్తుంది. ఇదివరలో Regional Provident Fund Commissioner అని ఒకరు ఏర్పాటు చేయబడినారు. కేంద్రప్రభుత్వము యొక్క branch కూడ దీనికి సంబంధించినది ఒకటి పని చేస్తున్నది. కార్మికుల యొక్క Provident fund గాని, Insurance fund గాని, ఏమి చేయాలి? ఈ రెండింటి కేటాయింపులు ఎట్లా జరగాలి ? అవి ఎట్లా వినియోగించాలి ?

కార్మికుల యొక్క ఉపయోగమునకు గాని, వారి బాగోగులకు కాని ఏది, ఏ విధముగ utilise చేయాలి, అనే దానికి ఆలోచనలు జరుగుచున్నవి. కార్మికుల education విషయము కూడ నేను ఇదివరకే మనవిచేశాను. కార్మికుల లోని నిరక్షరాస్యులకు విద్య నేర్పటానికి సౌకర్యాలు కలుగచేయటానికి ఏర్పాట్లు జరుగుచున్నవి. మిత్రులు వెంకటస్వామిగారు చెప్పిన విషయాలు అన్నీ ప్రభుత్వము దృష్టిలో ఉన్నవి. ప్రభుత్వమునకు కార్మికులను ఒక దృష్టి తోను, యజమానులను మరొక దృష్టితోను చూడడములేదు. అది ప్రభుత్వము యొక్క policy కాదని మాత్రము నమ్మండి. ప్రభుత్వము ఆలోచించి తప్ప కుండా చర్యతీసుకుంటుంది. ప్రతిపక్ష సభ్యులు అందరులేరు. వారు ఇచ్చిన cut motions ను అన్ని withdraw చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

టెంపొరరీ ఛైర్మన్ : ఇప్పుడు cut motions మీద ఓటు తీసుకోబడు తుంది. ఎవరయినా withdraw చేసుకోదలిస్తే వారు withdraw చేసుకోన వచ్చును.

*DEMAND No. XXV - Other Miscellaneous Departments*
*Rs. 1,22,50,900*

*Temporary Chairman*: The question is:

To reduce the allotment of Rs. 1,22,50,900 for Other Miscellaneous Departments by Rs. 100

To discuss the failure of the Government to start industrial safety museum despite provision being made during the previous budgets.

The motion was negatived.

*Temporary Chairman :* The question is :

To reduce the allotment of Rs. 1,22,50,900 for Other Miscellaneous Departments by Rs. 100

(రాష్ట్రములోని మైకా గనులలోని కార్మికులు సిలికాసిస్ జబ్బుచేత, చాలమంది ప్రతివారము ఒకరో, యిద్దరో చనిపోవుచున్నందున, యీవ్యాధి సోకిన కార్మికులకు పరీక్షచేసి జబ్బును నిర్ణయించుటకుగాను, ఒక మెడికల్ బోర్డును యేర్పాటు చేయమని ఎన్ని విజ్ఞప్తులు యిచ్చుకొన్నను గవర్నమెంటు యీ విషయముతో జాప్యము చేయుచున్నందుకు.)

The motion was negatived.

*Sri S. Vemayya :* I demand a division, Sir.

The House divided : Ayes : 25; Noes 87

The motion was negatived.

*Temporary Chairman :* The question is:

To reduce the allotment of Rs. 1,22,50,900 for Other Miscellaneous Departments by Rs. 100

(కార్మిక వివాదములలోను, సమ్మెసమయములలోను పోలీసు జోక్యం లేకుండ ప్రభుత్వము చేయక, పోలీసు బలముతో కార్మికుల న్యాయమైన పోరాటమును అణచివేయు విధానము మానుకొనమని కోరుటకుగాను.)

The motion was negatived.

*Temporary Chairman :* The question is:

To reduce the allotment of Rs. 1,22,50,900 for Other Miscellaneous Departments by Rs. 100

(లేబర్ డిపార్టుమెంటు కార్మికుల హక్కుల సంరక్షక సంస్థగా కాకుండా యజమానులకు మరియు కార్మికులకు మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు నడుపు సంస్థగ దిగజారిన పరిస్థితులను చర్చించుటకుగాను.)

కార్మికులకు వర్క్‌మెన్స్ కాంపెన్‌సేషన్ ఆక్టుప్రకారం చెందాల్సిన కాంపెన్సేషన్ గురించి సక్రమమైన చర్యలు తీసుకోకపోవటం గురించి, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, మూసి ప్రాజెక్టు, హైవేసు ఎంప్లాయీస్ కాంపెన్‌సేషన్ సమస్య పరిష్కారం కాకుండావున్న పరిస్థితుల చర్చించుటకై.)

The motion was negatived.

*Sri B. Dharmbhiksham :* I demand a division, Sir.

The House divided :

Ayes : 25; Noes 87

The motion was negatived.

*Temporary Chairman* : The question is:

"That the Grvernment be granted a sum not exceeding Rs. 1,22,50,900 under Demand No. XXV - Other Miscellaneous Departments."

The motion was adopted.

(*Mr. Speaker in the Chair*)

*DEMAND No. IX Irrigation—Rs.* 2,35,93,300

*DEMAND No. XXXIX—Capital Outlay on Irrigation Rs.* 7,94,50,000

*DEMAND No. XLIII—Capital Outlay on Multi-Purpose River Schemes Rs.* 9,01,79,000

*The Minister for Public Works (Sri A. Satyanarayana Raju)* : On the recommendation of the Governor I beg to move.

That the Government be granted a sum not exceeding Rs. 2,35,93,300 under Demand No. IX Irrigation.

That the Government be granted a sum not exceeding Rs. 7,94,50,000 under Demand No. XXXIX Capital Outlay on Irrigation.

That the Government be granted a sum not exceeding Rs. 9,01,79,000 under Demand No. XLIII Capital Outlay on Multipurpose River Schemes.

*Mr. Speaker* : Motions moved.

కోత తీర్మానములిచ్చిన గౌ. సభ్యులు వానిని ప్రతిపాదించగోరుతాను.

*DEMAND No. IX—Irrigation : Rs.* 2,35,93,300

*Sri G. Yallamanda Reddy* : Mr. Speaker, Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(ఇంతవరకు రాష్ట్రములో క్రియేట్ చేసిన ఇరిగేషన్ పొటెన్షియాలిటీని వినియోగించుకొని భూమిని పూర్తిగా సాగులోనికి తేనందున.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(రాష్ట్రములో పెద్ద ప్రాజెక్టులన్నిటికి వివిధ పార్టీల శాసన సభ్యులతోను సలహాకమిటీల నేర్పరచి, పనిని సక్రమముగా, సకాలంలో జరుగునట్లు, ప్రభుత్వము యింతవరకు చర్య తీసుకోనందుకు గాను.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(నెల్లూరుజిల్లా, కనిగిరి తాలూకా పెంజస్పురం ప్రాజెక్టు సప్లయి ఛానల్ వెడల్పుచేసి, ఆనకట్టమీద తలుపులు ఎత్తుపెంచి ప్రాజెక్టుకు సకాలములో నీరు అందునట్లు చేయవలసి యున్నది. కాని యింతవరకు సక్రమమైన చర్యలు తీసుకోనందుకుగాను.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(నెల్లూరుజిల్లా, కనిగిరి తాలూకా పామూరు 'పాతచెర్వును' కట్టను పెంచి, క్రిందనున్న ఆయకట్టునంతా సాగులోకి తెచ్చుటకు గాను, ఎన్నో రిప్రజెంటేషన్సు రైతులు చేసినను, ఇంతవరకు తగినచర్య తీసుకొనందుకు.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(నెల్లూరుజిల్లా, కనిగిరి తాలూకా పదువారిపల్లె దగ్గర పాలేటిపై రిజర్వాయరు నిర్మించుటకు, ఇన్వెస్టిగేషన్ పూర్తిచేసి కూడా, ఇంతవరకు శాంక్షను చేయనందుకుగాను.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(నెల్లూరుజిల్లా, కనిగిరి తాలూకా పెదచెర్లపల్లి గ్రామచెరువుకు నేరెళ్ల వాగు నుంచి సప్లయి ఛానల్ వేయుటకు గాను యింతవరకు ఎట్టి చర్యలు తీసుకోనందుకు.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation.by Rs. 100

(నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు గాను కావలసిన అధిక మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వము పదేపదే అడిగినా, కేంద్రము నిరాకరించిన విషయము చర్చించుటకుగాను.)

To reduce the allotment of Rs- 2,35,83,300 for Irrigation by Rs. 100

(రాష్ట్రములో అన్నివిధాలా పనిపూర్తి అయిన ప్రాజెక్టు కొద్దిపాటి, ఉక్కు, ఇనుము కేంద్రము సప్లయి చేయనందునను, వేలఎకరాల భూమి సాగులోకి రానందున కలిగిన నష్టమును గురించి చర్చించుటకు.)

*Mr. Speaker :* Motions moved.

*Sri S. Vemayya :* Mr. Speaker, I beg to move.

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(నెల్లూరుజిల్లా, ఆత్మకూరు తాలూకా, చెజర్ల కొత్తకాల్వను 1948-49 సంవత్సరం ప్రారంభించి, అందుకు గాను సుమారు రూ. 70,000 ఖర్చుయిప్పటి వరకు, సదరు పనిని పూర్తిచేసి ఏ మాత్రము భూమిని మాగాణి సాగుక్రిందకు తేనందుకు అసమ్మతి తెలియచేయుటకు,)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(నెల్లూరుజిల్లా, కోవూరు తాలూకా, అల్లూరు గ్రామములోని 4,000 ఎకరములు పాతభూములకు మురుగునీటి సౌకర్యములు ఒనగూర్చి సదరు మాములను పేదలకు పంచుటలో జాప్యము జరుగుచున్నందుకు అసమ్మతి తెల్పుటకు.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(నెల్లూరుజిల్లా, కోవూరు తాలూకా, సిద్ధిపురం, దువ్వూరు, పడమటి పాలెం వెంగారెడ్డిపాలెం గ్రామాల పేదలకు రాజకీయ బాధితులకు యిచ్చిన భూములకు నీటి వనరులు, మురుగునీటి పథకములు ఒనగూర్చుటలో జాప్యమునకు అసమ్మతి తెల్పుటకు గాను.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(నెల్లూరుజిల్లా, కోవూరు తాలూకా, తరుణవాయి గ్రామపేదలు సాగు చేయు సుమారు 40 ఎకరములకు నీటి పారుదల కాలువ ఏర్పాటుచేయుటలో గత 16 సంవత్సరములుగా ఆలస్యము జరుగుచున్నందుకు గాను అసమ్మతి తెలుపుటకు.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(నెల్లూరుజిల్లా, కావలి తాలూకా, జువ్వల దిన్నెమజర చెన్నరాయుని పాలెం హరిజనులకు సుమారు 90 ఎకరములకు నీటిపారుదల ఏర్లు మురుగు నీటి కాలువను ఏర్పాటు చేయుటలో గత 40 సంవత్సరాలుగా జాప్యము జరుగుచుండుట వలన నాలుకు సుమారు 100 పుట్ల ధాన్యము వృధాగా పోవు చున్నందున అసమ్మతి తెలియజేయుచూ ఇప్పటికైనను సత్వరచర్యలు తీసుకొని మురుగునీటి కాలువను ఏర్పాటు చేయమని కోరుటకు.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(నెల్లూరుజిల్లా, కావూరుతాలూకా పురిటిపాళెం గ్రామము హరిజనులకు చెందిన సుమారు 40 ఎకరముల భూమి మాగాణికి లాయకై యుండి, సుమారు గజము దూరములో నీరు సమృద్ధిగా ఇవ్వగల పారుదల కాల్వ ఉండి కూడ సదరు 40 ఎకరముల నీరు వారించుటలో ప్రభుత్వము విఫలమై నాలుకు సుమారు 60 పుట్లధాన్యం పండించుటకు సహాయపడకపోయినందుకు అసమ్మతి తెలుపుటకు.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(నెల్లూరుజిల్లా, కోవూరుతాలూకా డగదర్తి కాల్వపు పరిశీలనచేయు రామవరము, సివటపుత్తేడు, బట్రకాగొల్లు, క్రొత్తపల్లి, కారగుంట, అనంతవరము గ్రామాదులకు నీటివసరులు కల్పించమని కోరుటకు.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

To express disagreement for the poor achievements under minor irrigation works pertaining to bringing of dry land under wet cultivation in the State.

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

To express disagreement for poor achievements pertaining to draining of dry land under wet cultivation, formation of feel channal utilisation of water stored in tanks which delays of schemes investigations, revised estimates, on almost all original estimates.

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(నెల్లూరుజిల్లా, పెన్నార్ ఆనకట్ట సిస్టముక్రింద ఉన్న అనేకచెరువులు ముఖ్యముగా నెల్లూరు కోవూరు తాలూకాలలో ఉపయోగములేని చెరువులను ఎత్తివేసి సదరు భూములను పేదలకు పంచిపెట్టుటకు.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigaiion by Rs. 100

(నెల్లూరుజిల్లా, కోవూరుతాలూకా వవ్వేరు కాలువక్రింద ఆయకట్టు పెరుగుదల దృష్ట్యా దాని తూములు కాలువలు తగురీతిగా అభివృద్ధి పరచనందుకు.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 001

(నెల్లూరుజిల్లా, సంఘము డెల్టాక్రిందఉన్న కనిగిరి, రిజర్వాయరు పూడికలో ఉన్నందున అందుకుగాను కాలువలు చెఱువుకట్ట తూములు యోడలు వేయు స్కీము జాప్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

నెల్లూరుజిల్లా, రాపూరుతాలూకా తోచాము గ్రామమువద్ద పిన్నేడు అను స్కీము 800 ఎకరముల కొరకు ఉద్దేశించబడినది. 1936 సంవత్సరము నుండి యింతవరకు పూర్తికాకుండ ఆలస్యమగు చున్నందుకు.)

*Mr. Speaker :* Motions moved.

*Sri G. Laxma Reddy :* I beg to move :

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(తెలంగాణా ప్రాంతాన్ని సస్యశ్యామలంచేసే పోచంపాడు ప్రాజెక్టును యింతవరకు మొదలు పెట్టుటకు ప్రభుత్వం జాప్యం చేస్తున్నందులకు.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(పోచంపాడు నీరు రానటువంటి కరీంనగరం తాలూకా ప్రాంతానికి చెందిన శింగరాయ ప్రాజెక్టును పూర్వపు హైద్రాబాదు ప్రభుత్వం సర్వే చేసినప్పటికి ప్రభుత్వము అట్టి ప్రాజెక్టును కనీసం మూడవ పంచవర్ష ప్రణాళికలోనైన తీసికోనందుకు.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(కరీంనగరం తాలూకాకు చెందిన శనిగరం ప్రాజెక్టులోకివచ్చే నీటి కాలువ చెడిపోయినందులకు ప్రాజెక్టు సమయములో నిండటంలేదు. దానివలన చాల నష్టం జరుగుచున్నది. అట్టి చిన్న విషయాన్ని కూడా ప్రభుత్వం అశ్రద్ధ చూపుతున్నందులకు గాను.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Itrigation by Rs. 100

(పోచంపాడు నీరురానటువంటి సరిసల్లి తాలూకా ప్రాంతానికి చెందిన అనంతరం ప్రాజెక్టును పూర్వపు హైద్రాబాదు ప్రభుత్వం సర్వేచేసి అనుమతి

పొందినటువంటి ప్రాజెక్టును యీ ప్రభుత్వం అట్టి ప్రాజెక్టును మూడవ పంచ వర్ష ప్రణాళికలోనైన తీసికోనందులకు.)

*Mr. Speaker :* Motions moved.

*Sri B. N. Reddy :* I beg to move:

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(సూర్యాపేట తాలూకా మాకిండ్ల మట్టముకుందాపురం గ్రామాల మధ్య పాలేరునదిపై ఆనకట్ట నిర్మాణానికై జిల్లా ఇంజనీర్లు సూచించిన పథకాన్ని ప్రభుత్వం మంజూరు చేయనందుకు.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(మూసీ ప్రాజెక్టు నిర్మాణం ఆరంభమై 6 సంవత్సరములు గడిచినప్పటికి ఇంకను 5 వేల ఎకరాలకుమించి నీరు యివ్వలేకపోవటం గురించి, ప్రాజెక్టు, నిర్మాణం పూర్తి కానందుకు)

*Mr. Speaker :* Motions moved.

*Sri D. Kondayya Chowdary :* I beg to move:

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

For not constructing an anicut across the Tammaleru river to divert the water into the pokur tank supply channel, Kandukur taluka, Nellore district.

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

For not excavating the left bank channel of the Rallapadu project to supply water to the seven taluks of V. R. Kota, Viswanadhapuram, Sakavaram etc. of Kandukur taluk, Nellore District.

*Mr. Speaker :* Motions moved.

*Sri A. Venkatrama Raju :* I beg to move :

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(గోదావరిడెల్టాలో తలపెట్టిన రీమోడలింగు స్కీమును పూర్తిచేయక పల్లపుభూములు వెనుక, మెరకభూములు మొదలు సాగయ్యే వికృతపరిస్థితులు కొనసాగుతూన్నందున లిఫ్ట్ ఇరిగేషన్‌ను ప్రోత్సహించుతూన్నందున.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(గోదావరి జిల్లాలో తలపెట్టిన లోకత్రై జేషను స్కీము పునః పరిశీలన నిర్దిష్టమైన సూత్రాలపై ఆధారపడిగాక పాతిక వైఖరులు పొడచూపుతూ ఉన్నందున.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(గోదావరిజిల్లాలో మురుగునీటి వనరుల మరమ్మత్తులకు అవసరమైన ధనాన్ని కేటాయించక కోటిముందుకు వచ్చిన పంటలను నీటిపాలు చేస్తున్నందున.)

*Mr. Speaker :* Motions moved.

*Sri Vavilala Gopalakrishnaiah :* I beg to move :

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

To criticise the delay in administrative procedure of the Departments in sanctioning the huge amount of the gigantic Nagarjunasagar Project.

To reduce the allotment of Rs. 2,35,93,000 for Irrigation by Rs. 100

To criticise the Government for not allowing the right canal of Nagarjunasagar Project at the capacity of 21,000 cusecs and for not declaring the whole work as one stage.

*Mr. Speaker :* Motions moved.

*Sri K. Ramachandra Reddy :* I beg to move.

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(పంటలకు భీమా పథకమును ప్రభుత్వం అమలు పరచనందుకు.)

*Mr. Speaker :* Motions moved.

*Srimati A. Kamala Devi :* I beg to move :

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(భువనగిరి తాలూకాలోని మొదటి పంచవర్ష ప్రణాళికలో చేర్చబడిన గంధమల్ల చెర్వును ఇంతవరకు పూర్తిచేయకపోవుటను గురించి చర్చించుటకై.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(భువనగిరి తాలూకాలో కొన్ని కుంటలకు ప్రజలు ¼ వ వంతు చెల్లించినను ఇంతవరకు పూర్తి చేయకపోవుటను గురించి.)

To reduce the allotment of Rs. 2,35.93,300 for Irrigation by Rs. 100

(గండ్లుపడిన చెరువులు బాగుచేసే సందర్భంలో 3 అడుగుల ఎత్తును తగ్గించి నీళ్ళు తక్కువ స్టాకు చేయుటను గురించి చర్చించుటకై ప్రత్యేకముగ భువనగిరి తాలూకాలోని కాలనాపాకలోని కొత్తచెరువు రెండవమత్తడి గురించి చర్చించుటకు.)

*Mr. Speaker :* Motions moved.

*Sri K. Ramachandra Reddy :* I beg to move:

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(నల్లగొండజిల్లా, సూర్యాపేట తాలూకాలో సోలిపేట దగ్గర మూసి ప్రాజెక్టును పూర్తిచేయక జాగుచేస్తున్నందుకు.)

*Mr. Speaker :* Motion moved.

*Sri B. Dharmabhiksham :* I beg to move:

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(మూసిప్రాజెక్టు ఎంప్లాయీస్, మెకానిక్సు ట్రాన్సుపోర్టు వర్కర్సు టి. ఎం. ఎస్. మరియు గ్యాంగు కూలీలకు 6 రూపాయలు తాత్కాలిక కరువు బత్తెం ఇవ్వకుండ ఆపినందులకు చర్చించుటకుగాను.)

(ప్రాజెక్టు ఎంప్లాయిస్ మరియు కంట్రాక్టు లేబరుకు ప్రభుత్వం ప్రకటించిన శెలవులు, పండుగలు మొదలగునవి వర్తింపచేయకపోవడం, దినానికి ఇన్ని గంటలన్న పరిమితి లేకుండా పనితీసుకొను ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానమును చర్చించుటకు.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(మూసీ ప్రాజెక్టు ఎంప్లాయీస్‌కు రూల్సు ప్రకారముగ పెరగాల్సిన యింక్రిమెంట్సు పెంచకపోవటం గురించి చర్చించుటకుగాను.)

(మూసిప్రాజెక్టు డాంపై కార్మికులు రాళ్ళు, ఇసుక మోయుటకై కావలసిన కట్టుపంచెర కూలి 40 మంది కార్మికులు డాంపైనుండి పడి తీవ్ర గాయాలకు గురియైన పరిస్థితులను చర్చించుటకుగాను.)

*Mr. Speaker :* Motions moved.

*Sri J. Ananda Rao :* I beg to move :

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(తెలంగాణా ప్రాంతంలో మీడియమ్ ప్రాజెక్టుల నిర్మాణం ముఖ్యంగా పోచంపాడు నాగార్జునసాగర్ వగైరా పెద్ద ప్రాజెక్టులతో ఏమాత్రం లాభం కాని ప్రదేశాలలో త్వరగా జరగాలనే ధోరణి లోపించుచున్నందుకు విచారం తెల్పుతూ.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(నదీజలాలు ఆధారంగా కాల్వలు త్రవ్వుకుంటూ మాగాణి సేద్యంచేసే రైతులకు ఆయా కాల్వలకు గండ్లు పడితే వాటి మరమత్తులకై శ్రద్ధ తీసుకోనందుకు నిరసన తెలుపుతూ.)

To reduce the allotment of Rs. 2,35,93,300 for Irrigation by Rs. 100

(ఇరిగేషన్ డిపార్టుమెంటులో జరుగుతున్న దుబారా ఒకవైపు వుండగా ఈ శాఖలో జరిగే పనులకు అనేక టెక్నికల్ ఇబ్బందులు కల్పిస్తూ యీ శాఖ ఉద్యోగులు తమవద్దకి మొరతో వచ్చేవారలను వేలసార్లు తిప్పటం విసిగించటం చాల శోచనీయంగా వున్నందుకు నిరసన తెలియజేస్తూ.)

To reduce the allotment of Rs. 2,35,93,800 for Irrigation by Rs. 100

(తెలంగాణా ప్రాంతంలో గండ్లు పడిపోయిన చెరువుల కుంటల నిర్మాణంలో కాలయాపన జరుగుతున్నందుకు విచారం తెలియజేస్తూ.)

*Mr. Speaker :* Motions moved.

*DEMAND No. XXXIX—Capital Outlay on Irrigation Rs. 7,94,50,100.*

*Sri A. Venkataramaraju :* I beg to move :

To reduce the allotment of Rs. 7,94,50,100 for Capital Outlay on Irrigation by Rs. 100

(గోదావరి ఆనకట్టపై తలుపులు పెంపుచేయుటకు వలయు మొత్తము ధనాన్ని కేటాయించనందుకు, జాతీయాదాయం దృష్ట్యా దీనికయ్యే మొత్తం

ఖర్చును ఒక సంవత్సరంలో కనీసం 15 లక్షలు టన్నాలు ధాన్యం అధికంగా పండించుట ద్వారా ఆదా చేయగలమనే విషయాన్ని కేంద్రానికి తెలియ చెప్పనందుకు.)

To reduce the allotment of Rs. 7,94,50,100 for Capital Outlay on Irrigation by Rs. 100

(అతి పుష్కలమైన గోదావరీ నదీజలాల సత్వర సద్వినియోగమునకు సర్వే చేయడియున్న ఏ ఒక ప్రాజెక్టును నిర్మించ తలపెట్టనందుకు.)

To reduce the allotment of Rs. 7,94,50,100 for Capital Outlay on Irrigation by Rs. 100

(గోదావరి ఏటికట్టలు పెంపుచేయుటలో ఆయా స్థానిక పంచాయతీలకు పని నిర్వహణ బాధ్యతలు ఇచ్చి ప్రజా చొరవను స్థానిక సంస్థల బాధ్యతలను పనుల కట్టుదిట్టాలను పెంపుచేయు విధానమును లక్ష్యము చేయనందుకు.)

To reduce the allotment of Rs. 7,94,50,100 for Capital Outlay on Irrigation by Rs. 100

(గోదావరినదీ గర్భమును ఆనుకొని ఏటికట్టవున్న స్థలాలలో రివిట్మెంట్ ఆవశ్యకతను గుర్తించక మట్టితో దఫదఫాలుచేసి ధనమును దుర్వినియోగ పర్చుతూన్నందున.)

To reduce the allotment of Rs. 7,94,50,100 for Capital Outlay on Irrigation by Rs. 100

(అతి ఉన్నత లాభాన్ని అనతికాలంలోనే ఇవ్వగల. అన్ని అంచనాలు పూర్తికాబడి సిద్ధంగాగల ఏలేరు ప్రాజక్టును కేంద్రం దృష్టికి తీసుకువెళ్ళి రిజర్వాయర్ నిర్మాణమునకు పూనుకొననందున.)

To reduce the allotment of Rs. 7,94,50,100 for Capital Outlay on Irrigation by Rs. 100

(ఈ శాఖలో ఉద్యోగుల యింక్రిమెంటులలో జరుగుతూన్న పొరపాటు ఘటనలవల్ల నిజాయితీపరులు, ఉత్సాహవంతులు, దేశభక్తిగలవారు నిరుత్సాహపడి చాలమంది ఉద్యోగములకు రాజీనామా నిస్తూఉన్నందున.)

*Mr. Speaker :* Motions moved.

*Sri P. Satyanarayana :* I beg to move :

To reduce the allotment of Rs. 7,94,50,100 for Capital Outlay on Irrigation by Rs. 100

(For discussing the policy of improving the Eleru Irrigation system in East Godavari district (Pithapuram and Peddapuram taluks).

*Mr. Speaker :* Motion moved.

*DEMAND No. XLIII—Capital Outlay on Multipurpose River Schemes. Rs. 9,01,79,000*

*Sri Vavilala Gopalakrishnayya :* I beg to move :

To reduce the allotment of Rs. 9,01,79,000 for Capital Outlay on Multipurpose river schemes by Rs. 100

To impress upon the Government to allot fifteen crores this year for Nagarjunasagar Project.

*Mr. Speaker :* Motion moved.

*DEMAND No. XXVI—Welfare of Scheduled Tribes, Castes etc. - Rs. 3,15,97,200.*

*Sri Md. Tahseel : :* Sir I beg to move :

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(ఏజన్సీ ప్రాంతాలలోని గిరిజనుల పాత అప్పులను రద్దుచేయకపోవుటచేత వర్తకులు గిరిజనులను చక్రవడ్డీకి గురిచేస్తున్నందుకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(భద్రాచలం తాలూకా చట్టి గ్రామంలో గిరిజన విద్యార్థులకు భోజనం వసతి కలిగించక వారిని విద్యా విహీనులను చేస్తూన్నందుకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(నూగూరు తాలూకా చంద్రుపట్ల గ్రామంలో గిరిజన మరియు వెనుకబడిన విద్యార్థులకు భోజనవసతి ఏర్పాటు కలుగ చేయనందుకు.)

*Mr. Speaker :* Sir, Motions moved.

*Sri N. Peddanna :* I beg to move:

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(హరిజన సంక్షేమ శాఖ నుండి హరిజన క్షయ వ్యాధులకు కూడ మందు యిచ్చు ఏర్పాటు చేయనందుకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(హరిజనులు వివిధ గ్రామములవారు తమకు యిండ్లస్థలం కొరకై దరఖాస్తులు పెట్టుకొనినను అట్టి దరఖాస్తుల విషయమై ప్రభుత్వం సంవత్సరముల తరబడినను పరిష్కరించలేనందుకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(హరిజన సంక్షేమశాఖనుండి హరిజనులకు ఇస్తున్న యిండ్లు కట్టుకొను సహాయం ఇంటి ఒకటికి 325 రూ. ఉచిత సహాయం అనేక గ్రామాల హరిజనులు దరఖాస్తులు పెట్టుకొని సంవత్సరముల తరబడి ఆఫీసులచుట్టూ తిరుగుతున్నను అట్టివారికి పై సహాయం యివ్వటంలో విఫలమైనందుకు.)

To reduce the allotment of Rs, 3,15,97,200 for Walfare of scheduled tribes, castes etc., by Rs. 100

(హరిజన సంక్షేమశాఖ నుండి హరిజన తుయి వ్యాధులకు ఇస్తున్న రూ. 100 విలువగల మందులు లోగడవలె సగం నగదు రూపంగాను సగం మందులు యివ్వక మొత్తము మందులే, అవికూడా రూ. 100 ల ఖరీదు గల మందులు కాకుండా 30,40 రూపాయల వరకు కొని యిచ్చుచున్నందులకు.)

To reduce the allotment of Rs. 3.15,97,200 for Welfare of Scheduled tribes, castes etc. by Rs. 100

(బంజారా కులాలకు (లంబాడీలు) వ్యవసాయానికి ఎడ్లు సహాయంగా ఇచ్చునవి రూ. 300 ఖరీదుగలవి మాత్రమే అయినందున ఇట్టి రూ. 300 ల నుండి కనీసం రూ. 500 ల వరకూ పెంచనందుకు)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled tribes, castes etc. by Rs. 100

(వివిధ గ్రామాల హరిజనులు, తమ తమ గ్రామములలో మంచినీటి బావులు త్రవ్వించుటకు దరఖాస్తులు పెట్టుకొని అందుకు సంవత్సరముల తరబడి ఆఫీసుచుట్టూ తిరుగుచున్నను అట్టి బావులను త్రవ్వించ లేనందులకు.)

To reduce the allotment of Rs. 3,15.97,200 for Welfare of Scheduled tribes, castes etc. by Rs, 100

(బంజారాలకు (లంబాడీ కులాలకు) వ్యవసాయమునకు యిచ్చు ఎడ్లు సహాయం హరిజనులకు కూడా యిచ్చు ఏర్పాటు చేయనందులకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of scheduled tribes, castes etc. by Rs. 100

(ఖమ్మంజిల్లా మధిర తాలూకా పాలడుగు గ్రామంవద్ద ప్రభుత్వం హరిజనులకు కట్టించబడిన కాలనీ, అప్పుడే కూలిపోవుచున్నను అట్టి కాలనీ కనీసం రిపేరు అయినను చేయించనందుకు.)

*Mr. Speaker* : Motions moved.

*Sri P. Rajagopal Naidu*: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled tribes, castes etc. by Rs. 100

(For the failure of the Government for not providings sufficient funds to provide house sites for harijans.

To reduce the allotment of Rs. 3,15,97,200 for welfare of Scheduled tribes, castes etc. by Rs. 100

(For the failure of the Government in not providing adequate sum for the housing of backward communities.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled tribes, casties etc. by Rs. 100

(For not giving grants regularly to the hostels in time.)

*Mr. Speaker*: Motions moved.

*Sri S. Vemayya*: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled tribes, castes etc. by Rs. 100

(ఇంటి నివేశన దరఖాస్తులు గత 15, 20 సంవత్సరములు పరిష్కరింపబడక వున్నందుకు, పరిష్కరించబడి అవార్డులు ప్యాసు అయిన, స్థలములను పట్టాలు యివ్వక అన్నే సంవత్సరముల పర్యంతము వున్నందుకు.)

*Mr. Speaker*: Motion moved.

*Sri S. Kasi Reddy*: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled tribes, castes etc. by Rs. 100

(నెల్లూరుజిల్లా కావలి తాలూకాలో గత 7, 8 సంవత్సరాల నుండి వివిధ గ్రామాలలో హరిజనులకు ఇండ్ల స్థలాలను యివ్వనందుకు.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled tribes, castes etc. by Rs. 100

(నెల్లూరుజిల్లా కావలి తాలూకాలో గత సంవత్సర పథకంలో చేర్పబడిన బావుల నిర్మాణం యింతవరకు మొదలుపెట్టనందుకు.)

To reduce the allotment of Rs. 3,15,97.200 for Welfare of Scheduled tribes, castes etc. by Rs.-100

(సాంఘిక సంక్షేమము క్రింద కేటాయించిన మొత్తాలను వెనుక

ప్రాంతాలను దృష్టిలో పెట్టుకోకుండా, ఒక ప్రాంతాలలో సక్రమంగా ఖర్చు పెట్టనందుకు.)

*Mr. Speaker :* Motions moved.

*Sri B. Dharmabhiksham :* Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled tribes, castes etc. by Rs. 100

(షెడ్యూల్డు కాస్టులు, బ్యాక్ వర్డ్ క్లాస్ విద్యార్థి వసతిగృహాల్లో వుంటున్న విద్యార్థులకు తల 1 కి 20 రూ. కనీసం ప్రతినెలకి భోజన ఖర్చులకు ఇవ్వాలన్న సర్వజనాభిప్రాయాన్ని లక్ష్యపెట్టక విద్యార్థులను అర్థాకలితో మాడ్చు ప్రభుత్వ విధానమును చర్చించుటకుగాను.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled tribes, castes etc. by Rs. 100

(షెడ్యూల్డుకాస్టు, వెనుకబడ్డ జాతుల విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు ఇవ్వటంలో పక్షపాతం వహిస్తున్న రికమండేషనుపై ఆధారపడు విధానమును చర్చించుటకు.)

*Mr. Speaker :* Motions moved.

*Sri J. Ananda Rao* : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Scheduled tribes, castes etc. by Rs. 100

(హరిజనులకు గృహవసతులు చూపటములో ప్రభుత్వము చురుకుగా పనిచేయనందుకు నిరసిస్తూ.)

To reduce the allotment of Rs. 3,15,97,200 for Welfare of Seheduled tribes, castes etc. by Rs. 100

(గవర్నమెంటు పాలసీ ఆచరణలో ఎలా సద్వినియోగం కాకుండా పోతుందో వివరించేందుకు అవకాశం కోరుతూ.)

*Mr. Speaker* : Motions moved.

మిస్టర్ స్పీకర్ : Cut motions ఉపపాదింపబడినవి. ఇక చర్చను యల్లమందారెడ్డిగారు ప్రారంభిస్తారు.

*శ్రీ జి. ఎల్లమందారెడ్డి (కనిగిరి) : అధ్యక్షా, ఈ దినము మంత్రిగారు ప్రతిపాదించినటువంటి ఈ Irrigation Demand చాల ముఖ్యమైనటువంటిది. అందులో మన ఆంధ్రప్రదేశ్ యొక్క వ్యవసాయాభివృద్ధి, ఆర్థికాభివృద్ధి

Irrigation మీద ఆధారపడి ఉంటాయి అనే విషయం అందరికి తెలిసినదే. అందువల్ల ఈ పద్దు మన ఆంధ్రప్రదేశ్ యొక్క అభివృద్ధికి కీలకమైనదని వేరే చెప్పనవసరం లేదు. మంత్రిగారు ముందుగానే ఒక సవివరమైన Note ఇచ్చారు. దాంట్లో మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి Irrigation potentialities, water potentialities సుమారు 100 million acre feet వరకు ఉంటుందని చెప్పారు. ఈ రోజున 26 million acre feet మాత్రమే మనము వినియోగించుకొంటున్నాము. ఇంకా balance 74 మిలియన్లు ఉన్నవి. మొత్తం 140 లక్షల ఎకరాలు మన ఆంధ్రప్రదేశ్‌లో సాగుకావడానికి అవకాశ మున్నదని చెప్పారు. ఇది ఏమాత్రము చిన్న విషయంకాదని నేను మనవిచేస్తున్నాను. ఎందువల్లనంటే, మొత్తం భారతదేశంలో మన రాష్ట్రం irrigation లో చాలా ప్రధానమైన స్థానాన్ని ఆక్రమించింది. అందువల్ల ప్రతి ఆంధ్రుడుకూడా తప్పకుండా గర్విస్తాడు. కాని మంత్రిగారు చెప్పినదానిలో, ఇపుడు సాగుఅవుతున్నభూమి తల ఒకటింటకి 0.25 ఎకరాలు ఆంధ్రప్రాంతం లోను, 0.16 తెలంగాణాలోను ఉంటుందని average 0.22 ఉంటుందని తెలుస్తున్నది. కనీసం ఈ average 0.5 ఎకరాలు అయినా ఉండాలని మనం ఈ లక్ష్యాన్ని సాధించాలంటే 580 కోట్లరూపాయలు కావలసియుంటుందనే విషయం మంత్రిగారు మనముందు ఉంచారు. అయితే, దానివెనువెంటనే ఈరోజు మన ఆంధ్రప్రదేశ్‌లో సాగుతున్నటువంటి పునర్నిర్మాణ కార్యక్రమం irrigation వ్యవహారం ఈ పద్ధతులలో సాగితే దీన్నంతా సాధించడానికి 40 సంవత్సరాలు పడుతుందని చెప్పారు. అందువల్ల మొట్టమొదట చాలా ఉత్సాహంగా ఉండి నప్పటికీ, 40 సంవత్సరాలు పడుతుందనేటప్పటికి కొంత నిరుత్సాహం కలిగింది. అంతకాలము జరుగకుంటే, దీనిని త్వరలోనే సాధించాలి. దీనికి public co-operation చాలా అవసరం. Public co-operation ద్వారా ప్రయత్నం చేస్తేగాని మన ప్రణాళికలయొక్క targets అనుకొన్నంత కాలములో అందుకోలేము. Public co-operation ఉన్నప్పుడు కొన్ని కోట్ల రూపాయలు మనము అడగవచ్చును. దానివల్ల లాభపడే ప్రజలు స్వేచ్ఛగా voluntary గా ఇచ్చినప్పుడు తీసుకోగలము. అయినా ఇంత పెద్ద మొత్తాన్ని అయిదువందల పైచిల్లర కోట్ల రూపాయలు సాధించడం కష్టమని నా అభిప్రాయము. అయితే మంత్రిగారు సెలవిస్తూ ఈరోజు మన రాష్ట్రంలో ఉన్నటువంటి water potentialities మనం - వినియోగించుకొనే విధానాన్ని చెప్పుతూనే దానికి సంబంధించి కేవలం కొన్ని లెక్కలు ఇచ్చారు. మన ఆంధ్ర ప్రదేశ్‌లో ఈరోజు మనకు ఉన్నటువంటి జల సంపదను maximum utilisation చేసుకోడానికి ఒక master plan చాలా అవసరమై ఉన్నది. ఎందువల్లనంటే rivers యొక్క various points లో మనం haphazard గా ప్రాజెక్టులు

నిర్మించినట్లయితే తరువాత భవిష్యత్తులో వాటి **maximum utilisation** చేసుకోవడానికి కష్టమవుతుందని మన ఇంజనీర్లుగాని, రాష్ట్రంలోని ప్రజలుగాని అభిప్రాయ పడుతున్నారు. బీహారురాష్ట్రం మనకంటె చిన్నదైనప్పటికిని, ఆ ప్రభుత్వంవారు ఒక పెద్ద **master plan** తయారుచేసుకొన్నారు. 140 కోట్ల రూపాయలతో 10, 15 సంవత్సరాలలోపల 255 లక్షల ఎకరాలు సాగులోకి తీసుకొని రావలెనని ఒక **master plan** తయారు చేసుకొన్నారు. అదేరకంగా కేరళలో అక్కడ ఉండేటటువంటి జలసంపదను విరివిగా ఉపయోగించు కొనేదానికి గత సంవత్సరం ఆ ప్రభుత్వంవారు ఒక **master plan** తయారు చేసుకొన్నారు. కనుక మన రాష్ట్రములోకూడా అక్కడ ఉన్నటువంటి జలసంపద నంతా చాలా బాగా వినియోగించుకొనేదానికొరకై తప్పనిసరిగా మన ప్రభుత్వంవారు కూడా కొంత ఖర్చు అయినప్పటికిని ఒక **master plan** ఏర్పాటుచేసి ఉండాలి. అటువంటిది ఏర్పాటుచేస్తే తప్ప రేపు భవిష్యత్తులో తొందరగా **schemes** తీసుకోవలసి వచ్చినప్పుడు, తీసుకోలేకుండా పోతాము. మనకు సరియైన **investigation** లేకపోయినట్లయితే మనకు వచ్చిన అవకాశాలు చాలాసార్లు విడిచిపెట్టవలసిన పరిస్థితి వస్తుంది. అందువల్ల తప్పనిసరిగా ఈ విషయము మన ప్రభుత్వంవారు, ముఖ్యంగా **P. W. D.** శాఖ మంత్రిగారు శ్రద్ధతో ఆలోచిస్తారని మనవిచేస్తున్నాను.

ఇక పోతే, మనం ఈవేళ మన రాష్ట్రంలో **multi-purpose project** అయినటువంటి నాగార్జునసాగర్ ప్రాజెక్టును తీసుకొన్నాము. దానికి సుమారు 128 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. **First phase** లో 91 కోట్లు, **second phase** లో 37 కోట్లు ఖర్చుపెట్టాలని అనుకొంటున్నాము. అందువల్ల మూడవ **plan** ఆఖరునాటికి **first phase** మాత్రం పూర్తిచేసిన పరిస్థితులలో ఉంటాము అన్నమాట. దీనివల్లవచ్చే ఆదాయము, **percentage of benefit** ప్రథమదశకంటె తక్కువఖర్చుతో రెండవదశ కూడా పూర్తిచేసినప్పుడు చాలా ఎక్కువగా ఉంటుందనే విషయము మన ఇంజనీర్లు చెప్పారు. అందువల్ల రెండు దశల పూర్తిచేయడం కోసం మనం గట్టిగా ప్రయత్నించవలసిన అవసరం ఉన్నది. అయితే ఈలోపల దురదృష్టవశాత్తు కేంద్రప్రభుత్వంవారు నాగార్జునసాగర్ ప్రాజెక్టును ఒకదశమాత్రమే గమనిస్తామని చెప్పినప్పుడు, మన ప్రభుత్వము, మన ప్రజలు అది ఏమాత్రము సమంజసం కాదని, ఆ రెండు దశలలో ఆ ప్రాజెక్టు పూర్తిఅయి తీరవలెనని దానికి అనుగుణంగా పునాదులు వేసుకొంటున్నాము. దీనికి తప్పకుండా మన ప్రభుత్వాన్ని అభినందించవలసిన అవసరమున్నది. దీని కోసం చాలా గట్టిగా పోరాడితేగాని, దీనిని పూర్తిచేసుకోవడం సాధ్యంకాదు. తరువాత మూడవప్రణాళిక వచ్చేటప్పటికి, మనం తుంగభద్ర మొత్తం పూర్తి చేయాలనుకొన్నాము. దానికి 12 కోట్లు, 35 లక్షలు కావలసియున్నది. వంశ

ధారకు 12 కోట్లు, 56 లక్షలు కావలసియున్నది. పోచంపాడు medium size అయినప్పుడు దానికి 15.25 lakhs కావలసియున్నది. ఇవన్నీకూడా చూడవలసిన పరిస్థితి ఉన్నదన్నమాట. అదేరకంగా రోజోలిబండ, K. C Canal, Krishna barrage, ఇవన్నీకూడా irrigation లోకి తీసుకురావడానికి కొన్ని కోట్లు రూపాయలు అవసరం అవుతుంది అనేది లెక్కలనుబట్టి తేలిన విషయము. అదే ప్రకారముగా medium size spill over schemes తీసుకొన్నప్పుడు, ఆంధ్రలో 243.92 లక్షలు, తెలంగాణాలో 203,67 లక్షలు, మొత్తము 4.48 కోట్లు రూ.లు spill overs schemes కే కావలసియున్నది. Projects యొక్క ప్రాముఖ్యత కూడా తప్పనిసరిగా గుర్తిస్తున్నాం. కాబట్టి new projects తీసుకొన్నప్పుడు అవికూడా 15 కోట్ల రూపాయల వరకు ఉంటుందని మన ప్రభుత్వమువారు భావిస్తున్నారు.

అదేరకంగా మైనర్ ఇరిగేషన్ వర్కు్సకు 20 కోట్లు ఉండాలని అనుకొంటున్నాము. పెద్దరకం, మధ్యరకం ప్రాజెక్ట్సు, వీటన్నిటిని కలిపి మూడవ ప్లానులో 200 కోట్లు అవసరం అవుతుంది. మనము తీసుకొన్న పెద్దప్రాజెక్ట్సు కూడ మూడవ ప్రణాళికలో పూర్తిచేయడానికి ఇంత డబ్బుకావలసి ఉంటుంది. కాని మన ప్రభుత్వం సుమారు రూ. 117.37 కోట్లు మూడవ ప్రణాళికలో provide చేసుకొంటున్నారు. మూడవ ప్రణాళికలో maximum benefit పొందాలంటే, యింకా 80 కోట్లు అవసరం అవుతుంది. దీని విషయం ప్రభుత్వంవారు శ్రద్ధగా ఆలోచించాలని మనవిచేస్తున్నాను. P. W. D శాఖామాత్యులు నిన్న మనకు చెబుతూ అన్ని విషయాలలో సమన్వయం, totalityని గమనంలోకి తీసుకోవాలని చెప్పారు. కాని particular aspects యొక్క ప్రాముఖ్యతను కూడ తీసుకోకపోతే ప్లానింగ్‌లో దెబ్బతింటాము. మొత్తము భారతదేశములో మొదటి ప్రణాళిక, రెండవ ప్రణాళిక కాలములో ఖర్చు పెట్టినది దానిలో మనకు సెంట్రల్ సెక్టర్‌లో వివిధ రూపాలలో రావలసినది రాలేదని మనం గత పది పదిహేను రోజులనుంచి చర్చిస్తూ వచ్చాము. మంత్రులు కూడ ఈ విషయం గుర్తించారు. మొత్తం ప్రథమప్రణాళికలో రు. 300 కోట్లు ఉంటే ఆంధ్రకు 80 కోట్లు వచ్చింది. రెండవ ప్రణాళికలో పబ్లిక్, ప్రైవేట్ సెక్టర్స్ కలిసి 7200 కోట్లు ఉంటే మనం 175.367 కోట్లు మాత్రం సంపాదించ గలిగాము మన జనాభానుబట్టిగాని, incomeను బట్టిగాని, foreign exchange సంపాదించి పెడుతున్న మన ఉత్పత్తి వస్తువులను బట్టిగాని, మన రాష్ట్రములో ఎక్కువగా పండించే ఆహారధాన్యాల ప్రాముఖ్యతనుబట్టిగాని, మనకు రు 680 కోట్లు రావలసి ఉంటుంది. ఆ విధంగా రాలేదు. మూడవ ప్రణాళికలోచూస్తే మొత్తము 10 వేలకోట్లు అంచనా వేశారని, మన ప్రభుత్వంవారు 600 కోట్ల కొరకు ప్రయత్నం చేస్తున్నామని అంటున్నారు. తప్పకుండ ప్రయత్నము

చేయాలి. ఈ విధంగా ప్రణాళికలు వేయుట జరుగుతున్నప్పటికి, సెంట్రల్ సెక్టర్ క్రింద మనకు రావలసిన పరిశ్రమలుగాని, ప్రాజెక్టులుగాని, steel factory మొదలైనవి ఏవీ రావటంలేదు. అటువంటివి మూడవ ప్రణాళికలోనైనా తప్పక సాధించాలని మనవిచేస్తున్నాను.

నాగార్జునసాగర్ ప్రాజెక్టులో టన్నెల్ నిర్మాణం ప్రారంభం చేసె సందర్భంలో మంత్రిగారు తమ ఉపన్యాసంలో చెప్పిన విషయం నెల్లూరు జిల్లా మెట్టప్రాంతంవారికి ఉత్సాహం కలిగించింది. ఈ ప్రాజెక్టుకొరకు మెట్టమీద గట్టి ప్రయత్నంచేసి పోరాడాము. దీని నిర్మాణము త్వరగా పూర్తిచేయక పోతే చాల నిరాశ కలుగుతుంది. Construction కోసం రెండవ phase తప్ప, డబ్బు ఖర్చుపెట్టుటలో ఒకే phase గా తీసుకోవాలి. తుంగభద్ర హైలెవెల్ కెనాల్ గాని, పోచంపాడు, వంశధారలాంటి ప్రాజెక్టులుగాని మూడవ ప్రణాళికలో పూర్తి చేయాలి. ప్రాజెక్టులకు ఖర్చుపెట్టే డబ్బు dead capital గా లేకుండ, return సంపాదించాలి; నాగార్జునసాగర్ ప్రాజెక్టును సెంట్రల్ సెక్టర్ లోకి తీసుకునేందుకు గట్టిగా ప్రయత్నం చెయాలి. పత్రికలలో చదివినదానినిబట్టి మన ప్రభుత్వంవారు దీని విషయమై గట్టిపట్టుపడుతున్నారని తెలుస్తోంది. ఆ విషయము మంత్రిగారి నోట్‌లో ఉంటుందని expect చేశాముగాని, ఏమియులేదు. అమెరికానుంచి గోధుమలు పనికిరానివి తెప్పించుటకు రు. 150, రు. 200 కోట్లు ఖర్చుపెట్టేదానికంటె, ఆ డబ్బుతో మూడవ ప్రణాళికలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు పూర్తిచేసినట్లయితే 30 లక్షల ఎకరాల్లో కొన్ని లక్షల ధాన్యం ఉత్పత్తి చేయడానికి అవకాశం కలుగుతుంది. ఈ ప్రాజెక్టును సెంట్రల్ సెక్టర్‌లో తీసుకొనేట్లు మన రాజ్యాంగానికి లోబడి పార్టీ భేదము లేకుండ అందోళన చేయాలి. అలా చేస్తే దీనిని సాధించడానికి వీలుంటుంది. ఇది చాల ముఖ్యమైన అంశము కాబట్టి ప్రభుత్వము గట్టి ప్రయత్నము చేస్తారని ఆశిస్తున్నాము,

వంశధార విషయం లోక్ సభలో (శ్రీ) హోతీగారు చెప్పారు. ఒరిస్సా గవర్నమెంటుకు మనకు ఇది తెగని సమస్యగా ఉన్నది. సింగడివద్దనా, గుడారి వద్దనా, అని 3 సంవత్సరములనుంచి విసిగిస్తున్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం చర్య తీసుకొని, దీని విషయమై సెంట్రల్ వాటర్ పవర్ కమిషన్‌వారు జడ్జిమెంట్ ఇచ్చి, రెండు ప్రభుత్వాలు తప్పనిసరిగా దానికి కట్టుబడి ఉండేట్లు చేయాలి. హోతీగారు సమాధానం చెబుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఒరిస్సా ప్రభుత్వములయొక్క అభిప్రాయాలు రాలేదని చెప్పారు. దీని విషయం మన ప్రభుత్వంవారు గట్టిగా ప్రయత్నం చేయాలి.

రాజోలిబండ ప్రాజెక్టుకూడ తొందరగా పూర్తికావడంలేదు. Delay జరుగుతోంది, కడం ప్రాజెక్టు తెగిపోవడంవల్ల ఆలస్యం జరుగుతోంది. పోచం

వాడు మీడియమ్ సైజు ప్రాజెక్టు క్రింద తీసుకోవాలంటున్నారు. అసలు మన రాష్ట్రములోని ఈ ప్రాజెక్టు విషయంలో మొదటినుంచి వాటి హిస్టరీ చదివి analyse చేయాలని మనవి చేస్తున్నాను. ఈ ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో మన targets ఏవిధంగా పెడుతున్నదీ critical గా study చేయాలని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రములోని irrigation potentiliaties ఏవిధంగా వినియోగించుకొంటున్నామో చూస్తే చాల తేడా కనపడుతోంది. మన planning లో serious mistake ఉండుటచేత తీవ్రమైన నష్టము కలుగుతోంది. మన development యొక్క రిపోర్టు చూస్తే latest figures, project - wise గా నాకు దొరకలేదు. 1959-60, 60-61 కి కొన్ని figures సంపాదించాను. P. W. D. వారు ఇచ్చిన figures ను బట్టి ఎంత సాగుచేశారనేది గమనించవచ్చును, ఆంధ్ర ప్రాంతం టార్గెట్ లెక్క చూస్తే P. W. D. క్రింద 6,49,360 ఎకరాలు ఉన్నది. 1960-61 నాటికి పొటెన్షియాలిటీ 5.6 లక్షల ఎకరాలని మంత్రిగారు యిచ్చిన దానిలో ఉన్నది. Target చాల తక్కువగా ఉన్నది, తెలంగాణాలో 4,33,411 ఎకరాలు target అయితే 1959-60 నాటికి 2.15 లక్షల ఎకరాలు మాత్రమే సాధించగలిగారు. Balance 2.1 లక్షలు ఉన్నది. ఇర్రిగేషన్ పొటెన్షియాలిటీ ఎంతవరకు సాధించామో ఈ ప్రాజెక్టులు పూర్తిచేసే వరకు ఎంత నీరు నిలువచేయ గలిగామనే విషయం తెలియజేస్తోంది. Real cultivation కాదు. Planning review చూస్తే తెలుస్తుంది.

మన ప్లాన్ ప్రాజెక్టుల క్రింద 58-59 వ సంవత్సరం నాటికి ఆంధ్ర ప్రాంతంలో 2 లక్షల 71 వేల 463 ఎకరాలు, తెలంగాణా ప్రాంతంలో 2 లక్షల 94 వేల 816 ఎకరాలు సాగులోకి తీసుకురావాలని అంచనా వేసుకొన్నాము. అది మన లక్ష్యము. కాని, ఆంధ్ర ప్రాంతంలో 2 లక్షల 43 వేల 558, తెలంగాణాలో 2 లక్షల 65 వేల 494 ఎకరాలను మాత్రమే మనం మొదటి రెండవ పంచవర్ష ప్రణాళికల కాలంలో పర్ఫుపల్ కల్టివేషన్‌లోకి తేగలిగాము. మన రాష్ట్రములో పొటెన్షియాలిటీ క్రియేట్ చేసినదానిలో సుమారు 2 లక్షల ఎకరాలను మనం సాగుకు ఉపయోగించుకోలేక పోయామని మనవి చేస్తున్నాను. నేను యీ విషయాలను బోర్డ్ ఆఫ్ రెవిన్యూవారు, డెవలప్‌మెంట్ కమిటీవారు ఇచ్చిన లెక్కలనుబట్టి చెబుతున్నాను. బోర్డ్ ఆఫ్ రెవిన్యూవారు ఇచ్చిన లెక్కల ప్రకారం చూస్తే—రెండు లక్షల ఎకరాలను మనం ఇరిగేట్ చేయలేకపోయాము. దానివల్ల సుమారు ఏభలక్షా పదివేల టన్నుల ఆహారధాన్యం ఉత్పత్తి తగ్గింది. సుమారు 30 లక్షల రూపాయలు రెవిన్యూ ప్రభుత్వానికి తగ్గింది. కాబట్టి మన ప్రభుత్వమువారు దీనిని తీవ్రంగా ఆలోచించవలసి ఉన్నది. "ప్రాజెక్టు పూర్తికాగానే మనం అంచనా వేసిన

భూమినంతా సాగులోకి తేవటం వెంటనే ఎట్లా సాధ్యం అవుతుంది? మనం అంచనా వేసిన భూమినంతా సాగులోకి తీసుకురావటానికి కొంత కాలవ్యవధి పడుతుంది"అని మనప్రభుత్వం చేసేవాదన సరయినది కాదని యీనాడు రాజకీయపార్టీలేకాకుండా, ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌వారు కూడ గుర్తించారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కాన్ఫరెన్స్‌లో జి. నరసింగరావునాయుడు గారు ఈ విషయమై స్పష్టంగా చెప్పారు "మనం కేవలం ఇరిగేటెడ్ పొటన్షియాలిటీ క్రియేట్ చేసినంత మాత్రమున కాదు; మన ప్రాజెక్టులయొక్క ప్రయోజనం అదికాదు. ఆ ప్రాజెక్టులు పూర్తి అయిన తరువాత, మనం ఎంత ఇరిగేటెడ్ పొటన్షియాలిటీ క్రియేట్ చేశామో, అంతభూమి పూర్తిగా సాగులోకి తీసుకువచ్చినపుడే, మనం పొందవలసిన పూర్తిఫలితం పొందినట్లు అవుతుంది" అని వారు స్పష్టంగా చెప్పారు. దీని విషయంలో మన ఎస్టిమేట్స్ కమిటీవారు చాలా సూచనలు చేశారు. మనం పూర్తిగా ఇరిగేటెడ్ పొటన్షియాలిటీని ఇరిగేషన్‌లోకి ఎందుకు తీసుకురాలేకపోతున్నామో వివరంగా వివరించారు. బోదులు తయారుచేయకపోవటం, రైతులకు అప్పులు ఇవ్వకపోవటం, ఒక డిపార్ట్‌మెంటుకు ఒక డిపార్ట్‌మెంటుకు మధ్య కో-ఆర్డినేషన్ లేకపోవటం, ప్రాజెక్టు పూర్తిగాకానే మొత్తం భూమినంతా సాగులోకి తీసుకురావటానికి ఖచ్చితమైన ప్లాన్ లేకపోవటం కారణంగానే మనం ఆశించిన, అంచనావేసిన పూర్తి భూమిని సాగులోకి తేలేకపోతున్నామని ఎస్టిమేట్స్ కమిటీవారు సెలవిచ్చారు. మనం రెండుమూడు ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలు చూస్తే యీ విషయం చాలా క్లియర్‌గా కనబడుతుంది. తుంగభద్ర ప్రాజెక్టుకు 54—55 వ సంవత్సరంలో 30 వేల ఎకరాలకు ఇరిగేటెడ్ పోటన్షియాలిటీ క్రియేట్‌చేస్తే, 11.9 పర్సెంట్ మాత్రమే ఎచీవ్‌మెంట్ జరిగిందన్నమాట. 55-56 లో 75 వేల ఎకరాలకు పొటన్షియాలిటీ క్రియేట్‌చేస్తే 21.6 పర్సెంటు భూమి మాత్రమే ఇరిగేషన్‌లోకి తీసుకువచ్చారు. మొత్తం టార్గెట్ ఇరిగేటెడ్ పొటన్షియాలిటీ 1 లక్షా, 48 వేల 720 ఎకరాలని నిర్ణయిస్తే, అంచనావేస్తే—39 వేల 900 ఎకరాలను మాత్రమే సాగులోకి తీసుకురావటం జరిగింది. ఈవిధంగా చూస్తే—1965 వ సంవత్సరం నాటికి మొత్తం ఒక లక్షా 48 వేల ఎకరాలను సాగులోకి తెచ్చేపరిస్థితి ఉన్నదన్నమాట. అంటే 54 లో పూర్తిచేయబడిన ప్రాజెక్టు పూర్తిఫలితం 65 వ సంవత్సరములో పొందటం జరుగుతుందన్నమాట. దీనిని గురించి మంత్రిగారు సీరియస్‌గా ఆలోచించాలని కోరుతున్నాను. కృష్ణాబేరేజ్‌క్రింద లక్ష ఎకరాల ఇరిగేటెడ్ పొటాన్షియాలిటీ క్రియేట్ చేశామన్నారు. కాని, ఇంతవరకు "షట్టర్స్‌లేవు; అందుచేత నీరు స్టోర్ చేయలేకపోతున్నాము" అని చెబుతూవచ్చారు. 60-61వ సంవత్సరములో దానిని పూర్తిచేస్తామంటున్నారు. కాని, దానిక్రింద లక్ష

ఎకరాలను సాగులోకి తీసుకురావటంకోసము కావలసిన డిస్ట్రిబ్యూటరీస్ స్కీమ్సు తీసుకోటానికి మనదగ్గర బడ్జెట్ ప్రొవిజన్ లేదన్నమాట. దానిక్రింద 57-58 లో 11,576 ఎకరాలు, 58-59 లో 12,570 ఎకరాలు సాగుచేస్తామని ఇదివరకు మన P.W.D మంత్రిగారు చెప్పారు. మనం ఇంతడబ్బు ఖర్చుపెట్టి కూడ, ఒక లక్ష ఎకరాల సుక్షేత్రమైన భూమిని సాగులోకి తీసుకురాలేక పోవటం వల్ల మనకు ఎంత నష్టం వస్తున్నదో చూడండి మనం దానికి అవసరమైన డిస్ట్రిబ్యూటరీస్ స్కీమ్సు ఏర్పాటుచేసుకోలేక పోవటం వల్ల, సాగులోకి తీసుకురావటానికి వీలైన భూమిని సాగులోకి తేలేకపోవటము, దానివల్ల ఆహారోత్పత్తికి నష్టం జరగటం, గవర్నమెంటుకు రావలసిన రెవిన్యూకూడ రాకుండా పోవటం జరుగుతోంది. దీనిని మంత్రిగారు గమనించవలసిన అవసరము ఉన్నది. కె. సి. కెనాల్ లో కూడ ఇదే పరిస్థితి ఉన్నది దానిక్రింద 3 లక్షల ఎకరాలు సాగు చేయగలమనుకొన్నారు. కాని, 1959 వ సంవత్సరము నాటికి ఒకలక్షా 15 వేల ఎకరాలు మాత్రమే సాగు అయినవి. 59-60 లో 70 వేల ఎకరాలు సాగులోకి తెస్తామన్నారు 58-59 నాటికే ఆస్కీము పూర్తిఅయినది ఈ విషయాన్ని కూడ మంత్రిగారు సీరియస్ గా గుర్తించవలసి ఉన్నది. మనం ఈ విషయాలను నెగ్లెక్ట్ చేయటంవల్ల, మనప్లాన్ ప్రొవిజన్ లో సాధించిన విజయాలను మనం పూర్తిగా వినియోగించుకోలేకుండా పోతామని చెబుతున్నాను. ఇటువంటి విమర్శ రాకుండా ఉండాలంటే, దానికి కావలసిన ఏర్పాట్లు ఇప్పటినుండే చేయాలని నరసింగరావుగారు మొన్న జరిగిన కాన్ఫరెన్స్ లో చెప్పారు. మనం వాటర్ పొటన్షియాలిటీస్ క్రియేట్ చేసిన తర్వాత, దానిక్రింద పూర్తి భూమిని సాగులోకి తీసుకురావటానికి ఒక ఖచ్చితమైన ప్లాను ఉండాలని చెబుతున్నాను. ఆప్లాను లేకపోతే మనం నష్టపోతామని నేను మనవిచేస్తున్నాను.

ఐరన్ అండ్ స్టీల్ కొరతవల్ల మనరాష్ట్రములో మూడు నాలుగు ప్రాజెక్టుల నిర్మాణము ఆగిపోయింది. ఖైరవానితిప్ప, రావులపాడు ప్రాజెక్టు పని ఆగిపోయింది. ఒక సంవత్సరము కృష్ణాబేరేజ్ నిర్మాణము ఆగిపోయింది. దానివల్ల మనకు ఎంత నష్టమైనదో మనం కేంద్రప్రభుత్వం వారికి చెప్పవలసిన అవసరం ఉన్నది. ఆయకట్టు డెవలప్ కావటానికి పెద్దపెద్ద హోల్డింగ్స్ చాలా ప్రతిబంధకంగా ఉన్నవని తుంగభద్ర ప్రాజెక్టు కమిటీవారు చెప్పారు. 600, 800, 1000 ఎకరాల హోల్డింగ్స్ ఉండటంవలన ఆ భూమినంతా వెంటనే ఆయకట్టులోకి తీసుకురావటానికి కష్టం అవుతున్నది, పెద్ద హోల్డింగ్స్ ఆయకట్టు అభివృద్ధికి చాలా ప్రతిబంధకంగా ఉన్నవి-అని తుంగభద్రబోర్డువారు వ్రాశారు. పెద్దపెద్ద హోల్డింగ్స్ జాతీయ అభివృద్ధికి ప్రతిబంధకంగా ఉంటాయనే విషయాన్ని మంత్రిగారు గమనించాలని కోరుతున్నాను. "మనము పూర్తిచేసిన ప్రాజెక్టులు ఎలా నడుస్తున్నవి ? అవి వర్కింగ్ కండిషన్ లో ఉన్నవా ? లేదా?

మనం అనుకొన్న ఫలితాలు ఆ ప్రాజెక్టుద్వారా సాధించబడినవా లేదా ?"— అన్న విషయాలన్నీ పరిశీలించి, అవసరమైన చర్య మన ఇంజనీరింగ్ డిపార్టు మెంటువారు చేయవలసిఉన్నది. ఉదాహరణకు ఒక విషయము చెబుతాను ప్రభుత్వం ఆరులక్షల రూపాయలు ఖర్చుపెట్టి హాపీపురం ప్రాజెక్టు ద్వారా దానిని నిర్మించి నాలుగు సంవత్సరాలైనప్పటికీ ఒక సంవత్సరంకూడ దానిక్రింద సరిగా పంట పండలేదు. కాని అక్కడ బెటర్ మెంట్ టాక్సుతోసహా, నాలుగైదురకాల టాక్సులు వసూలుచేస్తున్నారు. కందుకూరు తాలూకా తూలేరు సప్లయి ఛానల్‌లో నీరు రావటంలేదు. మనం ఒక ప్రాజెక్టు కట్టిన తర్వాత, అది సక్రమంగా వినియోగంలోకి వచ్చిందా లేదా అన్నది మన ఇంజనీరింగ్ డిపార్ట్ మెంటువారు సీరియస్‌గా చెకింగ్ చేయవలసిన అవసరము ఉన్నదని మనవిచేస్తున్నాను.

మెకానికల్ ఎక్విప్ మెంటు అన్నదికూడ చాలా ముఖ్యమైనది. దీనిని గురించి ఎస్టిమేట్స్ కమిటీవారు కూడ వ్రాశారు ఒక ప్రాజెక్టుకు కావలసిన మెషినరీ తెప్పించటము, దానిని ఆపరేటు చేసే సమర్థులు లేకపోవటము, అవి ఆర్డర్‌లో లేకుండా పోవటం, దానివల్ల ప్రభుత్వానికి ఎంతో నష్టము జరగటం జరుగుతోంది. కాబట్టి ప్రభుత్వం రాష్ట్రిమొత్తానికి ఒక మెకానికల్ సెంటర్‌ను ఏర్పాటుచేసి, దానిద్వారా అవసరమైన ప్రాజెక్టులకు కావలసిన మెషినరీ డైవర్టుచేసి, ఆ మెషీనరీని సంక్రమంగా ఉపయోగించేటట్లు చూడవలసి ఉన్నదని ఎక్స్పైజు కమిటీవారు వ్రాశారు. ఆ సెంటర్ ప్రభుత్వంయొక్క కంట్రోల్‌లో ఉండాలన్నారు. దానిని గురించి ప్రభుత్వవారు ఎంతవరకు ఆలోచించారో తెలియదు. ఆవిధంగా కో - ఆర్డినేషన్ సాధించుట కొరకు ఒక సెంటర్ లేకపోవటంవల్ల మనం నష్టపడుతున్నాము. ఉదాహరణకు ఒక విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తాను. నాగార్జునసాగర్‌లో ఒక లక్షా 50 వేల రు.లు ఖర్చుపెట్టి ఒక వేన్‌మిషిన్ తెప్పించారు. దానిని 1959 మేన తెప్పించారు. కాని, యీనాటికీ దానిని వాడటంలేదు. అందుకు కారణం—పర్సనల్ తక్కువగా ఉండటమే. చిన్నచిన్న ఇంజనీర్స్ పెద్దపెద్ద మెషనరీని వినియోగించటం సాధ్యమయ్యే విషయంకాదు. కాబట్టి ఒక మెకానికల్ సెంటర్ అన్నది లేకపోతే చిన్నచిన్న ఇంజనీర్స్ ఏ ప్రాజెక్టుకు ఆ ప్రాజెక్టులో పెద్ద పెద్ద మెషినరీని వినియోగించటం సాధ్యమయ్యే విషయం కాదని మనవి చేస్తున్నాను. స్పేర్ పార్ట్సు లేక, మన మెషినరీ పనికిరాకుండా పోతోంది. ఇరిగేషన్, ఎగ్రికల్చర్ డిపార్టుమెంట్స్‌లో ఉన్న మెషినరీకి కావలసిన స్పేర్ పార్ట్సు మనం తయారుచేసుకొనే ఏర్పాట్లు జరగటంలేదు. స్పేర్ పార్ట్సు లేకుండా పోయిన మెషినరీయొక్క అసలు పార్ట్సుకూడ అమ్ముకొనే పరిస్థితి చాలాచోట్ల ఉన్నదని మనవిచేస్తున్నాను. కాబట్టి దానిని చర్య చేయవలసి

యున్నది. ఏవైనా పార్ట్సు చెడిపోయినపుడు, వాటిని చీఫ్ ఇంజనీరుకు చూపించి "యీ విధంగా చెడిపోయింది. దీనిని డిస్‌మాండు చేయవలెను; లేదా వేలం వేయవలెను;" అని చెప్పి, ఆ చీఫ్ ఇంజనీర్ అనుమతితో ఏదో ఒకటి చేయవలెను. అంతేగాని, ఈ పద్ధతి ఏమీ లేకుండా చాలా విలువైన ఫారెన్ ఎక్స్‌చేంజ్‌తో కొనిన మెషినరీపార్ట్సు పాడైపోయాయని ఊరికే చెప్పటం సక్రమమైన పద్ధతికాదు. మన ఇంజనీరింగ్ డిపార్టుమెంటువారు దీని విషయంలో చాలా స్ట్రిక్టుగా కంట్రోలు చేసేటట్లు ప్రభుత్వంవారు చూడాలని కోరుతున్నాను.

తరువాత—కామన్‌సెన్స్ పాయింట్‌కు, ఇంజనీరింగ్ పాయింట్స్‌కు కొంత వైరుధ్యం కనుపిస్తున్నది. ఇది చీఫ్ ఇంజనీరుగారు గుర్తించారు. ఇంజనీరింగ్ ఎప్లయిడ్ సైన్సు మనం ఉపయోగించేటప్పుడు చాలా లిమిటేషన్సు ఉంటాయనే విషయం మనం గుర్తించాలి. ఇంజనీరింగ్ ఎప్లయిడ్ సైన్సు అన్న పేరుతో కామన్‌సెన్సుకు విరుద్ధంగా తీర్పులు ఇవ్వకూడదు. కామన్‌సెన్సుకు విరుద్ధంగా తీర్పులు ఇస్తే, సామాన్య మానవుడు అసలు సైన్సు ఎడలనే నమ్మకాన్ని కోల్పోతాడు. ఉదాహరణకు ఒక సంగతి చెబుతాను. కె. సి. కెనాల్ యొక్క రిపోర్టులో "సైంటిఫిక్‌గా ఏమీ లోపాలు జరగలేదని" వ్రాశారు. కాని అక్కడ కొన్ని లారీస్ సిమెంట్ పోవటం ఒక సామాన్య మానవుడు కళ్ళారా చూశాడు అనుకోండి. సైంటిఫిక్‌గా అంతా సక్రమంగా ఉన్నదని మన ఇంజనీర్స్ చెబితే అసలు సైన్సు ఎడలనే మానవులు విశ్వాసాన్ని కోల్పోతారు. అందువల్ల టెక్నికల్ పాయింటుతోపాటు, ఇంజనీరింగ్ పాయింట్‌తోపాటు, కామన్‌సెన్స్ పాయింట్‌కూడ ఒకటి ఉన్నది. అంతేకాకుండా టెక్నికల్ పాయింట్స్ గురించి, ఇంజనీరింగ్ సిస్టమ్స్ గురించి కొంత సామాన్య ప్రజలకు నేర్పవలసిన అవసరం ఉన్నది. కడం డామ్ విషయం గురించి, నాగావళి గురించి, లేటెస్టు ఎస్టిమేట్స్ కమిటీ రిపోర్టు 4, 8, 9, 14 పేజీలలో చాలా టెక్నికల్ పాయింట్స్‌మీద వ్రాయటం జరిగింది. అంతా మనకు తెలుసునులే-అని టెక్నికల్‌గా ఇన్‌వెస్టిగేషన్ జరపకుండా పనులుచేస్తే మనకు చాలా నష్టం కలిగే అవకాశాలు ఉన్నవి. ఈ విషయాలను మన ఇంజనీరింగ్ డిపార్టుమెంట్‌వారు చాలా శ్రద్ధతో గమనించాలని కోరుతున్నాను.

ఈ రోజు మన రాష్ట్రములోనున్న ఇంజనీర్లు ఎంతో ఉత్సాహవంతులు. ఎంతో చక్కగా పనిచేస్తున్నారనే దానిలో అనుమానంలేదు. ఇవాళ ఎక్కడయినా ప్రాజెక్టులో తప్పు జరిగిందని తీవ్రంగా విమర్శించామంటే మేము యింజనీరింగ్ staff యొక్క ప్రతిభను గాని, దేశపునర్నిర్మాణ కార్యములో వారి ప్రాముఖ్యతను తక్కువ చేయడంలేదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు చక్కగా కడుతున్నారు. అందులో షుమారు 50 లక్షల రూపాయిలవరకు

మిగిలేట్లుగా చేస్తున్నారు. శ్రీ నరసింగరావుగారు మంత్రిగా నున్నప్పుడు వారికి **rewards** ఇస్తామని చెప్పారు. కాని వారికి యింతవరకు ఇచ్చినట్లుగా తెలియరాలేదు. ఎవరైనాసరే, గొప్పగా పనిచేసినప్పుడు, చిన్నవాడైనాసరే వారిని వెలుగులోకి తీసుకురావాలి. అప్పుడే రెండవ వారితోకూడ చక్కగా పనిచేయవలయుననెడి పట్టుదల వస్తుంది. **Corruption** విషయంలో కూడ వారు జాగ్రత్తగా ఉండడానికి అవకాశం ఏర్పడుతుందని మనవి చేస్తున్నాను. అందువల్ల ఇంజనీర్సును తప్పక సత్కరించాలని మనవిజేస్తున్నాను. నాగార్జున ప్రాజెక్టుపని చాలా చక్కగా జరుగుతున్నది. లోపాలు ఉంటాయి, ఎక్కడయినాసరే. వాటినిగురించి నేనిప్పుడు మాట్లాడడం లేదు. నాగిరెడ్డిగారు ఆ విషయాలు చెబుతారు. వాటినికూడా మనం జాగ్రత్తగా ఆలోచించాలి. ఎల్లప్పుడు మనం విషయాలను అన్ని వైపులనుండి అర్థం చేసుకొనడానికి ప్రయత్నిస్తు ఉండాలి. **We should be very critical and at the same time we should be much appreciative** ఆ విధంగా ఉండాలి. ఇంజనీర్స్ యొక్క **promotions** విషయంలో ఎంతో శ్రద్ధగా ఉండాలి. ఈ మధ్య నేను నరసింగరావుగారి రిపోర్టు చదవడం తటస్థించింది. **I. A. S** కు వారికి వుండే **difference** ను యింజనీరింగ్ సెక్షన్ చాలా సీరియస్‌గా **feel** అవుతున్నది. ఆ విషయంలో సమన్వయం చేయవలసిన అవసరం ఎంతయినా వున్నది. తరువాత, ఈరోజున జరుగుతున్న **development activities** కు సంబంధించి **administration** లో రావలసిన మార్పులను గూర్చి ఆలోచించాలి. దీనిని గూడ తక్కువ అంచనా వేయడానికి వీలు లేదని మనవిజేస్తున్నాను.

తుంగభద్రా ప్రాజెక్టు విషయములో మైసూరుకు, మనకు, అనంతపురం, చిత్తూరు జిల్లాల బోర్డరుకు సంబంధించిన ప్రాజెక్టు విషయంలో మద్రాసు ప్రభుత్వానికి, మైసూరు ప్రభుత్వానికి ఒక అగ్రిమెంటు జరిగింది. అయితే ఏదయినా ప్రాజెక్టు రిపేరు జరుగవలయునన్న మద్రాసుకు మైసూరుకువున్న అగ్రిమెంటుకు విరుద్ధముగ చాలాచోట్ల దానిని వుల్లంఘిస్తున్నట్లుగా తెలుస్తున్నది. ఆ విషయాన్ని ఒక సామరస్య పద్ధతిలో పరిష్కరించడానికి ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

తుంగభద్రా ప్రాజెక్టు బోర్డును మనం కార్పోరేషన్‌గా చేసుకుందామంటున్నాము. అయితే దానిపై మన **control** సన్నిహితత్వం చాలా తక్కువగా వుంటున్నవి. దానిని కార్పోరేషన్ చేసేప్పుడుగాని, లేక మన **administration** క్రిందకు దానిని తీసుకునేప్పుడు మొత్తం దానియొక్క **ground value, account value** వగయిరాలన్నీ జాగ్రత్తగా వున్నవీ, లేనిదీ చూడాలి.

ప్రాపర్టీస్ జాగ్రత్తగా, సక్రమంగా వినియోగింపబడుతున్నదీ, లేనిదీ చూసి ప్రభుత్వంవారు తీసుకోవాలని నేను గట్టిగా మనవి జేస్తున్నాను.

కొన్ని ప్రాజెక్ట్సు గురించి శ్రీ సుందరయ్యగారు చెప్పారు. అనుకున్న వాటిని తీసుకోకపోవడం, అనుకోనివి రావడం జరుగుతూవుంటుంది. కొన్ని technical difficulties అర్థం చేసుకోగలం, కాని అన్నింటిని మేము అర్థం చేసుకోలేకపోతున్నాము. ఎందుకీ విధంగా జరుగుతున్నదో ప్రభుత్వం ఆలోచించాలి. ఒరిజినల్ ఎస్టిమేషన్‌కు రివైజ్డు ఎస్టిమేషన్‌కు పెద్ద వ్యత్యాసం లేకుండా జాగ్రత్తపడాలి. మునుపు ఆర్థికశాఖామంత్రి గారు యిటువంటివి రాకుండా చూస్తామని చెప్పారు. నేనిప్పుడు వివరాలలోనికి పోదలచుకోలేదు. ఉదాహరకు మొదట 10 వేలు sanction చేసిన కాళహస్తి ప్రాజెక్టుకు రివైజ్డు ఎస్టిమేషన్‌లో 5, 6 లక్షలు వేశారు. ఈ విధంగా వేయడం, పనిచేయడం తప్పు అని నేను అనడములేదు. డ్రై ఏరియా నుండి వచ్చిన మాబోటివారికి కొత్త ప్రాజెక్టులు యింకావస్తే బాగుండును అనుకుంటాము. అలాగే వున్నవి పాడుగాకుండా వుండాలని కూడా అనుకుంటాము. ఇప్పుడు గోదావరి విషయము మంత్రిగారు చెప్పారు. కృష్ణకుకొంత help చేశారు. అలాగే పెన్నారు ప్రాజెక్టు విషయంలో ఒక స్కీము తయారుజేసి, షట్టర్సు కట్టాలి. 3, 4 సార్లు చెరువు నిండితేనేగాని డెల్టా భూమికి పోవడంలేదనే విషయం యింజనీరింగ్ శాఖ వారు గుర్తించారు. దానికి సంబంధించి రిమోడలింగ్ స్కీము యిక్కడకు వచ్చి సంవత్సరం ఆరుమాసాలపైన అయింది. దానిని గురించి శ్రద్ధ వహించాలని మనవి చేస్తున్నాను.

కావలి, కనుపూరు విషయంలో యీ రోజున మా జిల్లాలో కొంత ఆందోళన వున్నదని మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. కనుపూరు కాల్వను తీసుకోవడం సంతోషమే. దానిని support చేస్తున్నాం. కాని కావలిని వదలివేయడం వలన ప్రజలలో ఒక విధమయిన అపార్థం వస్తున్నదని, దానిని గమనించమని మంత్రిగారిని కోరుతున్నాను, అందువలన రెంటిని తీసుకుని, అవసరమైతే preliminary work కొరకు 5, 6 లక్షలు సర్ది చేయవలసిందని, ఆ రెంటిని తీసుకోవడంద్వారా అక్కడి ప్రజలలో ఉత్సాహం వస్తుందని మనవి జేస్తున్నాను.

అధ్యక్షా, ఈ ఇర్రిగేషన్ పద్దులో చాలావిషయములు చెప్పవలసినవి వున్నప్పటికీ, రెండుమూడు ముఖ్యమైనవి మాత్రం ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తాను. మొదట-నాగార్జునసాగర్‌ను national sector లోకి తీసుకురావాలి. అయితే దానిపై control మాత్రం రాష్ట్ర ప్రభుత్వానికే వుండాలి. ఎందు

కంటే ప్రతివారు **control** చేయడమనేది సాధ్యమయ్యేదికాదు. దీని విషయములో ప్రభుత్వం గట్టిగాఆలోచించాలి.

రెండవది-**development of ayacut** విషయంలో, మనం **maximum benefit** తీసుకోవడానికి సీరియస్‌గా ప్రయత్నించాలి. అందులో తప్పక విజయం చేకూరుతుందని మనవి చేస్తున్నాను. ఇది చిన్న విషయంకాదు. ఒక ప్లానుప్రకారం చిన్న ప్రాజెక్టులను ఏర్పాటు చేసుకుంటూపోతే యిది తక్కువ వ్యవధిలోనే సాధ్యమవుతుంది.

ముఖ్యమైన ప్రాజెక్టుల విషయములో ప్రజానీకము యొక్క సహకారము తీసుకుని ఆయకట్టు **potentiality** ని పెంచుకుంటూ కార్యక్రమం సద్వినియోగం చేయాలి. **Localisation** విషయంలోను, చిన్నకాల్వల విషయంలోకూడ మంత్రిగారు తగుశ్రద్ధ తీసుకుంటారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

***శ్రీ యం. ఆర్. అప్పారావు (నూజవీడు):** అధ్యక్షా, మంత్రిగారు అన్ని వివరాలతోను సక్రమముగా నున్నవారి వుపన్యాసమును మాకు అందజేశారు. అందుకు వారిని అభినందిస్తున్నాను. వారి వుపన్యాసములో ఒకకోటి, 40 లక్షల ఎకరాలు వచ్చే 40 సంవత్సరాలలో సాగు కావడానికి ఒక పథకం తయారు చేసినట్లుగా చెప్పారు. ఆపథకం జయప్రదంకావడానికి, వారు చెప్పినట్లుగా ప్రజాసహాకారం ఎక్కువగా కావలసివుంది. అయితే ప్రజలు దానికి నేడు ఎంతో వుత్సాహంగా వున్నారనే చెప్పాలి. 5, 6 సంవత్సరాలక్రిందట బుడమేరు పధకాన్ని ప్రభుత్వం చేపట్టడానికి తయారయితే ప్రజలు కూడా కొంత సహాయపడతామని, అందుకు సిద్ధంగా వున్నామని అక్కడ తెలియజేశారు. కాని అది అమలు జరగలేదు. ఈరోజున ఆబుడమేరు స్కీమునే **experimental** గా తీసుకుని చేయవలసిందిగా నేను వారికి సలహానుయిస్తున్నాను.

అదేవిధంగా డెల్టా ప్రాంతంలో, డ్రయినేజి ఒక పెద్ద **problem** గా నున్నది. దీనివలన చాలా నష్టం కలుగుతున్నది. అక్కడ ఒకసంవత్సరం నష్టం వచ్చే మొత్తంచూస్తే అసలు ప్రాజెక్టు రిపేరు చేయడానికి వీలవుతుంది. ఎకరానికి ఒకరూపాయి అనిగాని, రెండు రూపాయలు అనిగాని ప్రత్యేక శిస్తు వేసినట్లయితే కృష్ణా గోదావరి జిల్లాలలో 50 లక్షలవరకు పోగు అవడానికి వీలవుతుంది అనుకుంటాను. ఆవిధంగా యివ్వడానికి వారు సుముఖంగా వున్నారు. మంత్రిగారు ఈ రెండుజిల్లాలకు సంబంధించి ఒక **conference** జరిపి మురుగునీటి పారుదల నివారణకొరకు ఒక ప్రత్యేకశిస్తును వేయడానికి వీలవు

తుందేమో **experimental** గా వేసినట్లయితే యీ పథకం జయప్రదమవుతుందనే గట్టినమ్మకం నాకు వున్నది.

భారతదేశంలోని కార్యక్రమాలలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కార్యక్రమం చాల పెద్దది. నాగార్జునసాగర్ దగ్గర ఎంత మహత్తరమైన కృషి జరుగుతున్నదో అక్కడకు వెళ్ళి చూచినవారికిగాని తెలియదు. ఈ ప్రాజెక్టు ప్రపంచంలోని అన్ని ప్రాజెక్టులకంటె పెద్దది. అంతేగాక, కాలవలుకూడ చాల పెద్దవి. కుడికాలువ భారతదేశంలోకల్లా పెద్దదని చెప్పటం మనం వింటున్నాము. ఈ ప్రాజెక్టుద్వారా, నీటిసప్లయి లేని నల్లగొండజిల్లాకు కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలలోని నీరు తక్కువగావుండే భాగాలకు నీటిసప్లయి పెంచాలని కోరుతున్నాము. ఆ కోరికను ప్రభుత్వంకూడ బలపరుస్తోంది. మంత్రిగారు ఎడమ కాలవను ఎర్రకాలవవరకు పొడిగిస్తామని చెప్పడం మనందరకూ చాల సంతోష కరమైన విషయం. అందుకు మా ప్రజలందరి తరఫున వారి నభినందిస్తున్నాను. ఈ పని తొందరలో కావలసియున్నది. భారతప్రభుత్వంవారు మూసీనదివరకు పొడిగించడానికి ఒప్పుకొన్నట్లు నాగార్జునసాగర్ వరకు ఎర్రకాలవను పొడిగించడానికి వీలులేదని చెప్పినట్లు తెలుస్తోంది. కాని మన ప్రభుత్వంవారు తగు ఏర్పాటు చేయాలి. దానిని సర్వే చేయించవలసిన అవసరం ఉన్నది. కాబట్టి ఒక సర్వే ఆఫీసు పెట్టి, ఏప్రిల్, మే నెలలలో సర్వేపని పూర్తిచేయించాలి. అట్లాచేస్తే శాంక్షను అవ్వడంతోటే యీ భూములను సాగులోనికి తేవడానికి వీలుగా ఉంటుంది. వరదనివారణస్కీము ఉన్నది. తమ్మిలేరు స్కీముకి కోటి రూపాయలు శాంక్షను అయినది. మన ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి పంపించారు. రెండు సంవత్సరాలనుంచీ కేంద్రంలోనే ఉంటున్నట్లు వింటున్నాము. ఎన్ని ప్రయత్నాలు చేసినా బయటకు రావడంలేదు. ఆ స్కీము నమలుచేసినట్లయితే, కొల్లేరువరద తగ్గడమే కాకుండా మెరకప్రాంతాలుకూడ సాగవడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి సెంట్రల్ గవర్నమెంటునుంచి వెంటనే బయటకు తెప్పించి అమలు చేయవలసి వుంటుంది.

బుడమేరు వరద నివారణనిమిత్తం ఇదివరకే స్కీము వేశారు. **Drain** కృష్ణానదిలోకి పోవడానికి కట్టలుకట్టి ఏర్పాటుచేశారు. రిజర్వాయరుకూడ కట్టే ఉద్దేశంలో ఉన్నామని చెబుతున్నారు. తొందరలో అమలు చేసినట్లయితే బాగుంటుంది. అవసరమైతే 2, 3 కోట్ల రూపాయల **loan float** చేయించి, యీ కార్యక్రమాలు చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. మంత్రిగారి ఉపన్యాసములో కృష్ణాబారేజికి 57 తలుపులు అయినాయనీ, మిగతావి యీ సీజనులో అవుతాయనీ చెప్పివున్నారు. ఈ సీజనులోనైన తలుపులు పూర్తి చేయిస్తే వచ్చే జులైనుంచి ఎక్కువ ఎకరాలకు సాగుచేయడానికి అవకాశం

ఉంటుంది. ఈ పని పూర్తి చేయడానికి బడ్జటులో 10 లక్షల రూపాయలు provide చేశారు. వెంటనే పూర్తిచేయించాలని కోరుతున్నాను. మెరక ప్రాంతాలలో చెరువులు ఉన్నవి. కృష్ణాజిల్లాలో నందిగామ, నూజివీడు, తిరువూరు, నందిగామ మున్నగు గ్రామాలలోని చెరువులు బాగుచేస్తూనే ఉన్నారు కాని ప్రతి చెరువుకు overflow sluices లేకపోవడంవల్ల వర్షాలు కురిసినప్పుడు తెగిపోవడం జరుగుతున్నది. ప్రతి చెరువుకు కూడ ఎక్కువనీరు వచ్చినప్పుడు వెళ్ళిపోవడానికి వీలుగా sluices, తూములు కట్టవలసియున్నది. మెరక ప్రాంతాలలో చెరువులను కట్టించడానికి ఒక సమగ్రమైన పథకం వేసి, మరమ్మతులు చేయించడానికి వెంటనే ఏర్పాట్లు చేయించవలసినదని కోరుతున్నాను. పూర్వం గ్రామంలోని ప్రతి చెరువుకు watchers ఉంటూండేవారు ఇప్పుడు watchers లేకపోవడం చేత ఎవరి ఇష్టమొచ్చినట్లు వారు నీరు పెట్టుకోవడంవలన బీదవారికి నీరు అందకపోవడం జరుగుతోంది. ఒక చెరువుక్రింద 200 ఎకరాలకంటె ఎక్కువ సాగు అవుతూంటే అక్కడ ఒక watcher ఉండాలి; చిన్నచిన్న చెరువుల విషయములో కూడ ఒకమనిషిని వేసి water supply ని regulate చేయించాలని కోరుతున్నాను. ఈ విషయమై నేను ఒకటి, రెండుసార్లు పిటీషనులుకూడ ఇచ్చివున్నాను. కాని action తీసుకోవడము జరగలేదు. ఈ పద్ధతికూడ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

పంచాయతీ సమితులకు minor irrigation sources ఇచ్చిఉన్నారు. ప్రభుత్వంవారుమళ్ళాతీసుకున్నారు. దీనికికారణం తెలియదు. సమితిస్థాయిలోనే అటువంటి కార్యక్రమాలు జరిగినట్లయితే, వారి అవసరాలు వారికి తెలుస్తాయి కనుక, చాల బాగుంటుంది. నేను ఎక్కువగా చెప్పవలసిన అవసరంలేదు. ఇంజనీరులు చాల అభివృద్ధికరమైన ప్రాజెక్టు పనులలో పాల్గొని పెద్దపెద్ద స్కీములను జయప్రదంగా అమలుచేస్తున్నందుకు వారినభినందిస్తూ నేను విరమిస్తున్నాను.

*శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి (పాలకొల్లు - జనరల్): అధ్యక్షా, ఇరిగేషను మంత్రిగారు తెచ్చిన డిమాండును నేను బలపరుస్తూ, నాకు తోచిన అభిప్రాయాలను చెబుతున్నాను. కేంద్రప్రభుత్వం కొన్నికోట్లరూపాయల వరకు ఖర్చుచేసి ఆహారపదార్థములను దిగుమతి చేస్తున్నది. ఆంధ్రప్రదేశంలో నీరు పుష్కలంగా ఉన్నది. ఆ నీటిని ఉపయోగపరచుకొనే బాధ్యత మన ప్రభుత్వం మీద, కేంద్రప్రభుత్వంమీద కూడ ఉన్నది. ఇతర నదులకంటె గోదావరి నది చాల గొప్పది. కాని అందులోని నీటిలో చాలభాగం waste అయిపోతున్నది. నీటిని waste కానీయకుండా dams కట్టవలసియున్నది. Dams కట్టమని మేము కోరుతున్నాము. వాటికోసం వందలాది కోట్లరూపాయిలను ఖర్చు చేయవలసిన అవసరం లేదు. ఎక్కువడబ్బు కావాలంటే కొంత కేంద్రప్రభుత్వం

ఇవ్వాలి. కొంత రాష్ట్రప్రభుత్వం ఇవ్వాలి; కొంత ప్రజలిచ్చుకోవాలి. ఇది చాల కష్టం. కాని చిన్నచిన్న పనులలో సహాయం చేయడానికి ప్రజలు సిద్ధంగానే ఉన్నారు. ఇదివరకు ఇరిగేషను శాఖకు ఉన్న మంత్రిగారు ఇట్టి చిన్నపనులు చేయిస్తామని వాగ్దానం చేశారు; కాని ఇంతవరకు ఆ పనులు జరుగలేదు. మరి, ఎందువల్ల జరగలేదో మంత్రిగారు ఇచ్చే జవాబులో చెప్పాలని కోరుతున్నాను. రామపాదసాగర్ ప్రాజెక్టు కావాలని మేము కోరినాము. ఇది నిర్మించినట్లయితే తూర్పు, పశ్చిమ గోదావరిజిల్లాలకేగాక, వైజాగ్ జిల్లాకు, అటు మద్రాసుకుకూడ నీరు అందడానికి అవకాశం ఉంటుంది. ఎన్నో లక్షల ఎకరాల భూమి సాగులోనికి వస్తుంది. కొన్ని కోట్లటన్నుల ఆహారపదార్థములు ఉత్పత్తి కావడానికి అవకాశం ఉన్న రామపాదసాగర్ ప్రాజెక్టును ప్రభుత్వం ఆపు చేసినది. ఈనాడు పోచంపాడు ప్రాజెక్టు కడుతున్నారంటే, దానిని ఎత్తు చేయాలంటే బొంబాయి ప్రభుత్వంతో అగ్రిమెంటు కుదరలేదు అంటారు. కుదిరినతరువాత ఆలోచిస్తామంటున్నారు. అసలు foundation వేసుకుంటే తప్ప ఎత్తుచేయడానికి అవకాశం లేదు. ఎత్తుచేస్తేనేగాని తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలకు నీరు రావడానికి అవకాశం లేదు.

ఇచ్చంపల్లి ప్రాజెక్టు కట్టినట్లయితే తూర్పు, పడమటి గోదావరి జిల్లాలకు మంచి ఉపయోగం కలుగుతుంది. అది కట్టాలని కోరుతున్నాము గోదావరి ఆనకట్ట షట్టరులు హెచ్చు చేయాలని కోరినాము. ప్రభుత్వంవారు అంగీకరించారు. శ్రీ నరసింగరావుగారు మా జిల్లాకు వచ్చినారు; తూర్పు గోదావరి జిల్లాకు వెళ్ళారు. రామపాదసాగర్ ప్రాజెక్టు రావడానికి వీలు లేదన్నారు. పోచంపాడు ప్రాజెక్టు రావడం కష్టం అన్నారు. కాని, shutters వేయిస్తామన్నారు. Shutters కు సంబంధించి కొంత డబ్బు ఋణంగా గాని, contribution గా గాని ప్రజలను ఇవ్వమన్నారు. ఋణంగా ఇస్తాము, దానిమీద వచ్చే ఆదాయంవల్ల తీర్చుకోవచ్చును అంటే దానికి వా రంగీకరించారు. కాని, ఇంతవరకు ఆ పని చేయలేదు. చేయకపోవడమే కాకుండ, దీనికి సంబంధంలేని డిపార్టుమెంటువారు 'ఇది కష్టసాధ్యం' అని, 'దీనివల్ల లాభంలేదు' అని వ్రాసినట్లు తెలుస్తోంది. అట్లా వ్రాయడానికి కారణ మేమిటి? అసలు అట్లా వ్రాయడానికి ఎవరికి అధికారం ఉన్నది? ఇంజనీరింగ్ డిపార్టుమెంటుకు ఉన్నదా; ఇతరులకున్నదా? దీనిని పరిశీలించి మంత్రిగారు జవాబు చెప్పాలని కోరుతున్నాను. 3, 4 కోట్లరూపాయల ఖర్చుతో యీ పని అయిపోతుంది. ఈ పని అయితే, మా రెండు జిల్లాలలోనూ సుమారు 10 లక్షల ఎకరాలభూమి రెండుపంటల కాలాలలోను సాగయ్యే అవకాశం ఉన్నది. కాని, మనం అటువంటి అవకాశాన్ని పోగొట్టుకుంటున్నాము. ప్రభుత్వానికి ఋణరూపములో

5 కోట్లరూపాయలు ఇస్తామంటున్నారు తరువాత ఆ రుణాన్ని ఇస్తుకోమని చెబుతున్నాము. రుణం ఇచ్చి డబ్బు పెట్టుబడిమేసి పెట్టుకుంటామంటే కూడ ఎందువల్ల ఇంత ఆలస్యము జరుగుతున్నదో తెలియడంలేదు. ఎందుకు delay అయినదో మంత్రిగారు కారణాలు చెప్పాలని మీ సమక్షములో కోరుతున్నాను

శబరి నదిపై ఒక డాము కట్టించాలని కోరినాము. ఈ కార్యక్రమం కొద్ది మొత్తం ఖర్చుతో ఎత్తిపోతుంది. హెచ్చు డబ్బు అక్కరలేదు. 10 కోట్ల రూపాయల లోపుతోనే యీపని పూర్తవుతోంది. శబరికి డాము కట్టినట్లయితే రెండు గోదావరి జిల్లాలకు పూర్తి ప్రయోజనం కలుగుతుంది. రెండు జిల్లాల లోను ఒక్క అంగుళంకూడ ఖాళీలేకుండా భూమి సాగవుతుంది. ఎక్కువ ఆహార పదార్థాలను పండించి, మేము తినడమేకాక, ఇతరులకు supply చేస్తాము. ఇండియాలోని అన్ని ప్రాంతాలలోని ప్రజలకు సరఫరా చేయ గలుగుతాము. కనుక, యీ కార్యక్రమాన్ని వెంటనే take-up చెయాలని కోరుతున్నాను.

మురుగు కాల్వల విషయం ఉన్నది. Composite Madras State లో ఉన్నప్పుడు మురుగు కాల్వలను బాగుచేశారు. సరిగా చేయకపోవడంవల్ల అవి మళ్ళా పూడిపోయాయి. తగిన శ్రద్ధ వహించి వాటిని వెంటనే బాగు చేయించడం చాల అవసరం. కొత్తగా ఇల్లు కట్టేకంటే ఉన్న ఇల్లు పడిపోకుండ చూచుకోవడం చాల అవసరం. మురుగు సైటకుపోతే నష్టంలేకుండా పంటలు బాగా పండుతాయి. స్వల్ప మొత్తాల ఖర్చుతో ఇట్టి పనులు చేయవచ్చు. కొన్ని లక్షల ఖర్చుతో అయిపోయే పనులు యివి. వెంటనే మురుగుకాలవలను బాగుచేయించాలి; shutters కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఇప్పుడు second crop విషయంలో ప్రతి సంవత్సరం తగాదాలు వస్తున్నాయి. Time లో చాలినంత నీరు ఇవ్వలేక పోవడంవల్ల ప్రతి సంవత్సరం కొన్నివేల ఎకరాలకి రెండవ పంటకు permission ఇస్తున్నారు. Localization scheme ఉన్నట్లయితే తగవులు లేకుండా ఉంటాయనే అభిప్రాయంతో అనేకసంవత్సరాలనుంచి localization కావాలని కోరుతూంటే ఈ సంవత్సరం ఆ స్కీము అమలులోనికి వచ్చింది. కాని, మేము న్యాయం జరుగుతుందికదా అనుకుంటే అన్యాయం జరిగిందని మీ సమక్షంలో సభవారికి మనవిచేస్తున్నాను. ఈ స్కీమువల్ల మా నర్సాపురం తాలూకాకు చాల అన్యాయం జరిగింది. నర్సాపురం కాలవ చాల పెద్దది. దాని క్రింద లక్షల కొలది ఎకరాల భూమి సాగు అవుతున్నది. మా జిల్లాలో 5 లక్షల ఎకరాల భూమి 6,7 కాల్వలద్వారా సాగవుతూవుంటే ఒక్క నర్సా పురం కాల్వవల్ల లక్ష ఎకరాల భూమి సాగవుతోంది. లోకలైజేషన్ స్కీము

వారు ఇతర కాల్వల క్రింది భూములకు ప్రతిసంవత్సరం దాళవా పంటకు అవకాశం ఇస్తూ, నర్సాపురం కాలవకు ఇదివరకుండే 3 సంవత్సరాల పద్ధతినే అమలులో ఉంచేశారు.

అయితే కొన్ని కాలవలకు ప్రతి సంవత్సరం పంట వస్తోంది. కొన్ని చోట్ల రెండు సంవత్సరాలు వరుసగా వచ్చి మూడవ సంవత్సరం పంటలేకుండా ఆ విధంగా జరిగింది. మా కాలువకు రెండు సంవత్సరాలు పంటలేకుండా ఒక సంవత్సరం మాత్రం నీరు సప్లయి చేస్తారు. ఇది చాలా అన్యాయంగా జరిగింది. ఈ విషయమై మంత్రిగారికి అనేక టెలిగ్రాములను రైతులు పంపించుకున్నారు. ఇవ్వాళ హైదరాబాదుకు చాలమంది వచ్చి ఉన్నారు. రేపుకూడా కొంతమంది వస్తారు. వారికి మనవి చేసుకోడానికి. ఇదివరకు సముద్రం ఒడ్డున ఉన్న భూములు, సముద్రం లగాయతు ఆరేడుమైళ్ళ దూరంలో ఉండే భూములు యావత్తు ఉప్పు పర్రలై ఉన్నాయి, ఆ భూమికికూడా నీరు బాగా సరఫరా అయితేనేతప్ప అది వ్యవసాయమునకు లాయకీకాదు. అందువల్ల రెండవ పంటకు నీరు ఇచ్చి మొదటి పంటకుకూడా నీరు ఇస్తేనే ఆభూమి పండుతుంది. కొన్ని భూములు second crop లో పర్మనెంటుగా చేరి ఉన్నాయి. ఈసంవత్సరం Localization scheme వల్ల అవి కొన్ని పోయాయి, కొన్ని భూములు 25-30 సంవత్సరాలనుంచి, 10 సంవత్సరాలనుంచి Second crop క్రింద నీరు ఇస్తేకాని పండవు. పంట నష్టం అవుతుందని తెలిసి నీరు ఇస్తుంటే Localization scheme లో తీసివేసి మూడేళ్ళ కొకసారి అన్నారు. ఆ రైతులంతా వచ్చారు. ఈనాడు ఆభూములను ఏమిచేయాలో తెలియడంలేదు. అవి మళ్ళీ ఉప్పు పర్రలు అయిపోతాయి. కొన్నివేల రూపాయలు ఖరీదుచేసే కొన్న భూములకు మూడు సంవత్సరాలకు దాళవా ఇస్తే ఉప్పుపంట పండించుకోవాలిగాని ఆహార పదార్థాలు పండించడానికి అవకాశం లేదు. అందువల్ల యీ విషయాలు మంత్రిగారు పూర్తిగా ఆలోచించారు. ఆలోచించి ఇదివరకు కమిటీవారు కొన్ని నిబంధనలను ఏర్పాటుచేసి ప్రభుత్వం వారికి పంపించడం, పంపించిన తరువాత అంగీకరించడం జరిగింది. అందువల్ల మేము ఇవ్వాళ alter చేయడానికి అవకాశం లేదని ఉద్యోగులు చెప్పారు. మీరు చెప్పినమాటలు రైటే, న్యాయమైన విషయాలే, అయితే కొన్ని principles ను ఏర్పాటు చేశారు. ఆ ప్రకారంగా చేసుకుని వెళ్ళాం. మార్చవలసివస్తే మంత్రిగారే చేయాలితప్ప మేము చేయడానికి అవకాశం లేదు" అని చెప్పారు. ఇక్కడనుంచి తాఖీదు వెళ్ళితే వారు ఆలోచన చేయడానికి అవకాశం ఉంట్టుంది. ఇంత గట్టిగా ఎందుకు చెప్పానంటే రేపు ఏప్రిల్ 15-20 తారీఖులతో యీ డిపార్టుమెంటును ఎత్తివేయబోతున్నారు. ఎత్తివేసిన

తరువాత మేము చేసేది ఏమీ లేదు, అందువల్ల ఇరిగేషన్ మంత్రిగారు దానిని మనస్సులో పెట్టుకుని ఎక్కడ అన్యాయం జరుగుతున్నదనే విషయాన్ని సావకాశంగా పరిశీలించి మాకు న్యాయం జరిగేటట్లు చేయవలసినదిగా నరసాపురం రైతుల తరఫున చెబుతున్నాను. నేడుకూడా ఆంధ్రలో చాలభూమి వ్యవసాయంలోకి రాకుండా ఉన్నదని వారు ఇచ్చిన స్టేట్‌మెంటులో కనబడుతున్నది. మెరకభూమి ఉన్నాయి. నాగుచేసుకోడానికి అవకాశము లేదు. వాటిని బాగుచేయాలంటే అయిదారు వందలు రూపాయలు ఖర్చుపెడితేనే కాని అదికాదు Mechanical instruments మనదగ్గర లేవు. కొద్దిగా bulldozers ఉన్నాయి. అవి గంటపనిచేస్తే పదిగంటలు పడుకుంటాయి. Spare parts లేవని చెప్పారు. అటువంటివి ప్రభుత్వము neglect చేస్తున్నది. అలా చేయకుండా సరియైన machinery పెట్టి spare parts సరిగ్గా పెట్టి భూమి level చేసినట్లయితే కొన్ని ఎకరములభూమి ఆంధ్రదేశములో సాగులోకి రావడానికి అవకాశంఉంది. అందుచేత యీ నాలుగు విషయాలలోను గవర్నమెంటు శ్రద్ధవహించాలి. Shutters విషయము, గోదావరినదిపై ధవళేశ్వరము ఆనకట్టకు shutters వెంటనే ఏర్పరచాలి. Localization Scheme లో జరిగిన అన్యాయం సరిచేయడం. క్రొత్తగా సాగులోనికి తీసుకురావడానికి అవకాశము ఉన్న భూమిని సాగులోనికి తీసుకురావలెను. భూమిని చదునుచేయుటకు అనువుగా bulldozers మొదలగు పరికరములను దిగుమతిచేసి spare parts పెట్టుకుని సరియైన పరిస్థితిలో అందించవలెను. ఈ విషయములను జాగ్రత్తగా ఆలోచించి వెంటనే shutters ఏర్పాటు ప్రారంభించాలని మరీమరీ మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

*శ్రీ ఏ సంజీవరెడ్డి (ఆత్మకూరు) : అధ్యక్షా, ఇరిగేషను మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ మా నెల్లూరుజిల్లాకు ఇరిగేషను వసతులను గురించి కొన్ని సూచనలు వారికి చేయదలచుకున్నాను. గత యాభై అరవై ఏళ్ళనుంచి పెన్నానదీ జలాలు వృథాగా పోకుండా సద్వినియోగం చేయాలని మాజిల్లాలో పెద్ద agitation జరిగింది. దానిఫలితంగా మదరాసు గవర్నమెంటువారు కృష్ణా-పెన్న ప్రాజెక్టు ఒకదానిని investigate చేయడం జరుగుతూ ఉన్నది. ఈలోపల నాగార్జునసాగర్ వలన మా కృష్ణా-పెన్నారు స్కీమును వెనక్కుతోసి, రాజకీయ కారణంగానో మరి ఏకారణంగానో నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒకటి తీసుకుని, దాంట్లో మా నెల్లూరుజిల్లాకు కూడా ఫలితం ఉంటుందని ఎక్కడో ఒకతోక చూపించినారు. అది నెల్లూరుజిల్లాకు ఎంతవరకు వస్తుందో ఎప్పుడు వస్తుందో ఇప్పటికీ ఎవరికీ నమ్మకంలేదు. పోనీ సర్కారుజిల్లాలు ఇట్లాచేసినా రాయలసీమ వారైనా మాపైన దయచూపుతారా అంటే వారు సోమశిలప్రాజెక్టువస్తే కడపజిల్లా మునిగిపోతుందని నిరా

దగా చేశారు. తరువాత ఇన్ని ప్రాజెక్టులు వస్తాంటే స్కీములో లేని శ్రీశైలం ప్రాజెక్టును చేపట్టినారు దానికి అందరూ సంతోషిస్తున్నారు దాంట్లోకూడా నెల్లూరుజిల్లాకు మేలు కలుగుతుందని అన్నారు ఇటు రాయలసీమ అటు సర్కారు ప్రాంతాలకు రెండింటికీ సంబంధించకుండా నెల్లూరుజిల్లా నిరర్థకమైనదని చాలమంది వ్యథపడుతున్నారు. మాజిల్లా సస్యశ్యామలం కావాలంటే సోమశిల ప్రాజెక్టు, కావలి, కనుపూరు కాలువలు, ఈ మూడు పథకములను చేపట్టాలని మీద్వారా ప్రార్థిస్తున్నాను కావలి కనుపూరు కాలువల విషయంలో కొంతవరకు ప్రభుత్వం కృషి చేస్తారనుకుంటే అదికూడా మాజిల్లాలో ఒక గాలిదుమారం రేగేటట్లు చేసినారు. రెండు కాలువల పథకములను ఒకేసారి సెంట్రల్ గవర్నమెంటుకి పంపించకుండా దాంట్లో కనుపూరు కాలువను రెండవ ప్రణాళికలోనని ఇంకొకటి మూడవ ప్రణాళికలోనని పంపించారు. రెండింటికే కొంతధనం ఇక్కడే allot చేయకుండా ఒక్క కనుపూరు కాలువకు 6 లక్షలు allot చేశారు. మన మేదింట్లో ఇంతవిచక్షణ చూపిస్తే సెంట్రల్ గవర్నమెంటువారు కావలి కాలువను తీసుకుంటారా అనే అనుమానం ప్రతి ఒక్కరికీ తెలిసినదే. కావలి కనుపూరు కాలువలు రెండూ జంట కాలువలు. వాటిలో దేనినీ నిరాదరణ చేయకుండా ఆ allotment ను రెండింటికీ భాగించడమో, లేకుంటే వేరుగా కావలి కాలువకు allot చేయడమో జరగాలని మీద్వారా మంత్రిగారిని ప్రార్థిస్తున్నాను ఇక, నానియోజకవర్గమైన ఆత్మకూరు గురించి చెబుతాను. ఆత్మకూరు చెరువు కృష్ణదేవరాయల కాలంలోనిర్మించినది. మూడు నాలుగువేల ఎకరాల భూమి దాని క్రింద సాగు అవుతుంది. బొగ్గేరు నుంచి దానికి ఒక చానల్ ఉంది. ఆ చానల్ ను వెడల్పుచేసే విషయం ఎప్పుడో ప్రభుత్వంవారు ఒప్పుకున్నారు మళ్ళా దాంట్లో levels సరిగ్గాలేవని drop చేయడం జరిగింది. జాప్యం జరుగకుండా చూడాలని కోరుతున్నాను. అనంతసాగరం చెరువు క్రింద పదెనిమిదివేల ఎకరాలు భూమి సాగవుతుంది. దానికి డిస్ట్రిబ్యూటరీ చానల్సు సరిగ్గాలేవు సూళ్ళూరుపేట తాలూకాలో నెర్రి కాలువ క్రింద 150 ఊళ్ళకు చెందిన భూములు సాగవుతున్నాయి. దానికి డిస్ట్రిబ్యూటరీ చానల్ సమంగా లేదు. 50,000 రూపాయలు ఎస్టిమేటు చేశారు. దానినికూడా సరిచేయించాలని మీద్వారా కోరుతున్నాను. మా జిల్లా విషయంలో నిరాదరణ జరుగకుండా వెంటనే సోమశిల ప్రాజెక్టు, కావలి, కనుపూరు కాలువలు చేపడతారని ఆశిస్తున్నాను ఇంతకుముందు వచ్చినవారు ప్రతి ఒక్కరు ఏదో ఒక స్కీము ప్రారంభించి దానికి వారు కర్తలుగా ఉండి వారి పేరు చిరస్థాయిగా చేసుకున్నారు. శ్రీ సత్యనారాయణరాజుగారి అజ్ఞాత హస్తం ప్రతి మంత్రివర్గంలో ఇరిగేషను అయితేనేం ఎలక్ట్రిసిటీ అయితేనేం ప్రతిదాంట్లో ఉండినది. వారు P. W. D శాఖకు మంత్రిగా వచ్చినారు.

వారు చేయవలసినది రాష్ట్రంలో ఇంకొక ఏ పెద్ద స్కీము లేమి నోమిల విష యంలో శ్రద్ధచూపించి మా జిల్లాలో మన్ననలకు పాత్రులు అవుతారని ఆశిస్తున్నాను.

*శ్రీ డి. కొండయ్య చౌదరి (కందుకూరు) : అధ్యక్షా, నేను చెప్పవలసిన విషయాలు మా జిల్లాకు సంబంధించినవే కాకుండా జనరలుగా కొన్ని విష యాలు చెబుతాను. శ్రీ యల్లమందా రెడ్డిగారు కాలువల విషయం స్థూలంగా ఎదిలేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టువల్ల మా జిల్లాకు ప్రయోజనం లేదు చివరకు ప్రకృతికూడా మా జిల్లాయెడల విపరీతమైన నిరాదరణం చూపులిన్న దని చెప్పక తప్పదు ఎందువల్లనో కారణం తెలియదు. శ్రీ సుబ్బారెడ్డిగారు కూడ అనేకసార్లు ప్రస్తావన చేశారు **North East Monsoon** గాని **South East Monsoon** గాని, రెండూకూడా మాకు నిరుపయోగంగా ఉంటున్నాయి ప్రకృతిలో ఉన్న వైపరీత్యం అది. అందువల్ల యితరవిధంగా కృత్రిమంగా ప్రభుత్వాలు సహాయం చేయవలసిన పరిస్థితి ఉన్నది.

నెల్లూరుజిల్లావారికి నాగార్జునసాగర్ విషయములో ప్రాముఖ్యత రావ డానికి ఇదే కారణము. నాగార్జునసాగర్ ప్రథమదశ గుంటూరువరకే నిలిచి పోతుంది. అది సరిగా మా నెల్లూరుజిల్లా సరిహద్దు. అక్కడనుంచి రెండవదశ ప్రారంభమౌతుంది ఈ రెండవదశలో ముఖ్యమైన తాలూకాలు ఎప్పుడూకూడ కరువువుండే తాలూకాలు కందుకూరు డివిజనులో 4 తాలూకాలు, కావలి డివిజనులో 3 తాలూకాలు వున్నవి. అందువల్లనే దీనిని గురించి ఇంత ఆందో ళన జరుగుతోంది. ఈ మెట్ట తాలూకాలలో వున్న ప్రజలు ఆహారానికికూడ నోచుకోలేక సిలన్, బర్మా, మలయా, రంగూన్‌లకు పోయి కూలిపనులు చేసు కొంటూ, పొకీదొడ్లు వూడ్చుకొంటూ బ్రతుకుతున్నారు ఈ ప్రాజక్టు వస్తే వారి భవిష్యత్తు చాల సౌకర్యముగా వుంటుందనే భావముతో అక్కడనుంచి కూడ వారు మంత్రివర్గానికి విజ్ఞాపనలు పంపుతున్నారు. ఈ రెండవదశ అనేది ఎందువల్ల వచ్చిందో అర్థము కావడములేదు. దీనిపైన భిన్నభిన్న ప్రకటనలు జరుగుతున్నాయి. కేంద్రము ఒక ప్రకటన చేస్తే, దానికి విరుద్ధముగా మన రాష్ట్రము ఒక ప్రకటన చేయడము, దానివల్ల అపోహలకు తావుకలిగి నిరాశ ఎక్కువ అవుతోంది. కేంద్రప్రభుత్వమువారు తాము **second stage** కు **commit** కాలేదని చెప్పిన తరువాత ప్రజలలో పూర్తిగా నిరాశ వ్యాపించి వుంది. ఈ తాలూకాలలోని ప్రజలు రాయలసీమకు గాని, తెలంగాణాకుగాని తీసిపోని దారిద్ర్యము అనుభవిస్తున్నారు ఈ జిల్లాలోని మెట్టతాలూకాలవారి యందు దయవుంచి స్పష్టమైన వాగ్దానముగాని, ఒక ప్రకటనగాని చేయడము అవసరము లేకపోతే అక్కడి ప్రజల పరిస్థితి చాల గందరగోళముగా వుంది.

ఈమధ్య ఒక టన్నెలుకు ప్రారంభోత్సవం చేశారు. ఇదివరకు ఏమి చెపుతూవచ్చారంటే టన్నెల్సుమాత్రం రెండవదశకు పనికివచ్చేటట్లు చేస్తున్నాము. ఏమీభయంలేదు. ఒకవేళ కేంద్రప్రభుత్వము డబ్బు ఇచ్చినా, ఇవ్వక పోయినా భవిష్యత్తులో మన ఆర్థిక స్తోమత బాగా వుంటుంది. కాబట్టి మనమే నిర్వహించుకోడానికి వీలుంటుందని చెప్పారు. అప్పుడు కొంచెము ఆశాజనకముగా వుంటూవచ్చింది. కాలవ మాత్రం 21 వేల క్యూసెక్కుల నీరు సరిపోయేటట్లు త్రవ్వుతున్నామని చెపుతున్నారు. అంతవరకు సంతోషమే. కాని టన్నెల్సు రెండు ఎందుకు వుండవలసి వచ్చిందో అర్థము కానడములేదు. ఇప్పుడు ఒక టన్నెలు 11 వేల క్యూసెక్కుల నీరుకని త్రవ్వుతున్నారు. అలాగే రెండవ టన్నెలుకూడ ప్రారంభిస్తే బాగుంటుంది. 11 వేల క్యూసెక్కుల నీరు పోవడానికి ఒక టన్నెలు మాత్రమే త్రవ్వితే ప్రజలలో ఒక రకమైన భీతి కలగడానికి అవకాశముంటుంది. ఇది దాదాపు 10 లక్షల జనాభాకు సంబంధించిన వ్యవహారము. రెండుదశలలోగాని మరి ఏమయినగాని దీనిని నిర్వహించి తీరుతామని ఒక స్పష్టమైన ప్రకటన చేస్తే ప్రజలు దీనిని గురించి అపోహ పడవలసిన అవసరముండదు. ముందు జరుగు కార్యక్రమాలు కొన్నిఐనా ఇప్పుడు జరుగుతూవుంటే తప్ప ప్రజలలో ఆ నిరుత్సాహముపోదు. అక్కడ ఏరకమైన నదులులేవు. ఈ ప్రాంతంలో బ్రిటిష్ హయాములో కొన్ని నీటివసరులు కల్పించివున్నారు. ఉదాహరణకు కనిగిరి తాలూకాలో మోపాడు ప్రాజెక్టువుంది. దాదాపు 11 వేలు లేక 12 వేల ఎకరాలు దానిక్రింద సాగుబడి అవుతోంది. 4 సంవత్సరాల కొకసారిగాని ఆ చెరువు నిండదు. సరిగా 3 సంవత్సరాలు ఎండిపోవడం 4 వ సంవత్సరంలో ఆ చెరువు ఫలితానికి రావడం జరుగుతోంది. కారణమేమంటే చెరువు నిర్మించారేగాని సరియైన ఉరవమాత్రంలేదు. దీని ప్రక్కనే నీరళ్ళవాగని, ఊదలవాగని రెండు మూడు వాగులున్నాయి. 7,8 లక్షల రూపాయలైనప్పటికి ఈ వాగులనుకూడ తీసుకొనివచ్చి దీనికి కలిపితే ఈ చెరువులో నీరువుండి ఆ 12 వేల ఎకరాలే కాకుండా ఇంకొక 12 వేల ఎకరాలు సాగుచేసుకోడానికి అవకాశముంటుంది. దీనికి ప్రజలు **Contribution** ఇవ్వడానికికూడ సిద్ధముగా వున్నారు. ఎన్నిసార్లు ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పటికి ఎందుచేతనో ఉదాసీనత వహిస్తున్నారు. నెల్లూరు జిల్లాలోని ప్రాజెక్టులలో ఈమోపాడు ప్రాజక్టు ఒకటి. దానికి ప్రక్కనున్న వాగులను దీనిలోనికి త్రిప్పి నీటివసరులు కల్పిస్తారని మనవిచేస్తున్నాను. ఇక రాళ్ళపాడు ప్రాజక్టు. దీనికి ఒక కోటిరూపాయలు ఖర్చయిందని ప్రతీతి. కాని 80 లక్షలు మాత్రమే అయిందని చెప్పి latest గా చెపుతున్నారు అనుకోండి. దానిలో కొంత నేవింగ్సువుంది. పూర్తి అయి రెండు సంవత్సరము లయినా ఎక్కువగా సాగుబడిరావడము నిరుడు సంవత్సరము మాత్రమేజరిగింది. ఈ సంవత్సరము 6 వేలు 7 వేల ఎకరాల వరకు సాగుబడిలోకి వచ్చింది. దానికి

కూడ మన ప్రభుత్వము వారు ఏమిచేశారంటె నదికి అడ్డముగా ఆ వైపున ఒక తూము, ఈ వైపున ఒక తూము కల్పించారు. కల్పిస్తేఏమి కుడి వైపు తూములో నీరు ప్రవహిస్తోంది. దానికి 3 సంవత్సరాలు పరిశీలించాలన్నారు. [illegible] ఎడమ వైపు తూము provide చేస్తూకూడ అక్కడ కాలువ త్రవ్వటం లేదు. తరువాత ఆలోచిస్తామని చెప్పారు. నీరుచాలదనే శంకోభావముంది. ఎప్పుడో 15, 20 సంవత్సరాలనాడు తీసిన లెక్కలు అవి. అప్పుడు సూపర్ వైజర్ తీసినలెక్కలనో ఆధారముచేసికొని ఇప్పటికి మన ఇంజనీర్లు దానిని పట్టుకొనే ఊగులాడుతున్నారు. తరువాత ఈ ప్రాజక్టు నిర్మించినప్పటి లెక్కల ప్రకారం నీరు సరిపోతుందని అక్కడున్న **Executive Engineer, Asst. Engineer** వారంతా అంటున్నారు. రెండు వైపులాదాదాపు 12,13 వేల ఎకరాల ఆయకట్టుకుసరిపోయేనీరు వస్తుంది. దాని కొలతలు తీసి, దానిమీద రిపోర్టు పంపించమని **Executive Engineer** గారికి గోపాలరెడ్డిగారు ఇక్కడ మంత్రిగా వుండగా **personal** గా ఒక ఉత్తరం పంపబడింది. పరస్పరముగా మాట్లాడేటప్పుడు కావలసినంత నీరుంది. వృధాగా పోతోందని వారంతా అంటారు. కాని ఎప్పుడో 20 సంవత్సరాలనాటి లెక్కలనే ఆధారము చేసుకొని ఊగులాడుతున్నారు. 3 సంవత్సరాలవరకు చూస్తేగాని వీలులేదని అంటారు. వ్రాతమూలకంగా వ్రాయలేరు. నోటిమూలకముగా నీరు సరిపోతుందని చెపుతున్నారు. తూము పెట్టారు. కాలవ త్రవ్వలేదు. కనీసము **estimates** అయినా తయారు చేయలేదు. ఆ కాలవ త్రవ్వడానికి రైతులు కొంతడబ్బు ఇస్తామంటున్నారు. ఈ నీటితో 6, 7, చెరువులు నింపడానికి వీలుందని అన్నారు. "మీ చెరువునిండిన తరువాతనే మాకు నీరు ఇస్తారుగాని కావలసివస్తే **agreement** వ్రాసి ఇస్తాము అంతవరకు నీరు కోరముఅని" అని కూడ రైతులు అన్నారు. ఈ విషయము మన చీఫ్ ఇంజనీరుగారికి బాగా తెలుసు. ఇప్పుడయినా ఆ పట్టును వదలి, **detailed estimates** ను తయారు చేయించి సౌకర్యముగా రూపొందిస్తారని మనవిచేస్తున్నాను. ఏదయినా ఒక ప్రాజక్టును కట్టినపుడు అది సరిగా పని చేస్తున్నదా లేదా అని చూడడానికి ఇంజనీర్లతో ఒక కమిటీనివేసి చూడవలె. సగముసగము పనిచేసి విడిచి పెట్టడము మంచిదికాదని అనేకసార్లుగా చెపుతున్నాము. ఒక పనిని మొదలు పెట్టినపుడు దానిని పూర్తిచేసి, దానియొక్క ఫలితాన్ని తీసుకొనిరావాలి. సగముచేసి విడిచిపెట్టినట్లయితే ప్రభుత్వము నవ్వులపాలు అవుతుంది గాని ప్రభుత్వమునకు **congratulations** రావని మనవిచేస్తున్నాను. పోలెనుపాలెం వద్ద తోలేటికి 85 వేల రూపాయలు ఖర్చుపెట్టి ఒక సప్లయి చానల్ ను త్రవ్వినారు. ఆ సప్లయి చానల్ లోని నీరు ఏటిలోనికి వస్తుందికాని ఏటిలోని నీరు చానల్ లోకి పోదు. దానికి కారణము **levels** లో తారుమార్లు వుండడమే. అందువల్ల తోలేటికి ఒక చిన్న ఆనకట్ట అడ్డము కడితే నీరును **divert** చేయడానికి వీలుం

టుందని అనేకనార్లు చెప్పారు. సూపరింటెండింగు ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వచ్చి చూశారు. వాస్తవ పరిస్థితి తెలుసుకొన్నారు. కాని దానిలో వారు పనిచేయరు. 65 వేల రూపాయలు పటిలో వేసినట్లు అయిపోయింది. ఆనకట్ట కట్టమని మేము ప్లానింగు కమిటీలో పెడితే ఆయన అక్కడ పోకుండా సే ఒకలక్ష ఇరవై వేల రూపాయలకు ఎస్టిమేటు వేసి పంపించారు. దాని ప్రక్కనే స్వంతముగా జమీందారీ హయాములో 4,5 వేల రూపాయలు ఖర్చు పెట్టి అదే పటికి ఆనకట్టలు కట్టారు. కాని దీనికి మాత్రము ఒక లక్ష ఇరవై వేల రూపాయల ఎస్టిమేటు వేస్తారు. ఇండ్లవద్ద కూర్చుని ఏవో లెఖలు వేస్తారు. అదేమిటంటే వారు **scientific people**. మనమేమీ అనడానికి వీలులేదంటారు. ప్రక్కనున్న ఆనకట్టలు 5, 6 వేల రూపాయల ఖర్చుతో కట్టగలిగినపుడు దీనికి ఒక లక్ష ఇరవై వేల రూపాయలు ఎందుకు ఖర్చవుతుందో అర్థముకాలేదు. ఇప్పటికే 65 వేలు ఖర్చు పెట్టాము, 7,8 ఏళ్లు అయింది. దీనికి వడ్డీ ఎంత అయినదో ఆలోచించండి. దీనివలన ఉపయోగం లేకపోవడం మూలాన రైతులకు నిరుత్సాహము కలిగినది. ప్రభుత్వమువారి **interest** లోనే చెబుతున్నాను. మళ్ళీ ఎన్నికల సమయములో అక్కడి ప్రజల వద్దకుపోయి "మీకు కాలవ త్రవ్వాము" అని అంటే "పొండయ్యా, మీరు త్రవ్విన కాలవవల్ల ఉపయోగములేదు" అని అంటారు. అందుచేత ఈ రోజున అయినా ఆనకట్ట కట్టడం మేలు. చిన్నచిన్న నీటివనరుల విషయములో ఒక సలహా చెప్తాను. తిమ్మారెడ్డిగారు మంత్రిగా వున్నపుడు ప్రతి జిల్లాకు వచ్చి "కేంద్ర ప్రభుత్వమునుంచి చాల డబ్బు వస్తున్నది. ఎవరెవరి నియోజకవర్గములో ఏమేమి చిన్న నీటివనరులు వున్నవో అవన్ని ఒక **list** గా ఇస్తే **examine** చేయించి, **detailed estimates** ను తయారుచేసి పెడతాము. డబ్బునుబట్టి చూస్తా"మని చెప్పారు. అప్పుడు మేమందరము జిల్లాకలెక్టరుతో సంఘమేర్పడి మా మా నియోజకవర్గాలలో వున్న చిన్న నీటివనరులను ఒక **list** గా వ్రాసి ఇచ్చాము. అది ఎటు పోయిందో ఏమో, దాని సంగతే తెలియదు. ఈ మంత్రిగారి హయాములో అయినా ఒక కమిటీవేసి ప్రతి జిల్లాలోను ఎన్ని మైనర్ ఇరిగేషన్ వసతు లున్నాయి, **breached tanks** ఎన్ని ఉన్నాయి. అధికముగా నీటి వసతులు కల్పించడానికి అవకాశమున్న చిన్న చెరువులు ఎన్ని వున్నాయి అనేవి **detailed report** గా తీసుకొని ఒక **list** తయారు చేయిస్తే బాగుంటుంది, అధిక ఆహారఉత్పత్తి జరగాలన్నా, ఆహారసమస్య పరిష్కారము కావాలన్నా మైనర్ ఇరిగేషన్ ద్వారానే సాధ్యమవుతుంది గాని మేజర్ ఇరిగేషన్ద్వారా కలగడానికి అవకాశం లేదని మనకందరకు తెలిసిన విషయమే. డబ్బులేదనే భావము అవసరములేదు. మా జిల్లావరకు నేను చెపుతున్నాను. మీరు ఏకొన్ని ఇరిగేషన్ వర్కు్స చేయదలచున్నా కొంత **contribution**

ప్రజలు ఇవ్వడానికి సిద్ధముగా ఉన్నారు. అయితే పనిజరుగుతోందనే స్పృహ ప్రజలకుండాలి. ఎందువల్లనంటే contribution ను వసూలుచేసి పెంటల వాపసు చేసిన సమయాలుకూడ వున్నాయి. డబ్బు తక్కువతో పనులు జరుగుతాయి. ప్రభుత్వానికి కీర్తి వస్తుంది దేశానికి ఆహారసమస్య పరిష్కార మవుతుంది. అందుచేత ఇంజనీర్లతో ఒక కమిటీనివేసి ఎస్టిమేట్లను ready చేసి వుంచడం మంచిదని మనవి చేస్తున్నాను కావలి కనుపూరు విషయము సుబ్రమణ్యం సంజీవరెడ్డిగారు, ఎలమందారెడ్డిగారు చెప్పారు. ఈ విషయములో కే. కే. బి. త్రిపుర రామకృష్ణారెడ్డిగారు ఎంత కృషిచేశారో అందరికి తెలుసు ఇప్పుడు నాగార్జున సాగర్ వల్ల ఉపయోగంలేదని ప్రజలు అసంతృప్తి చెందివున్నారు కావలి-కనుపూరులను జంటబిడ్డలమాదిరిగా చూస్తూ వచ్చినారు. ఒకబిడ్డను ఆదరణచేసి ఇంకొకబిడ్డను ఆదుకోకుండా వుంచడమువల్ల చాల కష్టముగావుంది. దనిలో ఏవో రహస్యాలున్నాయనే భావము కలగడానికి అవకాశమువుంది. ప్రభుత్వము యొక్క నిజాయితీని శంకించడానికి అవకాశముంది. అక్కడ రామకృష్ణారెడ్డి గారు వుండడమువల్ల చేయలేదనో, మరేయితర కారణాలవల్ల చేయలేదనో అనుకోడానికి అవకాశముంది. ప్రభుత్వాన్ని నేను శంకించడంలేదు. ఇప్పుడు sanction అయిన ఆరులక్షల రూపాయలతోనే ఆవైపు, ఈవైపు తీసుకొంటా మని చెపితే ఎటూ రెండవ ప్రణాళికాకాలములో తీసుకొంటామని చెపుతున్నారు. కాబట్టి రెండువైపులా పని ప్రారంభిస్తే ప్రభుత్వమును శంకించడానికి అవకాశంలేకుండా వుంటుందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ టి. సన్యాసినాయుడు (గజపతినగరం) : అధ్యక్షా, ఇరిగేషన్ డిమాండును బలపరుస్తూ కొన్ని ముఖ్య విషయాలు చెప్పదలిచాను. వెనుకబడిన ప్రాంతాల విషయాలలో చాలవరకు శ్రద్ధ తీసుకొంటామని చెప్పినందుకు మన పబ్లిక్ వర్క్స్ శాఖా మంత్రిగారిని ప్రశంసిస్తున్నాను. విశాఖపట్టణము, శ్రీకాకుళం జిల్లాలలో జమీందారీ గ్రామాలు 1750 వరకు వున్నాయి. ఆ గ్రామాలలో నేటివరకు ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధిచేయలేదు. ఆ ప్రాంత మంతా మైనర్ ఇరిగేషన్ మీద ఎక్కువగా ఆధారపడియున్నది. ఏవిధమైన కాల్వలు లేవు. ఏవిధమైన సౌకర్యాలు లేకపోవడమే కాకుండా గండ్లు పడి పోయిన ప్రాంతాలు అనేకమున్నవి. వాటిని నేటివరకు పూడ్చలేదు. 4, 5 సంవత్సరాల నుంచి పంటలు పోయి తినడానికి తిండి, కట్టుకోడానికి బట్టలేని పరిస్థితులు ఏర్పడినాయి. ఆ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని సకాలములో ఆ గండ్లు పూడ్చడానికి ప్రయత్నిస్తారని మనవిచేస్తున్నాను. చంపావతి రిజర్వాయరు ఉభయ విశాఖలకు సంబంధించినది. అది సాలూరు తాలూకాలో ఆంధ్రవద్ద వుంది. 10 సంవత్సరాలుగా agitation చేస్తున్నాము. గోపాలరెడ్డిగారు

ఆ ప్రాంతానికి పర్యటన వచ్చినప్పుడు చెప్పాము Second Five year plan లో చేరుస్తామని చెప్పారు. శ్రీ. వి. నరసింగరావుగారివద్దకు 1956 డిసెంబరులో deputation రావడము జరిగింది. అప్పుడు వారుకూడ చేస్తా మన్నారు. కాని ఏవిధమైన చర్య తీసుకోలేదు. ఈనాడు అయినా శ్రద్ధ తీసు కొంటారని నమ్ముతున్నాను. దీనివల్ల 30 గ్రామాలు అభివృద్ధి అవడమే కాకుండా 20 వేల ఎకరాలు సస్యశ్యామలము కావడానికి నీరుపారే అవకాశ ముంది. మన సత్యనారాయణరాజుగారు ఆ ప్రాంతము పర్యటించినపుడు వారి దృష్టికి తీసుకొని వచ్చివుంటారు. గంటికొండ ప్రాజక్టు శృంగవరపుకోట తాలూకాలో వుంది. దీనికికూడ సుమారు ఒకలక్ష ఎకరాలు నాగు అవుతుంది. ప్రాజెక్టులకు 1 కోటి రూపాయలకంటె ఎక్కువఖర్చు అవదు. కీ. శే. టంగుటూరి ప్రకాశం పంతులుగారు అక్కడ M. L. A. గా వున్నప్పుడు ఆ ప్రాంతమంతా పర్యటనచేసి చూశారు. ఈ వెనుకబడిన ప్రాంతానికి సౌకర్యములు కలుగచేస్తా మన్నారు, ఈమధ్య Caltex Oil Refinery కి ఈనీటిని పట్టుకుపోతామన్నారు. ఏ విధమైన ఇరిగేషన్ సోర్సెస్ లేని ప్రాంతములో ఈ విధమైన పనిచేయడము మంచిదికాదని ప్రభుత్వమువారికి మనవిచేయడము జరిగింది. ప్రభుత్వముకూడ ఈ ఉద్దేశాన్ని మార్చుకొని ప్రజలకు వినియోగము చేద్దామనే ఉద్దేశముతో వున్నట్లు తెలిసింది. అది సంతోషకరమైన విషయము. ఇక ఎరండల్ డామ్ వుంది. ఇది శారదానదిపైన నిర్మించబడవలసి వుంది. విశాఖపట్టణము జిల్లాలో వరిపండే ప్రాంతాన్ని గోదావరిజిల్లాలతో పోలిస్తే కనీసము 10% కూడ లేనట్లు లెక్కలద్వారా కనపడుతున్నది. ఈ పరిస్థితులను గమనించి వచ్చే సంవత్స రములో నయినా ఈ ప్రాజక్టులకు శంకుస్థాపన చేస్తే చాల సంతోషిస్తాము. అనేకమంది శాసనసభ్యులు శాసనసభలో ఉపన్యాసములద్వారా చెప్పడము జరుగుతోంది. కాని అవి ఉపన్యాసములుగానే మిగిలిపోతున్నాయి. అందుచేత ఈ విషయములో శ్రద్ధ తీసుకొంటారని ఆశిస్తున్నాను.

నందివాడ ప్రాజెక్టు అనేది శ్రీకాకుళంజిల్లాలో ఉన్నది. ఈ ప్రాజెక్టు కోసము సుమారు 100 సంవత్సరములనుంచి agitate చేస్తున్నారు. ఆ ప్రాజెక్టు కట్టే స్థలమువద్ద రెండువైపుల కూడ కొండలు ఉన్నవి. అది సంకిలికి దగ్గరగా ఉన్నది. ఆ రెండు కొండలను కూడ మోపుజేసి నందివాడవద్ద ఒక ఆనకట్ట కట్టి నట్లయితే సంకిలివద్ద బ్రిడ్జి కూలిపోవుటవలన ప్రజలుపడే బాధ తప్పుతుంది. ఆనకట్ట కట్టితే, పైనుండి ప్రజలు పోవుటకు ప్రజలకు ఉపయోగిస్తుంది. నీటికి కూడ రైతులకు వసతి ఏర్పడుతుంది. ప్రజలకు వరదబాధ, రైతులకు నీటివసతి లేని బాధ రెండు తప్పిపోగలవు. కాబట్టి అక్కడ ఆనకట్ట కట్టించవలసిందిగా మంత్రిగారిని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

*శ్రీ. బి. రంగారెడ్డి (బాల్కొండ). అధ్యక్షా, మా మంత్రిగారు ప్రవేశ పెట్టిన డిమాండును నేను బలపరుస్తూ, వారికి కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఆహారధాన్యాదుల ఉత్పత్తికి ఉంటున్న క్లిష్టపరిస్థితిని దూరము పెట్టటానికి నీటివనర్లు ఏ విధముగ బాగుచేసుకుని వినియోగించుకోవాలో ఆ విషయమై కొన్ని సూచనలను ఇవ్వదలచుకున్నాను. ఉదాహరణకు మనకు ఉన్న చిన్న చిన్న ప్రాజెక్టుల విషయము చెబుతాను. మనకు రాష్ట్రములో చిన్న చిన్న నీటి వసతులు గలవి ఉంటున్నప్పుడు, అవి P. W. D. వారు, Irrigation Department వారు maintain చేస్తున్నారు. నీటిసరఫరా Irrigation deparment వారు control చేస్తున్నారు. వారు ఒక్కొక్కప్పుడు వాటి యొక్క rear level తగ్గించడమువల్ల, సేద్యమయ్యే భూమియొక్క విస్తీర్ణం తగ్గిపోతున్నది. ఈ వనరులను ఒకసారి P. W. D. వారు బాగుచేసిన తరువాత భూమి విస్తీర్ణం హెచ్చించటానికి బదులు తగ్గిస్తున్నారు పూర్వకాలంలో కూడ ఈ లెవెల్ తగ్గిస్తూ వచ్చారు. కాని వాళ్ళు ఆరోజులలో చాలా efficient గా నీటిని సరఫరా చేసి, రైతులకు ఉపయోగపడేటట్లు చేసేవారు. ఈ నాటి ఇంజనీర్లుకూడ అవే తెలివితేటలు ఉన్నప్పటికినీ, ఏ కారణముచేతనోగాని, పూర్వం మాదిరి నీటినివాడడంలేదు. వర్షాకాలం వచ్చేటప్పటికి fields అన్నీ fallow అయి ఉంటాయని, అదెవరకుఉన్న నీటిని అదనంగ వాడటానికి rearsluice వెనుక అక్కడక్కడ రాతిస్తంభములు కట్టి చెక్కలు అడ్డముపెట్టి రెండుమూడు అడుగుల నీరు నిలుపుకునేవారు. అది ఒక Reservoir లాగా తయారు చేసుకుని ఆనీటిని రెండవ పంటకు ఉపయోగించుకునేవారు. రెండవ పంటకు ఉపయోగించుకోక పోయినను, రెండవ పంటకు సాగు అయ్యే భూమియొక్క విస్తీర్ణమును తగ్గించి మరల తొలకరి రాగానే నార్లుపోసి, నీటిని వినియోగించుకుని మొదటి పంట విస్తీర్ణమును ఎక్కువచేసి, సుమారు నూటికి 20 వంతులు అయినా అదనముగ పంట పండించుకునే ఆచారము ఉండేది. కాని దురదృష్ట వశాత్తు ఈనాటి ఇంజనీర్లు మరి ఏకారణము వల్లనో తెలియదుగాని, వారు పంటలు తగ్గించే పదుపాయములోనే ఉన్నారు. మన వద్ద ఎన్నో Research institutes ఉన్నవి. అన్ని చోట్లలోను తొలకరికి ముందు నార్లు పోసుకుని, పెంచి రైతులకు అందజేసేట్లైతే, రైతులు నూటికి 21 వంతు పంట అదనముగ పండించగలరు. ప్రపంచములో ఉన్న Research Institutes లో జరిగే పద్ధతులు మన Institutes కూడ నేర్చుకుని రైతులకు ఉపయోగపడేటట్లు చూడాలి. గత పది సంవత్సరములుగ చూస్తే మనకు వర్షపాతము చాలా ఎక్కువ అయింది. కొన్ని ప్రాంతాలలో 35 అంగుళములనుంచి 50 అంగుళములదాకా వర్షము పడింది. కొన్ని ప్రాంతాలలో ఇంకా ఎక్కువే. దీనినిబట్టి మన ఆంధ్రప్రదేశ్ లో మొత్తంమీద మనకు గత పదిసంవత్సరములలోను వర్షము ఎక్కువేనని చెప్పవచ్చు.

వర్షము అయితే పెరిగిందిగాని, దానికి తగిన సాగుఅయ్యే భూమియొక్క విస్తీర్ణము పెరగలేదు. ఉదాహరణగా నిజాంసాగరు ప్రాజెక్టు విషయం చెబుతాను ఇప్పటికి 20, 22 సంవత్సరములకు పూర్వం నిజాంసాగర్ ప్రాజెక్టు కట్టినప్పుడు దానిక్రింద రెండు లక్షల 75 వేల ఎకరముల భూమి సాగుఅవుతుందని అంచనా వేసుకున్నారు కాని ఈ 20 సంవత్సరములు జరిగిన తరువాత మా అనుభవము వల్ల తేలింది ఏమిటంటే రెండు లక్షలు కాదు ఒకలక్ష 75 వేల ఎకరములైనా సాగు అవుతున్నట్లుగా లెక్కలు కనబడడములేదు. అంతవరకుకూడ సేద్యము చేయలేకపోతున్నారు. అంటే ఆనాటి ఇంజనీర్ల అంచనాలు, ఈనాటి ఇంజనీర్ల యొక్క లెక్కలుచూస్తే అంత తేడాలు కనబడుతున్నవి. అంటే మన **efficiency** చాలా తగ్గిపోయిందన్నమాట. ఎందుకంటే ఆనాటి వర్షపాతము లెక్కకట్టితే 36 అంగుళములు ఉండడమువల్ల 2 లక్షల 75 వేల ఎకరములు సాగు అవుటుందని అంచనా. కాని నేడు 50 అంగుళములు దాకా వర్షము పడినను ఒక లక్ష 75 వేల ఎకరాలైనను సాగులేదు. ఒక్కొక్క సంవత్సరములో 60 అంగుళములవరకు కూడ వర్షము పడుతున్నది. ఎక్కడెక్కడ వర్షము బాగా కురుస్తుందో అక్కడ మాగాణీపంట, **rain fed crop** మాదిరిగానే పండుతుంది. అని రైతుల అనుభవమువల్ల తెలుస్తున్నది. అక్కడ రైతుల మాదిరిగానే, ఇక్కడ రైతులుకూడ లాభము పొందుతున్నారు. అయితే ప్రకృతి యొక్క అనుగ్రహము ఏ విధముగ మనకు ప్రసాదించబడుతున్నదో, దానిని మనము సక్రమముగ ఉపయోగించుకోవడము లేదని అనుభవమువల్ల వచ్చిన ఫలితములవల్ల తెలుస్తున్నది. అదనముగ నీటివసతి ఏర్పడినప్పుడు దానిని సక్రమముగ వాడుకోకపోవటానికి కొన్ని కారణములు ఉన్నవి—చెబుతున్నాను. ఈ ప్రాజెక్టుక్రిందనే అక్కడక్కడ కొన్ని కొండలు, రాతిగుట్టలు త్రవ్వడంలో విపరీతముగ ధనం ఖర్చుచేయవలసి వచ్చింది. ఆ ప్రాంతంలో సేద్యముచేయటానికి **develop** అయిన భూమేలేదు. ఆ భూమికూడ సేద్యములోకి వస్తుందనే ఉద్దేశ్యముతో కాబోలు, తక్కువబడిన సాగు తరువాత క్రమేణా తెచ్చుకోవచ్చుననే ఉద్దేశముతో కాబోలు, వారు ఆపివేశారు. ఈ విధముగ అక్కడక్కడ **bottle-necks** ఇంజనీర్లు ఉంచారు. ప్రాజెక్టును **complete** చేసినప్పటికిని, దానిని సద్వినియోగపరచుకోటానికి పూర్తిగా **cent percent efficient** గా ఉండేటట్లు చూచుకోటానికి, మనము దానిని మార్చుకోలేకపోయినాము. అక్కడ పెద్ద ప్రాజెక్టును కట్టించినను, దానికి ఎంతో డబ్బు ఖర్చుచేయవలసి వచ్చినను, ఆ నీటిని ఉపయోగించి లాభముపొందే అవకాశము ఉన్నప్పటికినీ, మనము దానిని ఉపయోగించుకోలేకపోతున్నాము అయితే అలాంటి **bottle-necks** ఎన్ని ఉంటాయో గాని వాటిని **re-model** చేయడమో, లేక **embankment level** ను **raise** చేయడమో జరిగితే మనము యింకా ఆ నీటిని

ఎక్కువగ ఉపయోగించుకొటానికి వీలు అవుతుంది ప్రాజెక్టు కట్టినప్పటినుంచి రైతులందరు రాత్రింబగళ్ళు ఎండ అనక వాన అనక, ఎముకలు విరుచుకొని రక్తము ధారపోశారు. ఆ భూములను ఎంతో బాగుచేసుకున్నారు. కాని వారికి చాలినంత నీరు వసతి కలుగలేదు. భూములు అన్నీ చాలామటుకు ఒక్కొక్కచోట fallow గా ఉన్నవి. మన ప్రభుత్వములో దేశములో ఆహార ధాన్యములకు కొరత ఏర్పడింది, ఉత్పత్తిని పెంచాలంటున్నారు. ఉత్పత్తిని పెంచండి, ఉత్పత్తిని పెంచండి అని గ్రామగ్రామాలకు వెళ్ళి చాటిస్తున్నాము. ప్రజలకు బోధిస్తున్నాము. ఆవిధముగ చెప్పుతున్నప్పుడు వారికి కొద్దో గొప్పో నీటి వసతిని కలుగజేస్తేగదా, వారు ఉత్పత్తిని ఎక్కువగ పెంచగలుగుతారు? ప్రభుత్వము ఈ విషయాన్ని గురించి శ్రద్ధ తీసుకోవడములేదు. ఏ ప్రాజెక్టు కోసము అయినా ఎక్కువ డబ్బు ఖర్చుచేసేటట్లయితే, నీటి వసతి కలుగచేస్తే, రైతులు పూర్తి విస్తీర్ణమును సాగుచేయటానికి పెంచుకోగలుగుతారు దానివల్ల వారు ఆదాయమును కూడా పెంపుచేసుకుంటారు. కాబట్టి ఇప్పుడు ఉంటున్న ప్రాజెక్టులనే మరింత ఎక్కువగ improvements చేసుకుంటే మరింత నీటి వసతి ఏర్పడుతుంది. తద్వారా రైతులు పండించటానికి ఉత్సాహవంతులు అవుతారు. ఆవిధముగ కాకుండా, ప్రతిచోట ఒక కొత్త ప్రాజెక్టును కట్టిస్తామని ఆరంభించి, దానికి డబ్బు అంతా వ్యయము చేయడము జరుగుతున్నది. అయితే ఈ క్రొత్త ప్రాజెక్టు ఎన్ని సంవత్సరాలకు ఫలితము నిస్తుందో అది ఆలోచించినట్లు లేదు. అది పూర్తి అయ్యేటప్పటికి ఏ ఇరవై, ముప్పై సంవత్సరములో పట్టుతుంది. అందాకా రైతులు మధ్యాధితో కాచుకొని ఉండి మనడము సబబుగా లేదు. కాబట్టి ప్రస్తుతము ఉన్న నీటివనరుల ప్రాజెక్టులు ఏవైతే ఉన్నవో అవన్నీ ముందు బాగుచేసేటట్లయితే ప్రస్తుతము దానివల్ల కొంత నీటిని అదనముగ ఉపయోగించుకుని ఉత్పత్తిని సాధించగలుగుతారని చెబుతున్నాను. కాని ప్రస్తుతము ప్రభుత్వము అవలంబించు విధానమువల్ల, ఈ ప్రాజెక్టులకు సంబంధించినంతవరకు, రైతులను ఏ విధముగాను సంతృప్తి పరచడము లేదు. ప్రజల కష్టములు తీరటము లేదు. కాని ప్రభుత్వానికి అయినా దీనివల్ల కీర్తి, ప్రతిష్టలు పెరుగుతున్నవా అంటే, అదికూడ కనిపించదు. ఈ ప్రాజెక్టుల విషయములో నేను ఒక్క సంగతి మనవి చేయదలచుకున్నాను. ప్రాజెక్టులక్రింద ఎంత డబ్బు అయితే ఖర్చు చేస్తున్నారో, దానివల్ల ఫలితాలను బట్టి నష్ట మెంత? లాభ మెంత? అనేదానికి statistics తీసుకుంటే, ఎంతో ధనము ఖర్చు చేసినటువంటి ఈ నిజాంసాగర్ ప్రాజెక్టు విషయము చెబుతున్నాను—వేసవికాలములో ప్రాజెక్టు reservoir లో నీటి కొరతవల్ల వేలకొలది ఎకరములలో చెరుకుపంటకు నీరు అందక, పంట నష్టపడిపోయింది. అదేవిధముగ వరిపంటకూడ నష్టపడిపోతున్నది. ఎందుకంటే **bottle necks**

ఉన్నందువల్ల కాలువల ద్వారా నీరు సరిగా సప్లయి కావడములేదు. అందువల్ల వారు నీటిని సక్రమంగా ఉపయోగించుకోలేక పోతున్నారు. అందువల్ల **Project Dam** వద్ద **carrying capacity** ను పెంచినట్లయితే ఇంకా అదనముగ నీరు సప్లయి చేయవచ్చు. ఇది చేయటానికి ఇంకా కొంతడబ్బు ప్రాజెక్టుకే ఖర్చు చేయడము మెరుగు అని తోస్తున్నది. క్రొత్త ప్రాజెక్టులకోసము పోయి అవి ఫలితములు యిచ్చినదాకా ఆగడము కష్టము. ఈ నిజాంసాగర్ ప్రాజెక్టు యొక్క **carrying capacity** ని ఎక్కువ చేస్తే, ఇప్పుడు సాగు అవుతున్నదని అనుకుంటున్న ఒక లక్షా, డెబ్బది అయిదు వేల ఎకరములలో అయ్యే సాగును ఇంకా లాభదాయకముగ చేసుకోటానికిగాని లేదా విస్తీర్ణము మరింత పెంచుకొని, పంట పండించటానికి గాని అవకాశములు కలుగుతాయి. కనీసం ఇంకా అదనముగ 40 వేల ఎకరములు అయినా సాగుకు తెచ్చుకోవచ్చు. ఇలాంటి అవకాశము రైతులకు కలుగజేయకపోతే, రైతులయందు ఈ ప్రభుత్వము చాలా నిర్దాక్షిణ్యముగ ఉంటున్నదని చెప్పవలసి ఉంటుంది.

మరొక విషయము. మనరాష్ట్రములో ఉన్న చిన్న చెరువులకు, కుంటలకు చాలామటుకు **breaches** అన్నీ ఏర్పడి శిథిలావస్థలో ఉన్నవి. చాలా సంవత్సరములుగా వాటికి **repairs** అనేవి లేకుండా ఉన్నవి. ఈ **breaches** సర్వసామాన్యముగ **sluice** వద్దనే ఏర్పడుతూ ఉంటాయి. **Sluice** వద్ద రాతి కట్టడమును, సిమెంటు కట్టడముతోను, దానిప్రక్కనే మట్టి కట్టడముతోను ఉండటమువల్ల అక్కడనే **breach** ఏర్పడటానికి అవకాశము ఉన్నది. ఈ సంగతి ఇంజనీర్లకు పూర్తిగా తెలుసు. అనుభవము ఉన్నవారికి కూడ తెలుస్తుంది. ఇది జరగకుండా ప్రభుత్వము ఏదైనా మార్గము కనిపెట్టలేకపోతున్నదా అని ప్రజలు, రైతులు అనుకుంటున్నారు. చెరువులకు **breaches** ఏర్పడకముందు ఏదైనా **preventive measures** తీసుకుంటారా అంటే, అవేవి కాన్పించవు. కాబట్టి వచ్చే వర్షాకాలములోగా, అలాంటి **breached tanks** బాగుచేయించాలని అంటున్నాను.

ఇకపోతే పోచంపాడు ప్రాజెక్టు, వస్తుంది వస్తుందని ఆ ప్రాంతపు ప్రజలు, రైతులు ఎంతో ఆశపెట్టుకొని ఉన్నారు. ఈప్రాజెక్టును గురించి ఒక్క ముఖ్యమైన విషయం చెప్పదలచుకున్నాను. ఈ పోచంపాడు ప్రాజెక్టుకోసం ఇప్పటికి ఎన్నో సంవత్సరములుగా ఆందోళన చేస్తున్నారు. 20 సంవత్సరముల నుంచి ఆ ప్రాజెక్టు వస్తున్నందువల్ల గ్రామాలు మునిగిపోతాయని, ఆ ప్రాంతం **develop** చేయకుండానే ఆగిపోయింది. రైతులుకూడ మునిగిపోయే ప్రాంతాన్ని ఎందుకు బాగుచేయవలె అని ఊరుకుంటున్నారు. ప్రభుత్వము చూస్తే, ఈ ప్రాజెక్టును త్వరలో పూర్తి చేయదు. రైతులుచూస్తే ఆదాయం పెంచుకోటా

నికి భూములకు **improvements** చేయటానికి **hesitate** చేస్తున్నారు. దీనివల్ల వారికి ఆదాయం పెరగడంలేదు. పెంచుకునే అవకాశములు తగ్గించుకున్నారు. దీనివల్ల ఆ ప్రాంతపు రైతులు సంధిగ్ధావస్థలో పడిపోయినారు. అసలు ఈ ప్రాజెక్టు వస్తుందో, రాదో అనే అనుమానముకూడా చాలామంది మనస్సులలో ఏర్పడిపోయింది. అచోట్లు **develop** చేసుకోగలిగినవారు కూడ ఈ ప్రాజెక్టు యొక్క ఆశలోపడి, బాగుచేసుకోవడములేదు. అక్కడ ఎన్నో చెరువులు, పుంతలు మరమ్మతు లేకుండా సంవత్సరాలకొలది పడి ఉన్నవి. ఇంకా కొన్ని **abandoned** స్థితిలో ఉన్నవి. ప్రాజెక్టు రాదు అని నిర్ధారణగా చెబితే అవి బాగుచేయించుకునే పరిస్థితికి ప్రయత్నిస్తారు ప్రభుత్వవిధానం చూస్తే, ప్రాజెక్టు పూర్తిచేయరు. రైతులను బాగుచేయరు. ఈవిధముగ ఉంటే, అక్కడ పేద రైతుల పరిస్థితి ఏమికావాలి? అక్కడ బ్లాక్సుకూడా ఇచ్చారు. కాబట్టి ఈ ప్రాజెక్టు విషయములో ప్రభుత్వము ఏదైనా ఒక ఖచ్చితమైన నిర్ణయం తీసుకుని, ఆ ప్రాజెక్టు వస్తుంది, రాదు అనేది **settled** గా చెప్పివేయండి. ఆ ప్రాజెక్టు కడితే సంతోషమే. వస్తుందంటే **welcome** చేస్తున్నాను.

"మీరు ప్రాజెక్టు కట్టితే మాకు సంతోషమే కాని మమ్ములను మరొక చోటికి మార్చండి, మాకు **compensation** ఇవ్వండి, మేము **settle** అయి పోతాము కాని మమ్ములను ఈ అవస్థలో ఉంచకండి" అని ఎన్నో మెమోరాండాలు మినిష్టరుగారికి వస్తున్నాయి, మా దగ్గరకి కూడా వస్తున్నాయి. ఇప్పుడది **medium** ప్రాజెక్టు అయింది. దానివలన 4 గ్రామాలు మునిగిపోయే అవకాశం ఉన్నది. దీని క్రింద **major project** తీసుకొంటే సుమారు 50 గ్రామాలు మునిగిపోవలసియుంటుంది. ఈ విషయాన్ని కూడా గుర్తించి, వాటికి తగు ఏర్పాటు చేయవలసిందని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. అయితే మన జల సంపదను మనము **efficient** గా వాడుకోవలెనంటే, మనకు నీటివసతి ఎంత కావలెనో అంతఉన్నది, అనుగ్రహం పరమాత్మునిది. అమెరికాలో, కెనడాలో, ఇంకా ఇతర ప్రాంతాలలో వ్యవసాయమును పెంపొందించుటకు నీటి వనరు లన్నింటినీ చాలా **exploit** చేస్తున్నారు. మన దగ్గర కూడా సాధనసంపత్తులు, అన్ని వనరులు ఉన్నాయి. కాని కొన్ని ఇబ్బందుల వల్ల మనం చేయలేక పోతున్నాము. కొద్ది **schemes** తీసుకొన్నా గూడా వాటిని పూర్తిగా చేయడం లేదు. అక్కడ కొంత, ఇక్కడ కొంత చేసుకొంటూపోయి, ఏది **complete** గా చేయకపోవడం వల్ల మన పేరు ప్రతిష్టలకు భిన్నంగా ప్రజలలో అభిప్రాయం ఏర్పడుతున్నది. రైతులలో సంతృప్తికరమైన వాతావరణం కలుగజేస్తే బాగుంటుంది. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు నా కృతజ్ఞతాభి వందనములు అర్పిస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం). అధ్యక్షా, ఆంధ్రదేశము ధాన్యాగారము అనేది అందరికి తెలిసిన విషయమే. సర్కారు జిల్లాలలో పండించేటటువంటి ఎక్కువ పంటను ఇతర ప్రాంతాలకు, ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నాము. అధికముగా ఎక్కువగా పండిస్తున్నటువంటి ఈ పంటలకు కావలసిన సౌకర్యాలు ఏర్పాటుచేయడం చాలా అవసరం. ప్రాణికోటికంతకు ఏవిధముగా సక్రమమైన ఆహారము, విసర్జన అవసరమో, ఈ పంటలవిషయంలో కూడా వాటికి సక్రమమైన నీటి సరఫరా, వచ్చినటువంటి మురుగునీరు పోయే దానికి సౌకర్యాలు కూడా కావాలి. మనము ఈనాడు కృష్ణా, గోదావరి, పెన్నా డెల్టా పరిస్థితి చూస్తే, అక్కడ మురుగునీటి విషయంలో ప్రభుత్వము చాలా అశ్రద్ధచేసిందని చెప్పక తప్పదు. కాని మంత్రిగారు ఇచ్చిన note లో ఒక సంతోషకరమైన వార్త ఉన్నది. అక్కడ ఉన్నటువంటి శాసనసభ్యులు అందరు ఆందోళనచేసిన ఫలితంగా గాని, ప్రభుత్వం గుర్తించడం వల్ల గాని, లేక గతసంవత్సరం శె. వి. నరసింగరావుగారు ప్రతిజిల్లాకు వచ్చి, ఆయా జిల్లాలలో ఉండే M.L.A. లను, irrigation లో అనుభవం ఉన్నటువంటివారిని పిలిపించి conferences పెట్టించి, చర్చించిన ఫలితం వల్లగాని, ప్రత్యేకించి ప్రతిసర్కారు జిల్లాలోను వచ్చినటువంటి మురుగు నివారణ స్కీములు వెంటనే అమలుజరపాలని అన్నారు. అందుకు గాను ఈనాడు ఒక Superintending Engineer తో కూడినటువంటి Circle ను sanction చేయడానికి ప్రభుత్వము నిర్ణయం తీసుకొన్నందుకు చాలా సంతోషం. ఈనాటికైన వారికి ఆ సౌకర్యం కలగచేస్తున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. దీనివలన ఈనాడు మురుగునీటి నివారణస్కీములకు తగినటువంటి ప్రోత్సాహంకూడ కలుగుతుందని అభిప్రాయపడుతున్నాను. అందులో ముఖ్యంగా కృష్ణాజిల్లాలో బుడమేరు మురుగునివారణ scheme చాలా ప్రధానమైనస్కీముగా తయారయింది. ఈస్కీము విషయంలో మొట్టమొదట అక్కడ ప్రాజెక్టు కావాలా లేదా అని చాలా తికమకలో పడినప్పటికినీ, దానిని మూడుగా విభజించి, Budameru Project అని diversion scheme అని, కడకట్ల స్కీము అని, మూడు రూపాలలో చేశారు. వాటిలో కడకట్ల స్కీము. Diversion scheme చాలావరకు అమలు జరుగుతున్నాయి. Diversion scheme పూర్తి అయింది. కడకట్ల స్కీము చాలా వరకు జరిగింది. కాని, ఈ బుడమేరుకు ప్రాజెక్టు scheme కూడా అవసరమైనదని, దానినికూడా పరిశీలించవలెనని మంత్రిగారిని కోరుతున్నాను. దానివల్ల 13 వేల ఎకరాలు సాగులోకి రావడానికి అవకాశము ఉన్నది. ప్రత్యేకంగా మెట్టప్రాంతాలలో, ఎటువంటి నీటి సౌకర్యములు లేనిచోట ఇది సాధ్యమవుతుంది. ఈ స్కీములు తీసుకొనడముద్వారా క్రిష్ణాజిల్లాలో 40 వేల ఎకరాలకు శాశ్వతమైనటువంటి మురుగు నివారణ సౌకర్యాలు ఏర్పడుతాయి. కొత్తే

రులో కనీసం 20 వేల ఎకరాలు అదనంగా సాగులోకివచ్చే అవకాశం ఉంటుంది. ఉప్పుటేరుకూడా widen చేయడం జరుగుతున్నది. కాబట్టి కృష్ణాజిల్లాకు సంబంధించినంతవరకు, శాశ్వతమైన మురుగునీటి నివారణ సౌకర్యం ఏర్పడుతుందని నేను అభిప్రాయపడుతున్నాను. ఈ విధంగా చేసినప్పుడు, కృష్ణాజిల్లాలో అదనంగా పండించడానికి అవకాశము ఉంటుంది. ఈనాడు కృష్ణాజిల్లాలో సాగు అవుతున్నటువంటి 11, 12 లక్షల ఎకరాలలో మంచి ఫలితాలను మనం పొందగలుగుతాము కనుక బుడమేరు ప్రాజెక్టును పరిశీలించవలసిందని మంత్రిగారిని కోరుతున్నాను. తరువాత ఇంకొక చిన్నవిషయమువుంది. ఇప్పుడు కొల్లూరు దగ్గర diversion పూర్తి అయింది. ఇదివరకు ప్రాజెక్టు కట్టాలని అనుకొన్నప్పుడు, నందిగామ దగ్గర కట్టాలని అనుకొన్నారు. నందిగామకు కొల్లూరుకు మధ్య 7 మైళ్ళదూరము ఉన్నది. ఇక్కడమాత్రము కట్టలులేవు. ఈ కరకట్టలు అన్నికూడా జమీందారీ ప్రాంతాలలో ఉండినటువంటివి పోయినాయి. జమీందార్లుపోయి చాలా కాలమైంది. వారితోబాటు ఈ కరకట్టలు కూడా గవర్నమెంటు క్రిందికి వచ్చిన తరువాత, 10 సంవత్సరాలైనా, వాటిమీద మన్నుపోయలేదు. అందువల్ల ఈ కరకట్టలు పూర్తిగా కొట్టుకొని పోయినాయి అక్కడ ఉన్నటువంటి 7, 8 గ్రామాలకు రక్షణలేకుండా పోయింది. కాబట్టి ఆ కరకట్టలనుకూడా పోయాలని కోరుతున్నాను. ఇవి Special Chief Engineer, వెంకటకృష్ణయ్యర్‌గారు స్వయంగా చూశారు. వారుకూడా దీనిని ఒకప్పుడు పరిశీలన చేయడానికి అంగీకరించారు. కృష్ణాజిల్లాలో ఇంకా తమ్మిలేరుప్రాజెక్టు ఒకటి ఉన్నది. దీన్ని గురించి చాలాకాలంనుంచి అనుకోవడం జరుగుతున్నది. నాగార్జునసాగర్ Dam కట్టినప్పటికి కూడా తమ్మిలేరు ప్రాజెక్టువలన ప్రమాదమేమీలేదు. అది కావాలని అందరు కోరినదే. కాబట్టి దానినికూడా ప్రభుత్వం వారు తీసుకొన్నట్లయితే అటు కొల్లేరుకువచ్చే ముంపుకూడా తొలగించడానికి అవకాశం ఉంటుంది. కనుక దానినికూడా తీసుకోవలెనని కోరుతున్నాను. అదే విధంగా, కృష్ణాజిల్లాలో, గన్నవరం, దివి, బందరు తాలూకాలకు సంబంధించినటువంటి గుండేరుస్కీము ఒకటి ఉన్నది. ఇదికూడా మురుగునివారణ స్కీము. కాబట్టి, దీనినికూడా వెంటనే తీసుకొనవలెనని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కైకలూరు, గుడివాడ తాలూకాలకు సంబంధించి ఒక drain ఉన్నది, ఇవన్నీ కూడా చాలా ప్రమాదకరమైన drains గా తయారవుతున్నాయి. వేలకొలది ఎకరాలను ముంచివేసి పంటలకు నష్టం కలిగిస్తున్నాయి. కాబట్టి మాగాణి ప్రాంతాలలో ఉన్నటువంటి మురుగు drains విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలెనని కోరుతున్నాను. ఈ పెద్ద drains తో పాటు, చిన్న drains విషయంకూడా ఈ సందర్భంలో చెప్పాలి. జమీందార్లు పోయారుగాని, జమీందారీ డ్రైనేజిన్స్ అని వారిపేరుతో ఉన్నటువంటి drains అన్నీ అలానే

ఉన్నాయి. వీటి విషయంలో **Revenue Department** వారు, **P. W. D.** వారు, మాకు సంబంధంలేదంటె మాకు సంబంధంలేదని ఇద్దరూ చేతులు కట్టుకొని కూర్చొంటున్నారు. జమీందార్లు పోయినప్పటికినీ కూడా, ప్రభుత్వము వీటిని **take-up** చేసి మరమ్మతులు చేయడంలేదు. చెల్లంకులపాడు **drains** అని ముంతప్పచెరువు అని అటువంటి **drains** అనేకం ఉన్నాయి. ఈ **drains** విషయంలో ప్రభుత్వం అశ్రద్ధ చేయడంవల్ల ప్రతిసంవత్సరం వందలకొలది ఎకరాలకు నష్టం కలుగుతున్నది.

ఈ విషయం **P. W. D.** వారు, **Revenue Department** వారు అందరు అంగీకరించినప్పటికీ, వాటిని బాగుచేయడానికి ఎవరూ శ్రద్ధ తీసుకోవడం లేదు. ఏ డిపార్టుమెంటుతో చెప్పుకొన్నా, అది మాదికాదు అని చెప్పుతున్నారు. ఈ విధానము సరియైనది కాదు. వీటిని వెంటనే తీసుకొనవలెనని కోరుతున్నాను. క్రిష్ణాజిల్లాలో నందిగాము, బెజవాడ, తిరువూరు, నూజివీడు ఇవన్నీ మెట్ట తాలూకాలు. ఇక్కడ చాలా స్కీములు ఉన్నాయి. ఈ స్కీములన్నిటినీ కూడా అమలు జరుపవలసిందని కోరుతున్నాను. మంత్రిగారు ఈ మధ్యన ఆ ప్రాంతానికి వచ్చినప్పుడు, ఆ విషయాలు వారితో చెప్పాను. ఆ స్కీములన్నీకూడా పరిశీలనలో ఉన్నాయి వాటన్నింటినీ తీసుకోవలసిందని కోరుతున్నాను. నందిగామ తాలూకాలో, అట్లాగె అప్పరాజు **tank** ఇంకా ఇతర స్కీములుకూడా ఉన్నాయి. వీటన్నింటిపైకి ప్రధానమైన స్కీము తిరువూరు తాలూకాలో రాకెట్టుస్కీము అని ఒకటి ఉన్నది. ఈ విషయంలో 4, 5 సంవత్సరాలుగా పూర్తిగా పరిశీలన జరిగింది. తొందరగా దానికి **amount sanction** చేయవలెనని విజ్ఞప్తి చేయడం జరిగింది. గత సంవత్సరం మంత్రిగారు **Irrigation Conference** లో దానిని తప్పకుండా **sanction** చేస్తామని వాగ్దానం చేశారు. ఇంజనీర్లుకూడా దానికి అంగీకరించారు. కనీసం ఇప్పుడున్న మంత్రిగారైనా ఆ స్కీమును మంజూరు చేస్తారని ఆశిస్తున్నాను. ఈ స్కీము వచ్చినప్పటికీ కూడా, నాగార్జునసాగర్ తో దీనిని **link up** చేయడానికి **scope** ఉన్నదని ఇంజనీర్లు అంగీకరించారు. కాబట్టి దీనినికూడా తీసుకోవలసిందిగా కోరుతున్నాను. తరువాత **Irrigation Consultative Committee** సక్రమంగా నడవడంలేదు. వీటిని సక్రమంగా జరిపించేటట్లు చూడవలసిందని కోరుతున్నాను. తరువాత గత సంవత్సరం ప్రత్యేకించి మంత్రిగారు ప్రతి జిల్లాకు వెళ్ళి **Irrigation Conferences** జరిపి ప్రజలలో ఎంతో ఉత్సాహం కలుగజేసి, ఆ యా చోట్ల స్కీములు సేకరించారు. అదేవిధంగా ఈనాడు కూడా, మంత్రిగారు అటువంటి ప్రయత్నం చేస్తే, ప్రజలు ఎక్కువపంట పండించడానికి, స్కీముల విషయంలో శ్రద్ధ తీసుకోడానికి, పనులు త్వరగా జరగడానికి అవకాశ

ముంటుందని మనవిచేస్తున్నాను. కనుక వీటిపైన వెంటనే చర్య తీసుకోవాలని ఆశిస్తున్నాను. అందులో నూజివీడు తాలూకాలో చాలా చెరువులు ఉన్నాయి. వీటిలో ఒక చెరువు తెగిందంటే, అన్ని చెరువులు తెగుతాయనేది నిర్వివాదాంశము.

చెరువులు **interlinked** గా ఉన్నవి. వర్షం కురిసి ఒక చెరువు తెగితే అన్ని చెరువులు తెగకుండ ఉండేట్లు వీటన్నిటిని పరిశీలించి ఒక ప్లాన్ తయారు చేసి, బాగుచేయించ కోరుతున్నాను. నందిగాము తాలూకాలో వాగులు ఉన్నవి. మున్నేరు, కట్టలేరు ఉన్నవి. అక్కడ ఎలక్ట్రిసిటీ స్కీములు కావాలి. చిన్న వాగులూ ఉన్నవి, **Bunds** కట్టుకొని సాగు చేసుకొంటామని చెబుతున్నారు. ఒక్కొక్క దానికి నాలుగువేలు, అయిదువేలు ఖర్చుపెట్టి రెండు అడుగులు మూడు అడుగులు ఎత్తు **bunds** కట్టుకుంటే నీటి లెవెల్ పెరుగుతుంది. కొన్ని వందల ఎకరాలు సాగుచేయవచ్చును. నందిగామ తాలూకాలో ఊటవాగులకు **bunds** కట్టి సాగుచేసుకొనుటకు ప్రయత్నం చేస్తుంటే, పర్మిషన్ లేకుండా చేస్తున్నారని రెవిన్యూవారు వచ్చి, **P. W. D.** వారు వచ్చి, పెనాల్టీస్ వేస్తామని అంటున్నారు. ఆవిధంగా పెనాల్టీస్ వేయకుండ **G. O.** లు మార్పించాలని కోరుతున్నాను. నాకు ఈ అవకాశం యిచ్చినందుకు నమస్కరిస్తూ విరమిస్తున్నాను.

***శ్రీ బి. రామారెడ్డి :** అధ్యక్షా, ఇర్రిగేషన్ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ పద్దును బలపరుస్తూ, మా ప్రాంతానికి సంబంధించిన కొన్ని విషయాలు వారి దృష్టికి తేదలచుకొన్నాను. కడపజిల్లా బద్వేల్ తాలూకాకు సంబంధించి ఏ పెద్ద ప్రాజెక్టులవల్ల లాభము కలిగే పరిస్థితులు లేవు. మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులవల్ల లాభం ఉన్నది మంత్రిగారు ఇచ్చిన రిపోర్టులోని ఈ క్రింది మాటల వలన, వారు వాస్తవ పరిస్థితులు గమనించినారనేది అర్థం అవుతుంది "నీటి వనరులకు చిన్నపథకాలు చాల ప్రయోజనంగా ఉన్నవి. ఆహారోత్పత్తి వెంటనే జరుగుతుంది. స్థానిక అవసరాలను పూర్తిగా వినియోగించుకోగలుగుతాము" అన్నారు. అది యదార్థమైన విషయము. కోట్లకొలది ఖర్చుపెట్టి కట్టే పెద్ద ప్రాజెక్టులు ఎప్పటికో ఫలితాలనిస్తే, మైనర్ ఇర్రిగేషన్ ప్రాజెక్టులు నాలుగయిదు మాసాలలో, లేక ఒక సంవత్సరములో పూర్తిచేసుకొని సద్యఃఫలితాలను పొందుటకు అవకాశం ఉన్నది. ఇప్పుడున్న పనులు నిర్వహించడము, శిథిలమైన వాటిని ఉద్ధరించడం, క్రొత్తవాటిని నిర్మించడం, అని మూడు భాగాలుగా విభజించారు. మధ్యతరగతి ప్రాజెక్టుల విషయమై ప్రస్తావిస్తూ కడప జిల్లాలో ఎగువ సగిలేరు ప్రాజెక్టువల్ల రాచర్ల చెరువుద్వారా చేయవలసిన సప్లయి కాలవ పథకము వదిలివేయవలసి వచ్చింది అన్నారు. అది రాజుపాలెం రాచెర్వు అని ఉండాలి, ఎగువసగిలేరునుంచి కనపాడు రాచెర్వు. ఈ విషయమై

దాదాపు 6, 7 సంవత్సరాలనుంచి చెప్పుకొంటున్నాము. ప్రతి సంవత్సరం ఆ చెర్వుక్రింద పొందుపోతోంది. చీఫ్ ఇంజనీర్‌గారు వచ్చినప్పుడు, మంత్రులు వచ్చినప్పుడు చెప్పాము. 6 అడుగులు కట్టాలని, 3 అడుగులు కట్టాలని, 1½ అడుగులు కట్టాలని ఈ విధంగా 7, 8 సంవత్సరానుంచి నడుస్తూంది. చీఫ్ ఇంజనీర్‌గారు కలుసుకుంటే 1 సంవత్సరంలో అయ్యేవని, ఇంతవరకు చేయక పోవడము చాల శోచనీయమైన విషయం. 1½ అడుగులయినా ఈ సంవత్సరమైన ఆ పని పూర్తిచేస్తారని ఆశిస్తున్నాను.

మడేరు ప్రాజెక్టు విషయం, చీఫ్ ఇంజనీరుగారిక, మంత్రిగారికి అనేక సార్లు చెప్పాము. మళ్ళీ చెబుతున్నాను. ముఖ్యంగా ఈ మంత్రిగారు ఒకదాని యందు నమ్మకం కలిగి ఆ పనిని చేపట్టినపుడు ఎంతో పట్టుదలతో ఉత్సాహంతో చేస్తారు. సరైన శ్రద్ధవహించి ఈ మడేరు ప్రాజెక్టును తీసుకోవాలని కోరు తున్నాను. ఇది 6, 7 చెరువులకు నీరు యిస్తుంది. **Indirect** గా అనేకనూర్ల బావులకు నీటి **level** ఎక్కువ చేస్తుంది. నీటివసరులు లేక సగిలేరు పడమటి దిశకు ఉన్న జనాభా చాల బాధపడుతున్నారు. దానినికూడ త్వరగా శాంక్షను చేయించి మూడవ ప్రణాళికలో చేర్పిస్తారని ఆశిస్తున్నాను. మూడు రోజుల నాడు నా ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రిగారు చెప్పారు. తడుగువాగు ప్రాజెక్టు గురించి తాత్కాలింగా విరమింపబడిందని చెప్పారు. దీని కథ చాల ఉన్నది. ఈ ప్రాజెక్టు కొరకు దాదాపు 8 సంవత్సరములనుంచి ప్రత్యేకంగా పోరాడుతున్నాము. దానికి లోయర్ సగిలేరు దెబ్బతింటుందని సాకు చెబు తున్నారు. కాని దీనిని చాలమంది **P. W. D.** ఆఫీసర్ను ఆమోదించారు. సగిలేరు దెబ్బతింటుందనేది అటుంచి, అది సగిలేరుకు ఆలయంగా ఉంటుందని కూడ అన్నారు. దాదాపు 4 లక్షల చిల్లర ఖర్చుపెట్టితే రెండువేల ఎకరాలు సాగు అవుతుంది. దాదాపు 10 నిరంతరం క్షామంతో కష్టపడుతున్న గ్రామము లకు మేలు చేకూరుస్తుంది. ఇటీవల ప్రభుత్వాన్ని కోరితే **investigation** చేశారు. ఈ సంవత్సరం కొద్ది వర్షముతో సగిలేరు నిండింది. తడుగువాగు ప్రాజెక్టు కట్టితే సగిలేరుకు దెబ్బ తగలదు. ఒక **fill - up** తో సరిపోతుంది అనే అభిప్రాయానికి వచ్చారు. ఇది **S. E. Office** లో ఉన్నది. చీఫ్ ఇంజనీరు ఆఫీసుకు రాబోతోంది. మంత్రిగారు ఆలోచించాలి.

తడుగువాగు, మడేరు ప్రాజెక్టు కట్టితే సగిలేరు పడమటి భాగములో వరి అన్నానికి మొగంవాచిఉన్న ప్రజానీకానికి ఆ తాలూకాలోని 60 వంతుల ప్రజానీకానికి మేలుచేసిన వారవుతారని మనవి చేసుకొంటున్నాను.

లోతువాగు ప్రాజెక్టు, సగిలేరుకు దెబ్బతగులుతుందని విడిచారు, అది **investigate** చేశారు. ప్రభుత్వానికి **return** ఎక్కువగానే వస్తుందని అభి

ప్రాయ పడినారు. ప్రజానీకానికి చేపకరపుని అనుకొన్నారు. సాగేరు ప్రాజెక్టు అడ్డంకిగా తీసుకొని ప్రజానీకాన్ని పోరుపట్టి, ఇవి మానివేయకుండ చూడాలి. పేద ప్రజానీకం వెంకరవిని మడేరు, తడుకవాగు, లోతువాగు, ఈ చిన్నచిన్న ప్రాజెక్ట్సు వెంటనే శాంక్షన్ చేయాలని కోరుతున్నాను. మంత్రి గారు శ్రద్ధ వహించి అవమపతుం మూడవ ప్రణాళికలో చేర్పించాలని కోరుతున్నాను. ఈ సంవత్సరం రాజుపాలెం రాచెర్ల కలసపాడు చెరువు అయినా తీసుకొంటామన్నారు. అవి ఈ సంవత్సరం తీసుకొని మిగతా ప్రాజెక్ట్సుకూడ త్వరలో తీసుకొని ప్రజానీకానికి సహాయము చేస్తారని ఆశిస్తూ నాకు ఈ అవకాశము యిచ్చినందులకు తమకు ధన్యవాదములు అర్పిస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ కె. రామచంద్రారెడ్డి (రామన్నపేట) : అధ్యక్షా, ఈ ఇర్రిగేషన్ పద్దు మీద నల్లగొండ జిల్లాలోని నీటివనర్లు గురించి చెప్పదలచాను. మైనర్ ఇర్రిగేషన్ ప్రాజెక్ట్సు గురించి ప్రభుత్వం ప్రతిసారి అసెంబ్లీలో హామీలు ఇస్తూ కొంటూ వస్తోంది. మైనర్ ఇర్రిగేషన్ వర్క్సు ప్రాముఖ్యత ప్రభుత్వం గుర్తించింది. వెంటనే అమలుపరుస్తామని చెప్పారు. సెమినార్ జరిగిన సందర్భంలో ఒక పుస్తకం యిచ్చారు. దాని ప్రకారం నల్లగొండ జిల్లాలో 652 **breached tanks** ఉన్నవి. 10 ఎకరాలలో నుంచి 200, 300 ఎకరాలవరకు తెగిన చెరువులు ఉన్నవి. వాటి క్రింద ఆయకట్టు 39,670 ఎకరాలు సాగులోకి రావలసి యున్నది. ఇంత విశాలమైన ప్రదేశం సేద్యంలోకి తేవడానికి ఆ జిల్లాలో మైనర్ ఇర్రిగేషన్ చాల ప్రధానమైనది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు వల్ల మిర్యాలగుడెం తాలూకాలో కొంతభాగం, హుజూర్‌నగర్ కొంత తప్ప అన్ని తాలూకాలకు నీరు రాదు. మైనర్ ఇర్రిగేషన్ వర్క్సుకు ప్రాధాన్యం ఇవ్వాలి. కాని ఈ పనులు అమలు పరచడానికి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని భావించవలసివస్తోంది.

అట్లాకాకుండా ప్రతితాలూకాకు ఒక కమిటీని వేసి, ఆ తాలూకాలో ఉన్న తెగిపోయిన చెరువులను బాగుచేసి ఎక్కువ భూమిని సేద్యంలోకి తీసుకు వచ్చే ప్రయత్నం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తెగిపోయిన చెరువులను మరమ్మతుచేసే కార్యక్రమం ప్రభుత్వం వెంటనే పూర్తి చేయవలసిన అవసరమువుంది. తెగిపోయిన చెరువులను మరమ్మతు చేయటమేగాక, కొత్తగా తీసుకోవలసిన చెరువులుకూడ ఉన్నవి. మా జిల్లాలో మూసినదిపోతుంది. దాని మీద 21 ఆనకట్టలు ఉన్నవి. సంగెందగ్గరవున్న భీమలింగము కట్టను ఎక్కువ వెడల్పు, ఎత్తు చేసినట్లయితే ఆరేడు గ్రామాలలో కొన్నివేల ఎకరాల భూమి సాగులోకి వస్తుంది. దీనిని గురించి ప్రభుత్వదృష్టికి తీసుకువచ్చినప్పటికీ, ప్రభు

త్వము ఆ పనిని తీసుకోలేదు. మా రామన్నపేట తాలూకాలో బిక్కేరు చెరువు కట్టవలసిందిగా ప్రభుత్వాన్ని కోరటం జరిగింది. మోత్కూరు, పాటిమల్ల, అడ్డగూడూరు గ్రామప్రజలు ప్రభుత్వందగ్గర మూడువేలు, ఐదువేల రూపాయలు డిపాజిట్ చేశారు. ప్రభుత్వం సర్వేకూడ చేసింది. కాని ప్రభుత్వం ఆ పని తీసుకోలేదు. "క్రింద సూర్యాపేట ప్రాజెక్టు కట్టబడుతోంది; అక్కడ నీరు సరిపోతుందోలేదో" ననే దృష్టితో దానిని ఆపివేసినట్లు తెలుస్తోంది. కాని అక్కడ పోలెడంత నీరు ఉన్నది, విశాలమైన భూమి సేద్యంలోకి వస్తుందని చెప్పి, సూర్యాపేట ప్రాజెక్టు కడుతున్నారు. 1954 లో సూర్యాపేట ప్రాజెక్టు నిర్మాణము మూసినదిమీద ప్రారంభించబడింది. 1956 వ సంవత్సరము అఖరుకు ఆ ప్రాజెక్టు నిర్మాణము పూర్తిచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాని ఆ ప్రాజెక్టు నిర్మాణము ఇంతవరకు పూర్తి కావింపబడలేదు. ఆ ప్రాజెక్టు నిర్మాణము ప్రారంభించి ఆరు సంవత్సరాలు అవుతున్నది. ఆ ప్రాజెక్టు క్రింద 40 వేల ఎకరాల భూమి సేద్యంలోకి వస్తుందని ప్రభుత్వ అంచనా, దానిని పూర్తి చేసినట్లయితే ఆ విధంగా సాగులోకి భూమి రావలసి ఉంటుంది. అక్కడ రెండు కాలవలక్రింద అయిదువేల ఎకరాలకంటె ఎక్కువ భూమికి నీరు యివ్వటంలేదు. అక్కడ భూమికి నీరు ఇవ్వకపోవటంవల్ల పంటలు ఎండి పోతున్నవి. ఆప్రాజెక్టును ఆలస్యం చేయకుండా మూడు సంవత్సరాలలోపల పూర్తిచేస్తామని అన్నారు. 1958 వ సంవత్సరం మే నెలనాటికి పూర్తి చేస్తామన్నారు. 1958 వ సంవత్సరం గడిచిపోయింది. 59 వ సంవత్సరం పోయింది. 1960 వ సంవత్సరం వచ్చింది. దీనివల్ల ప్రభుత్వంఎడల ప్రజలలో అనుమానం కలుగుతోంది. ఇంత చిన్న పనులుకూడ ప్రభుత్వం పళ్ళూగరబడి చేస్తున్నదని ప్రజలు భావిస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే శ్రద్ధతీసుకొని ఆ చిన్న ప్రాజెక్టును పూర్తిచేస్తే తక్షణం 40 వేల ఎకరాలభూమి సేద్యంలోకి వస్తుంది అని మనవిచేస్తున్నాను. దేవరకొండ తాలూకాలో డిండిప్రాజెక్టు ఉన్నది. దానిని నైజాంప్రభుత్వం కాలంలో ప్రారంభించారు. దానిక్రింద 15 వేల ఎకరాలకు నీరు ఇవ్వబడింది. ప్రభుత్వం వేసిన అంచనాకంటె తక్కువ భూమికి నీరు ఇవ్వబడింది. ఆ ప్రాజెక్టుక్రింద ఇంకా ఆరేడువేల ఎకరాలభూమి పడావ్ పడిఉంది. అక్కడ కాలవతీశారు. కాని అభూమికి నీరు ఇవ్వటంలేదు. దానికి కారణం ఏమిటో నాకు తెలియటంలేదు. అక్కడ కట్టలఎత్తు తగ్గించారా? తక్కువనీరు వస్తోందా? కాని నీరుమాత్రం బాగానే వస్తున్నదని అక్కడి ప్రజలు అనుకొంటున్నారు. ప్రభుత్వంవేసిన అంచనాప్రకారం మొత్తంభూమికి నీరు ఇచ్చేదానికి ప్రభుత్వం గట్టిగా ప్రయత్నించాలని కోరుతున్నాను. భువనగిరి తాలూకాలో గణమళ్ళచెరువు ఉంది. అది మొదటి పంచవర్ష ప్రణాళికలో శాంక్షన్ చేయబడింది. అది మైనర్ ఇరిగేషన్ స్కీము క్రింద శాంక్షన్

చేయబడింది. పనికూడ ప్రారంభించారు. కాని కంట్రాక్టర్ ఒక సం త్సరం పనిచేసి చనిపోయాడు. తిరిగి ఆపని జరగలేదు. ఆ చెరువు తీసు కొంటే దాదాపు కొన్ని వందల ఎకరాలు సేద్యంలోకి వస్తుంది. ఆ ప్రాంతంలో పల్లెకాల్వలు ఉన్నవి అందులోకి నీరు ఉండ వచ్చి ఎక్కువ భూమి సేద్యం అయే అవకాశం ఉంటుంది. నా నియోజకవర్గం రాపన్న పేట తాలూకాలో మానాంపల్లి చెరువు ఉన్నది. దానికి గండి పడింది. హైదరాబాదు గవర్నమెంట్‌లో పి. డబ్ల్యు. డి. మంత్రిగా ఉన్న మెల్లోటె గారు 80 వేల రూపాయలు శాంక్షన్ చేశారు. తర్వాత మంత్రిగా వచ్చిన మొహదీనవాజ్‌జంగ్ గారు సర్వే చేయించారు. పని ప్రారంభిస్తా మన్నారు. కాని ఇంతవరకు ఆ పని ప్రారంభించబడలేదు. ఆ చెరువు లోతట్టు భూమికి అక్కడి ప్రజలకు నష్టపరిహారము ఇవ్వవలసివస్తుందని భావించి, ఆ పనిని ప్రారంభించకుండా ఉన్నారు. దానినికూడ వెంటనే తీసుకోవాలని ఈ ప్రభు త్వాన్ని కోరుతున్నాను. కట్టెలిచెరువు ఉన్నది. అదికూడ తెగిపోయిన చెరువు. ఆ గండిని పూడ్చవలసి ఉన్నది. ఆ చెరువును మరమ్మత్తు చేస్తే, 200 ఎకరాల భూమి సేద్యంలోకి వస్తుంది. అదికూడ సర్వే చేయబడింది. అక్కడ రైతులకు నష్టపరిహారం ఇవ్వవలసివస్తుందనే దృష్టితో, ఆ పని ఆపుచేయటం సమంజసం కాదు. మంత్రిగారు రెవిన్యూబోర్డువారితో ఆలోచించి, ఈ సమస్యను తొంద రగా పరిష్కారం చెసి, ఆ పని పూర్తి చేయించాలని మంత్రిగారిని కోరు తున్నాను. మైనర్ ఇరిగేషన్ గురించి ప్రభుత్వం కొన్ని లెక్కలు చూపిస్తూ, ఒక పుస్తకం ప్రచురించింది. అందులో—ఆంధ్రప్రదేశ్‌లో 31,647 చెరువులు ఉన్నట్లు, అందులో 6,976 చెరువులు రిపేర్ చేయాలని నిర్ణయించినట్లు, తెలుపబడింది. వాటిలో 2764 మాత్రమే పూర్తి చేయబడ్డాయి. మిగతావికూడ వెంటనే రిపేర్‌చేసి, పూర్తిచేయాలి. మైనర్ ఇరిగేషన్ క్రింద ఎంత భూమి అయితే నాగులోకి పూర్తిగా తీసుకురావచ్చునో, అంత భూమిని వెంటనే తీసుకురావటానికి ప్రభుత్వం గట్టిగా ప్రయత్నించాలి. ప్రభుత్వం ఈ విషయా లను తీవ్రంగా ఆలోచించి, మైనర్ ఇరిగేషన్ గురించి ఒక ప్రత్యేకమైన పథకం వేసి, అమలులో పెట్టటానికి పూనుకోవాలని మనవిచేస్తున్నాను. దీని ద్వారా మన రాష్ట్రంలో విశాలమైన భూమి సేద్యంలోకి వస్తుంది. దానివల్ల మన ప్రజానీకానికి లాభము చేకూర్చినవారు అవుతారు. దానివల్ల ఇంకా అధికంగా పంట పండే అవకాశము ఉంటుంది కాబట్టి ప్రభుత్వము మైనర్ ఇరిగేషన్ ఎడల అవలంబిస్తున్న నిర్లక్ష్య భావాన్ని వదలి, మైనర్ ఇరిగేషన్ వర్క్సపై శ్రద్ధ వహించి, వెంటనే అమలుజరపాలని మీ ద్వారా మంత్రిగారికి మనవిచేస్తూ, నా ఉపన్యాసాన్ని ముగిస్తున్నాను.

*శ్రీమతి శాంతాబాయి (కల్వకుర్తి - జనరల్) అధ్యక్ష మహాశయా, మాననీయులగు ఇరిగేషన్ మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండ్స్ బలపరుస్తూ కొన్ని విషయాలు మీ ద్వారా మంత్రిగారి ఎదుట పెట్టదలచుకొన్నాను. అచ్చంపేట తాలూకా నా నియోజకవర్గము. అక్కడ ఎటువంటి పరిస్థితులు ఉన్నవో అందరికీ తెలుసు. అచ్చంపేట తాలూకా, కల్వకుర్తి తాలూకాలలో నీటివసతులు లేక, అక్కడి ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారు. అక్కడ ఉన్నవారు చెంచు, లంబాడి, కోయ ప్రజలు. వారు నీరులేక చాలా బాధలు పడుతున్నారు. మూడు సంవత్సరాలనుండి, ప్రతి బడ్జెట్ సెషన్‌లోను నేను ఆందోళన చేస్తూనే ఉన్నాను కాని అక్కడి ప్రజలకు నీటిసౌకర్యాలు కలుగచేయడంలేదు. అక్కడ ఆఫీసర్స్ గేలరీలో కూర్చున్న ఇంజనీర్ హోర్డికర్‌గారికి మా ప్రాంతంలో ఉన్న పరిస్థితులు బాగా తెలుసు. నేను అనేక కాన్ఫరెన్స్‌లలో వారికి చెప్పటం జరిగింది. మా ప్రాంతంలో నీరులేక ప్రజలు చాలా కష్టపడుతున్నారు. బేక్‌వర్డ్ ఏరియాస్ వారికి సౌకర్యాలు కలుగచేస్తామంటారు. మా ప్రాంతంలోని ప్రజలు చాలా వెనుకబడి ఉన్నారు. అక్కడ ముందు ఏ పనులు తీసుకోవాలి? తరువాత ఏ పనులు తీసుకోవాలి? అన్న విషయంలో బాధపడకుండా, ఇంజనీర్స్ స్వయంగా మా అచ్చంపేట తాలూకాకు వచ్చి చూసి అక్కడ అవసరమైన పనులు చేయాలని కోరుతున్నాను. అచ్చంపేటలో మర్వానులు చెరువు ఉంది. ప్రతి సంవత్సరం దానికి అక్కడి ప్రజలు కట్టలు కడతారు. కాని వర్షం పడినపుడు ఆ కట్టలు కొట్టుకపోతాయి. దానివల్ల వారు చాలా కష్టపడుతున్నారు. దానిని ప్రభుత్వం మరమ్మత్తు చేయాలి. అక్కడి ప్రజలు కంట్రిబ్యూషన్ ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నారు. ప్రజలు కంట్రిబ్యూషన్ ఇవ్వకపోతే నేను స్వయంగా కంట్రిబ్యూషన్ కడతానని మంత్రిగారికి చెబుతున్నాను. "ప్రభుత్వంమీద ఆధారపడి ఉండకూడదు; ప్రజలు కూడ కొంత కంట్రిబ్యూషన్ ఇవ్వాలి" అని అంటున్నారు కాబట్టి, మా ప్రజలు ఇవ్వకుండా ఉంటే నేనే స్వయంగా కంట్రిబ్యూషన్ ఇస్తానని చెబుతున్నాను. కల్వకుర్తి తాలూకాలో చుక్కాయ చెరువు ఉంది. దానిని గురించి మూడు సంవత్సరాల నుండి హోర్డికర్‌గారికి చెబుతూనే ఉన్నాను. దానిని కడతామని అన్నారు. కాని ఇంతవరకు కట్టలేదు. ఎందుకు కట్టరు? అని అడుగుతున్నాను. "ఆ పని శాంక్షన్ అయినది; కంట్రాక్టర్స్ కట్టటంలేదు" అనిఅంటున్నారు. కంట్రాక్టర్స్ కట్టకపోతే మేమే కడతామని చెబుతున్నాను. వెళ్లి మా ప్రజలను చెబుతాను. "ఆ పని శాంక్షన్ అయినది; ఎమవుంట్ శాంక్షన్ అయినది, కంట్రాక్టర్ కట్టడు. మనమే కడదాము" అని ప్రజలకు చెప్పి, మా ప్రజలతోనే దానిని కట్టించగలనని మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

మంత్రిగారు ఎంతో చైతన్యశాలి. వారు తలచుకుంటే ఈ పనులను శీఘ్రంగా చేయగలరు. ఈ ఒక్క సంవత్సరమే నేను వుండేది. ఆ తరువాత ఎక్కడో, ఏమో! కాబట్టి నేనువున్న ఈ కాలంలో ప్రజలకు కష్టం కలుగకూడదని నా అభిప్రాయం. మొన్న 30 వ తేదీన మా ప్రాంతానికి గవర్నరుగారు వచ్చినారు. వచ్చిన తరువాత ఆ ప్రాంతమంతా చూచి 'గాంతాపాయి నా కెంతో దుఃఖముగా నున్నది' అన్నారు. 'మీరు ఒకరోజు దుఃఖపడుతున్నారు, నేను మూడు సంవత్సరములుగా దుఃఖపడుతున్నాను. మా పరిస్థితి, మా ప్రభుత్వ పరిస్థితి బాగోలేదు కనుక తమరు మంత్రిగారికి చెప్పండి' అని చెప్పాను. డిండి ప్రాజెక్టు నా తాలూకాలో నున్నది. వృక్షం నా తాలూకాలోను, ఫలాలు నలగొండ జిల్లాలో పండుతున్నవి. నల్లగొండజిల్లాలో బంగారం పండుతుంది. నా తాలూకాలో గడ్డికూడా మొలవదు. అధ్యక్షా, అక్కడ రకతూము వున్నది. దానిని విడిస్తే ప్రజలకు చాలా లాభదాయకమవుతుందని మనవిచేస్తున్నాను. మరియు అక్కడ నివసించే చెంచులు, లంబాడి మొదలగు ట్రైబ్సుకు సహాయం చేయుటకు, నేను యింతకు ముందు మనవిచేసినట్లు చుక్కాపురం, మన్ననూరు, డిండి ప్రాజెక్టుల విషయం ఆలోచించవలసి యున్నది,

నాలుగవ విషయం. కల్వకుర్తి-మేడిచర్ల దారిలో గండివున్నది. ప్రతి సంవత్సరం 40 వేలతో దానిని మరమ్మతు చేస్తారు. ప్రతి సంవత్సరం పోతుంది. ఈ విధముగా ప్రతి సంవత్సరం అయ్యే ఈ ఖర్చును నివారించవలసిందిగా కోరుతున్నాను. ఇచ్చేవారుంటే అడిగేవారు చాలామంది వుంటారు. అనుకోకుండా నేను తెలియజేసిన కోర్కెలను గురించి యోచించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవుతీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : రేపు బిల్సు తీసుకుందామనుకున్నాం.

శ్రీ పి. సుందరయ్య : మాకు యింకా అవి **circulate** చేయలేదు.

మిస్టర్ స్పీకర్ : రేపు **circulate** చేస్తారు. వాటిని 24 వ తేదీన తీసుకుందాము.

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు : 24 వ తేదీన 6-00 గంటలకు ఫతేమైదాన్‌లో శ్రీ సంజీవరెడ్డిగారు **foundation stone** వేస్తారు

మిస్టర్ స్పీకర్ : ఆలోపలనే మనం పూర్తి చేసుకొనవచ్చును. 8-30గం. నుండి 5-30 గంటలవరకు ఉండవచ్చు.

శ్రీ పి. సత్యనారాయణ అధ్యక్షా, Industries పైన జరిగిన debateలో cut motions withdraw చేసే సందర్భంలో దానిపై ప్రత్యేకంగా ఒక [illegible] ప్రత్యేకంగా ఒక తీర్మానంచేసి [illegible] దానికి [illegible] time ను నిర్ణయించలేదు.

మిస్టర్ స్పీకర్: చూస్తాం. Leader of the House అందరు కలిసి మాట్లాడిన తరువాత ఆ విషయం నిర్ణయింపబడుతుంది. I cannot decide without the consent of both the parties.

రేపు ఉదయం 8½ గంటలకు తిరిగి సమావేశ మవుదాము.

*The House then adjourned till Half Past Eight of the clock On Tuesday, the 22nd March,* 1960.

★

## నీటిపారుదల, నీటిపారుదలపై పెట్టుబడి వినియోగం - సకలార్థ సాధక నదీ పథకాలపై పెట్టుబడి వినియోగం - ఈ పద్దులను గురించి

## శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, పబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రి చేసిన

# ప్రసంగం

అధ్యక్షా,

తొమ్మిదవ పద్దు అయిన నీటిపారుదల విషయమై రూ. 2,25,93,300 లకు మించకుండా, ప్రభుత్వానికి డబ్బు మంజూరుచేయవలసిందిగా శాసనసభను కోరుతున్నాను అలాగే 39 వ పద్దు అయిన నీటిపారుదలపై పెట్టుబడి వినియోగానికి, రూ. 7,94,50,100 లకు మించకుండానూ, 43 వ పద్దు అయిన సకలార్థ సాధక నదీ పథకాలపై పెట్టుబడి వినియోగానికి రూ. 3,01,78,000 లకు మించకుండానూ డబ్బు మంజూరు చేయవలసిందని కోరుతున్నాను.

2. ఇందుకు సంబంధించిన కొన్ని ముఖ్యవిషయాలను గురించి యీ సందర్భంలో ప్రస్తావిస్తాను ఇప్పటివరకూ నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలో జరిగిన అభివృద్ధిని గురించి, 1960-61 లో జరిగే కార్యక్రమం గురించి కూడా స్పష్టముగా తెలియచేస్తాను.

3. 'మన రాష్ట్రానికి నదీ జల సంపద సమృద్ధిగా ఉంది ఇతర రాష్ట్రాల లోంచి మన రాష్ట్రంలోకి నదులు ప్రవహిస్తాయి కాబట్టి, ఆ యా రాష్ట్రాల వినియోగమయ్యే నీటిని మినహాయించి, లెక్కించాలి. అలా లెక్కవేసినప్పటికీ, మనకు సుమారు 10 కోట్ల ఎకరాల అడుగుల జల సంపద ఉన్నది. అయితే ఇందులో ఇంతవరకు మనం 2 కోట్ల 60 లక్షల ఎకరాల అడుగుల నీటిని మాత్రమే వినియోగించుకోగలుగుతున్నాం 67 లక్షల 83 వేల ఎకరాల భూమికి మాత్రమే నీటిసాగు లభిస్తోంది. ఇక, ఇప్పుడు మనం వాడుకోలేకుండా వున్న 7 కోట్ల 40 లక్షల ఎకరాల అడుగుల నీటితో తేలిగ్గా 1 కోటి 40 లక్షల ఎకరాల ఎండి బీటలువారిన మెట్టభూమిని సాగు చేసుకోనగలుగుతాం. అంటే, 78 లక్షల టన్నుల ఆహారధాన్యాలను పండించుకోనగలుగుతాం ఆంధ్ర ప్రాంతంలో నీటి సాగుక్రింద వున్న భూమి, తలసరికి సగటున 30 సెంట్లు ఉన్నది. తెలంగాణాలో 16 సెంట్లు. మొత్తం రాష్ట్రానికే సగటున 22 సెంట్లు మాత్రమే ఉన్నది. కనీసం యీ సగటు కమతం 50 సెంట్లయినా, అనగా అర ఎకరమైనా ఉంటే మంచిది ఈ లక్ష్యాన్ని సాధించాలంటే, సుమారు రూ. 580 కోట్లయినా కావాలి. ఇప్పటి మన డబ్బు కేటాయింపుల లెక్కను, ఇంత మొత్తాన్ని సేకరించటానికి మనకు దాదాపు 40 సంవత్సరాలు పట్టేట్టు ఉంది. కాబట్టి ఆయా ప్రాజెక్టుల విషయంలో ప్రజలు ముందుకు వచ్చి ప్రత్యేక

ఋణాలను యిచ్చి, ప్రభుత్వంతో సహకరించాలి లేకపోతే మన లక్ష్యాల సాధనకు ఎంతైనా కాలం పట్టుతుంది.

4. మనకు ముఖ్య జలాధారాలు కృష్ణా గోదావరులు. ఇవి కాక, చిన్న పెద్ద నీటి వనరులను కూడా వెంపొందించాలి.

మనకున్న జలాధారాలను గురించిన వివరాలు :

| | | | |
|---|---|---|---|
| 1. నాగార్జునసాగర్ ప్రాజెక్టు - కుడి, ఎడమవైపుల కాలువలు | 3.2 | మిలియన్ | ఎకరాలు |
| 2. సిద్ధేశ్వరం ప్రాజెక్టు శ్రీశైలం | 1.2 | ,, | ,, |
| 3. పులిచింతల ప్రాజెక్టు | 0.6 | ,, | ,, |
| 4. పోచంపాడు ప్రాజెక్టు | 1.8 | ,, | ,, |
| 5. ఇచంపల్లి ప్రాజెక్టు | 0.7 | ,, | ,, |
| 6. రామపాదసాగర్ ఉప్పుదార్ అనకట్ట - పోలవరం బ్యారేజి | 2.6 | ,, | ,, |
| 7. వంశధార ప్రాజెక్టు | 0.3 | ,, | ,, |
| 8. ఇతర మధ్యరకం పథకాలు, చిన్నరకం పథకాలు | 1.6 | ,, | ,, |
| | 12.0 | ,, | ,, |

ఈ పథకాలను అమలుజరపటానికి అవసరమైన వసతులను, సౌకర్యాలను మనం సంపాదించుకోగలిగామా, జాతీయ శ్రేయస్సుకు, అభివృద్ధికి మనం చేయవలసినదంతా చేయగలిగినవార మవుతాం. వీటిని నిర్వహించటానికి తగిన సిబ్బంది మనకు ఉంది. కావలసినంత జల సంపద ఉంది. సాగు కావలసిన భూమి విస్తారంగా ఉంది. నీరు లభిస్తే, రకరకాల పంటలను పండించటానికి సిద్ధంగా సమర్థులైన రైతులు ఉన్నారు.

5. ఇది ఇలా ఉండగా, అంటే నీటి వినియోగం ఒక ప్రక్కను జరిపడినంతగా లేకుండా వుండగా, మరొక ప్రక్కన వరదల బాకిడి అనేది ఒకటి ఉంది. డెల్టా ప్రాంతాల్లో వరదల దెబ్బ జాస్తి. ఈ ప్రాంతాల్లో జనాభా హెచ్చు. పంటభూమి కూడా, సారవంతమైనది, విస్తారంగా ఉంది. వీటా వరదలవల్ల నష్టం సుమారు 87 లక్షలు ఉంటుంది. ఇందులో 100 కి 70 పాళ్లు పంటకు వాటిల్లుతుంది మిగతా నష్టం ఇళ్లు వాకిళ్ళకు, గ్రామాలకు, ఇంజనీరింగ్ పనులకు, తదితర ప్రజా సౌకర్యాలకు కలుగుతుంది, అంటాకా ఎందుకు, ఇటీవల 1959 ఆగష్టు, సెప్టెంబరు మాసాల్లోనే గదా గోదావరి ఉగ్రరూపం దాల్చింది. 1953 తర్వాత ఆరేళ్ళు తిరిగినయో లేదో, మళ్ళీ అంతటి వరదలు రానే వచ్చి

నాయి. తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలు, ఆదిలాబాదు కరీంనగర్ జిల్లాలు తీవ్రంగా నష్టపడినాయి. ఈ ప్రాంతాలు సరిగా వర్ధిల్లాలంటే, వరదలను నివారించాలి. ఈ సమస్య చాలా ముఖ్యమైనది. ఈ వరదలను నివారించటానికి గాని, లేదా చాలావరకు అదుపులోకి తెచ్చుకొనటానికి గాని రూ. 60 కోట్లు ఖర్చు అవుతుంది. కాగా, దీనికి సంబంధించిన సమస్య మరొకటి ఉంది. అదే మురుగుపారుదల. ఇది ముఖ్యంగా గోదావరి, కృష్ణా, పెన్నారు డెల్టాలకు సంబంధించిన సమస్య.

6. నీటి పారుదల సంబంధించిన విషయాలు యీ విధంగా ఉన్నాయి. ఒక పక్కన నీటి ఎద్దడి. మరొక పక్కన వరదల తాకిడి. సరే. ఇక యీ సమస్యల పరిష్కారానికి ఏంచేస్తున్నామో వివరిస్తాను. రెండవ ప్రణాళికలోని కేటాయింపులను, 1960-61 సంవత్సరపు ప్రణాళికకుచెందిన కేటాయింపులను, నాగార్జున సాగర్ ప్రాజెక్టు మినహా ఉదహరిస్తాను.

| అభివృద్ధి పద్దు | ఆంధ్ర రూ. లక్షలు | తెలంగాణా రూ. లక్షలు | మొత్తం రూ. లక్షలు |
|---|---|---|---|
| ప్రణాళికలో మొదటి కేటాయింపు | 1238.60 | 396.35 | 1634.95 |
| తర్వాత సవరించిన కేటాయింపు | 1423.85 | 563.37 | 1987.22 |
| 1956-57 నుంచి 1958-59 వరకు మూడేళ్ళలో జరిగిన ఖర్చు | 787.96 | 250.39 | 1038.35 |
| 1959-60 సంవత్సరపు చివరి కేటాయింపు | 219.72 | 195.05 | 413.77 |
| 1960-61 లో చేసిన కేటాయింపు | 259.98 | 186.38 | 446.36 |
| భారీ ప్రాజెక్టులు | 173.43 | 132.60 | 306.03 |
| మధ్యరకం ప్రాజెక్టులు | 86.55 | 53.78 | 140.33 |

7. రెండవ ప్రణాళికాకాలంలో, పెద్ద, చిన్న, మధ్యరకం పథకాల కింద అదనంగా సాగులోకి తేవాలని ఉద్దేశించిన భూమి, ఆంధ్రప్రాంతంలో 7,44,360 ఎకరాలు ఉంటుంది. ఇందులో 96,000 ఎకరాలు చిన్న పంట చెరువుల కిందవి. వీటిపై అజమాయిషీ రివిన్యూశాఖది. మిగతా 6,48,360 ఎకరాల సాగుకు సంబంధించిన పథకాలను పబ్లిక్ వర్క్సు శాఖ అమలు జరిపాలి. 1960-61 నాటికి 5.06 లక్షల ఎకరాల భూమిని సాగులోకి తేగలుగుతామని చెప్పవచ్చును. ఇలాగే తెలంగాణాలో అదనంగా 4,38,411 ఎకరాల భూమిని సాగులోకి తేవలసివుంది. 1959-60 చివరకు, 2.15 లక్షల ఎకరాల భూమికి సాగు లభిస్తుంది, అంటే రెండవ ప్రణాళిక చివరి సంవత్సరంలో

[illegible] లోకి తీసుకురావలసి వుంటుంది. ఈ [illegible] పూర్తిగా [illegible]చటానికిగాను, తగు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఇక నాగార్జునసాగర్ ప్రాజెక్టు గురించి:

7. ఇది దేశంలోని పెద్ద ప్రాజెక్టుల్లో ఒకటి. ఈ ప్రాజెక్టు మొదటి దశలో, ఆనకట్ట, [illegible] మైలు మూసి క్రాసింగు వరకు కుడికాలువ, 150 మైలు పాలేరు సంగమము వరకు ఎడమకాలువ, వీటికి సంబంధించిన పని జరుగుతోంది. దీనికి రూ. [illegible] కోట్లు ఖర్చు కాగలదని అంచనా వేయబడింది. ఈ పని [illegible] వరకు పూర్తి కావచ్చును. రెండవ ప్రణాళికలో దీనికిగాను రూ. [illegible] కోట్లు కేటాయించబడినాయి. మొదటి మూడేళ్ళలో రూ. 19.50 కోట్లు ఖర్చు అయింది. 1959–60 సంవత్సరంలో రూ. 8.50 కోట్లను ఖర్చు చేయాలని సంకల్పించటం జరిగింది. 1960-61 సంవత్సరానికి చేసిన కేటాయింపు రూ. 9 కోట్లు. కేంద్ర ప్రభుత్వం ఇంకా విస్తారంగా డబ్బు ఇచ్చివుంటే, పని ఇంకా చాలా ఎక్కువగా జరిగేది.

ఆనకట్ట ముఖ్యస్థలానికి సంబంధించిన కార్యక్రమం—వీటి విషయములో త్రవ్వకానికి డ్రిల్లింగుకు, పునాదులకు సంబంధించిన పనులు ఇంచుమించుగా పూర్తి అయినట్లే. ఆనకట్ట రాతిపనిలో 100 కి 19 పాళ్ళు, కాంక్రీటు పనిలో మూడింట ఒకవంతు పూర్తి అయినాయి. కుడికాలువ పని 43 వ మైలుదాకా జరుగుతోంది. మట్టిపనిలో అయిదవవంతు పూర్తి అయింది. ఎడమవైపు కాలవపని [illegible]వ మైలుదాకా జరుగుతోంది. 1960 జనవరి ఆఖరుకు, మట్టిపనిలో 100 కి 19 పాళ్ళు పూర్తి అయింది.

8. ఇంక, మొదటి ప్రణాళిక కాలంలో పూర్తికాని కొరదలా పథకాలు పెద్దవి ఆరు, మధ్యరకానివి పదిహేడు ఉన్నాయి. తుంగభద్ర ప్రాజెక్టు దిగువ కాలవ, రొంపేరు మురుగు పథకం, కృష్ణాబ్యారేజి, ఎగువ పెన్నారు ప్రాజెక్టు, రాళ్ళపాడు ప్రాజెక్టు—వీటి నిర్మాణపువని పూర్తి అయి, వినియోగంలోకి వచ్చినాయి. భైరవానితిప్ప ప్రాజెక్టు పనికూడా ఇంచుమించు పూర్తిఅయినట్లే. ఈ పథకాన్ని పూర్తిగా అమలు జరపటానికి 1960-61 సంవత్సరానికి రూ. 1.23 లక్షలు కేటాయించబడినాయి. కృష్ణా బ్యారేజి. 70 గేట్లకు, ఆపరేటింగ్ గేర్ మినహా, 57 గేట్లు ఏర్పాటుచేయబడినవి. ఈపనిని పూర్తిచేయటానికి యీ బడ్జెట్‌లో రూ. 10.08 లక్షలు కేటాయించబడినాయి.

10. ఆంధ్రలోని కొత్త పెద్ద పథకాల్లో తుంగభద్ర దిగువ కాలవ ప్రథమ దశ పథకం 1959 ఏప్రిల్ నెలలో మంజూరుచేయబడింది. ఖర్చు రూ. 18.00 కోట్లు. పని జరుగుతోంది. దీనివలన మన రాష్ట్రంలో 1,19,150 ఎకరాలకు నీటిపాగు లభిస్తుంది. మైసూరు రాష్ట్రంలో 68000 ల ఎకరాలకు

నీటి వసరు లభిస్తుంది. రెండవ ప్రణాళికలో యీ పథకానికి ఉద్దేశించిన రూ. 300.00 లక్షల్లో, రూ. 32.96 లక్షలు 1958-59 వరకు ఖర్చు చేయ బడినాయి. 1959-60 లో రూ. 70 లక్షలు ఖర్చుఅవుతుంది. ఆంధ్ర ప్రాంతం లోని పనులకు గాను రూ. 55.69 లక్షలు, తుంగభద్ర బోర్డు ప్రాంతంలోని పనులకు గాను రూ. 78.00 లక్షలు 1960-61 సంవత్సరానికి కేటాయించ బడినాయి. మధ్య పెన్నారు జలాశయపు రాతిపని ప్రారంభమైంది. దక్షిణ ఉత్తర దిశల కాలవల పని చురుగ్గా సాగుతోంది.

11. రెండవ ప్రణాళికకు చెందిన కొత్త పథకాల్లో వంశధార ప్రాజెక్టు ఒకటి. కాని ఇప్పటివరకు జలాశయానికి సంబంధించిన స్థలమే నిర్ణయం కాలేదు. గుడారి వద్ద నిర్మించాలా లేక [illegible]ట్ట వద్దనా అనేది ఇంకా తేలలేదు. ఒరిస్సా ప్రభుత్వంతో సంప్రదించి, త్వరలో ఒక నిర్ణయానికి రావడానికే పాటుపడుతున్నాం. వంశధార కుడివైపు తీరాన సుమారు 15,000 ల ఎకరాల మెట్టప్రాంతం సాగు కావలసిఉన్నది. దీనికి బ్యారేజి కావాలి. ప్రాజెక్టులో ఇది ఒక భాగం. ఒరిస్సాప్రభుత్వం కోరినట్లుగా బ్యారేజి సింగిడి బదులు గొడియ కోలావద్ద నిర్మించాలని దానికి పరిశీలనలు జరపటమైంది. అంచనా తయారైంది. 1959 జనవరిలో దీనిని గురించి ఒరిస్సా రాష్ట్రంతో సంప్రతింపులు జరిగాయి. అయితే గొడియకోలావద్ద నిర్మించే బ్యారేజి విషయమై తమకు ఆసక్తి ఏమీ లేదని చెప్పారు. ఇదివరలో సింగిడి వద్ద ఆనకట్టకు వారు ఎలాగూ సమ్మతించారు దీని అంచనా ఖర్చు సుమారు రూ. 80 లక్షలు. అంటె మొదటి పథకానికన్న ఇది రూ. 50 లక్షలు చౌక. ఈ పథకం గురించి తీవ్రంగా ప్రయత్నాలు జరుగు తున్నాయి. 1960-61 బడ్జెట్ లో ఇందుకని రూ. 10 లక్షల మొత్తం కేటా యించ బడింది.

12. ఇక తెలంగాణాలో మొదటి ప్రణాళికకు చెందిన కురదలా పథ కాలు రెండు ఉన్నాయి. అవే రాజోలిబండ, కడం ప్రాజెక్టులు. రాజోలిబండ పథకంమీద 1958-59 చివరకు రూ. 79.44 లక్షల ఖర్చు అయింది. ఈ పథకం పట్ల శ్రద్ధచూపటంలో మాత్రం ఏమీలోటు జరగలేదు. అయినా 66 వ మైలు తర్వాత పని ఏమంత చురుగ్గా జరగలేదు. ఇందుకు వివిధకారణాలు ఉన్నాయి. భూమి స్వాధీనం అయ్యేలోపుగా పనుల నారంభించటానికి రైతులు ఒప్పుకో లేదు. కార్మికులు తగినంతమంది దొరకలేదు. ఇకకొన్ని విధానాల మూలంగా స్థలాల నిర్ణయంలో కొంతజాప్యం జరిగింది. విస్తారమైన ప్రాంతంలో ఒకసారి పరిశీలనలనూ జరపవలసి వచ్చింది. పనులూ చేయవలసి వచ్చింది. అయినా ఇప్పటివరకూ జరిగినపని తృప్తికరంగానే ఉంది. వేగంగానే సాగిపోతుంది కూడా ఈ పథకాన్ని పూర్తిచేయటానికి ఇంకా రూ. 50.00 లక్షలు కావలసివుంటుంది. 1960-61 కి రూ. 40.00 లక్షలు కేటాయించాం. 66 వ మైలుదాకా పని 1960

మార్చి నెల నాటికి పూర్తి అయింది. 1961 మార్చి నాటికి, 68 వ మైలు తర్వాత నిర్మించవలసిన యావత్తూ కూడా పూర్తి కాగలదు. పంటకాల్వలు, పక్క-కాల్వలు అన్నీ పూర్తి అవుతాయి. 58 వ మైలు వరకు, సుమారు 4936 ఎకరాల ప్రాంతానికి ప్రస్తుత ఫసలీ సాలులో నీటి వసతి లభించింది. 45,144 ఎకరాల ప్రాంతానికి సంబంధించిన కాలువల పని పూర్తి అయింది. మిగతాపని సాగుతోంది. అదికూడా 1960-61 నాటికి పూర్తి అయిపోతుంది.

13. కెరం అనకట్ట పునరుద్ధరణపని 1961 జూన్ నెలనాటికి పూర్తి కావచ్చును. ప్రస్తుత సంవత్సరానికి రూ. 90.00 లక్షలు కేటాయించ బడినాయి. 1960-61 కి రూ. 50 లక్షలను కేటాయించాము.

14. పోచంపాడు ప్రాజెక్టు మధ్యరకానిది. దీని అంచనా ఖర్చు రూ. 1,525.00 లక్షలు. ఈ పథకాన్ని కేంద్రప్రభుత్వం పరిశీలిస్తోంది. అనకట్ట 162 అడుగుల ఎత్తు ఉంటుంది. ఆరడగుల తెరచుకొనే తలుపులుంటాయి. కుడి కాలువ 65 మైళ్ళ పొడుగున మున్నేరు దాకా ఉంటుంది. 3,29,000 ఎకరాల ప్రాంతములో 3,00,000 ల ఎకరాలకు ప్రస్తుతం నీటివసతి లభిస్తుంది. రెండు నిర్మాణ విభాగాలను, ఒక సూపరింటెండింగ్ ఇంజనీర్‌తో ఒక కేంద్రాన్ని నెలకొల్పారు ఏర్పాటైనది. ఒక పరిశీలన విభాగంకూడా పనిచేస్తోంది. పనులకు 1959-60లో రూ. 50 లక్షల ఖర్చు అవుతుంది. 1960-61 కి గాను రు. 60.00 లక్షలు కేటాయించబడినాయి. అనకట్టకు చేరికరోడ్లు వేయబడుతున్నాయి. నిర్మాణపు సిబ్బంది, కార్మికుల నివాసాలను, గిడ్డంగులను, ఆఫీసులను, నిర్మించుటకు కావలసిన పనులు జరుగుతున్నాయి.

15. ఆంధ్ర ప్రాంతంలో మొదటి ప్రణాళిక క్రింద ఆరంభించిన 17 మధ్యరకం ప్రాజెక్టుల్లో పది పూర్తి అయి, నాటికు నీరువదలటం జరిగింది. ఆ పది ప్రాజెక్టులు—వక్కలగండి, పాలేరు, ఉప్పుటేరు దిగువ అనకట్ట, విద్యారణ్యస్వామి చెరువు, బండకట్టును మళ్ళీ తిరిగి రూపొందించటం, గంభీరం గెడ్డ జలాశయం, సిద్ధలగండి ప్రాజెక్టు, దిగువసగిలేరు, పెంఛా, చెన్నరాయ స్వామిగుడి ప్రాజెక్టులు. కర్నూలు కడప కాలవ అభివృద్ధిపని మొదట్లో అనుకున్నట్లు పూర్తి అయినట్లే. అనుకొన్నట్టుగానే, కాలవలో అదనంగా 3,000 క్యూసెక్కులనీరు ప్రవహిస్తోంది. దీనికై 1959-60లో రూ. 7.34 లక్షలుఖర్చు అంచి చేయాలనుకున్నపనులన్నీ 1960-61 లో పూర్తి అవుతాయి ఇతర ప్రాజెక్టులకు ఉపయోగించిన యంత్రపరికరాలకు సంబంధించినడబ్బు 1960-61లో లభిస్తుంది. ఉద్ధరించిన వల్లపు భూముల అమ్మకంద్వారా సుమారు రూ. 15.0 లక్షలు రావచ్చు. ఈ అంచనాకని 1960-61 కి—29.10 లక్షల మొత్తం కేటాయించబడింది. 74/6 మైలునుంచి, 190/0 మైలుదాకా కాలువకు సంబంధించిన రీ మోడలింగ్

పని. కాలవల రిమోడలింగుల పని ఆరంభమైంది. ఇందుకు రూ. 2 కోట్లు ఖర్చు అవుతుంది. కాలవల రిమోడలింగుకు 1958-59 లో 31.44 లక్షల రూపాయలు ఖర్చు అయింది. పని వివిధ ప్రాంతాల్లో జరగాలి. సర్వేలు చేయాలి. భూమిని సంపాదించాలి. కాలవను మూసే సమయంలోనే పని చాలాభాగం జరగవలసి ఉన్నది. వీటన్నిటిమూలంగా, విస్తారంగా ఖర్చుచేయడానికి వీలుండదు. 1959-60 కి సవరించిన కేటాయింపు రూ. 42.04 లక్షలు. కాలువ నిర్మిస్తున్నది. 1960-61 లో కేటాయింపు రూ. 51.19 లక్షలు. అంటే రెండవ ప్రణాళికలో జరిగే ఖర్చు రూ. 114.68 లక్షలు ఉంటుంది. ఇక మిగతా పథకాలు, నాగావళి కుడిప్రక్క కాలవ, వేగవతి ఆనకట్ట పథకం, సీతానగరం ఆనకట్ట, మల్లిమడుగు, కాళంగి జలాశయాలు 1960 మార్చిలో పూర్తి కావచ్చును. 1958-59 లో ఉధృతంగా వచ్చిన వరదలమూలంగా, నారాయణపురం ఆనకట్టకు కొంత దెబ్బతిన్నది. ఇది 1961 మార్చికి పూర్తి అవుతుంది.

16. తెలంగాణాకు చెందిన అయిదు మధ్యతరహా పథకాల్లో కోయిల్ సాగర్, భీమునపల్లి, వరశాసాగర్ ప్రాజెక్టులు పూర్తి అయి, వినియోగంలోకి వచ్చినాయి. మూసీప్రాజెక్టు పని 1961 మార్చికి పూర్తి అవుతుంది. 1959-60 లో దీనిపై రూ. 68 లక్షలు ఖర్చు అవుతుంది. 1960-61 కి రూ. 20 లక్షలు కేటాయించాలి. సిరాలా ప్రాజెక్టు పని చురుగ్గా సాగుతోంది. దీనిని పూర్తి చేయటానికి 1960-61 బడ్జెట్‌లో రూ. 36 వేలు కేటాయించాం. ఇప్పటి కాలువ 155 మైళ్ల దాకా పూర్తి అయింది. మిగతా పని 1960-61 లో పూర్తికావాలి.

**రెండవ ప్రణాళికలోని మధ్యరకం కొత్త పథకాలు :**

17. రెండవ ప్రణాళిక క్రింద ఆంధ్ర ప్రాంతంలో 12 మధ్యరకం పథకాలను ప్రారంభించాలని ప్రభుత్వం తలపెట్టింది. వీటిలో అనంతపురం జిల్లాలోని దొరిగల్లు ప్రాజెక్టును, కడప జిల్లాలో ఎగువ సగిలేరునుంచి రాచర్ల చెరువుదాకా వేయవలసిన సప్లయి కాలవ పథకాన్ని వదిలివేయవలసి వచ్చింది. ఎందువల్లనంటే, వీటికయ్యే ఖర్చేమో జాస్తిగా ఉండి జరిగే ప్రయోజనమేమో స్వల్పం. మిగతా పదకొండు పథకాల్లో నాల్గింటిని ప్రభుత్వం మంజూరు చేసింది. 1. తొర్రిగడ్డ పంపింగు పథకం 2. పాలేరునుంచి [illegible]దాకా సప్లయి కాలవ త్రవ్వకం 3. మైలవరం ప్రాజెక్టు 4. జుర్రేరు జలాశయ పథకం. శ్రీకాకుళం జిల్లాలోని వట్టిగెడ్డ పథకం [illegible] నది జలాశయం, కల్యాణి జలాశయ పథకం. చిత్తూరు జిల్లాలోని బాహుదా జలాశయ పథకం—వీటి అంచనాలను ప్రభుత్వమూ, కేంద్ర జలవిద్యుచ్ఛక్తి సమితి పరిశీలిస్తున్నాయి. మిగతా మూడు పథకాల్లో, చిత్తూరు జిల్లాలోని స్వర్ణముఖి ఎడమప్రక్క కాలవ, [illegible] జలాశయ పథకం గురించి వివరంగా

పరిశీలనలు జరుగుతున్నాయి. మంజూరైన వరదరాజస్వామి ప్రాజెక్టును పెరిగిన వ్యయంతో వచ్చింది, రైతులు ఆనకట్ట పథకానికి అభ్యంతరం తెలిపారు. ఇప్పుడు ప్రాంతీయ పథకాన్ని పరిశీలిస్తున్నాం.

18. ఇంతకుముందు రెండు పథకాలను గిట్టుబాటుకాని కారణాన వదలివేయటం జరిగిందని విన్నవించాను. వాటి బదులు రెండవ ప్రణాళికలో విశాఖపట్టణం జిల్లాలోని పెంకాడ ఆనకట్ట పథకాన్ని, నెల్లూరు జిల్లాలోని కనుపూరు కాలువ పథకానికి చెందిన ప్రాథమిక కార్యక్రమాలకుగాను, రు. 5.7 లక్షలు మంజూరు చేయబడినాయి.

19. ధవళేశ్వరం ఆనకట్ట తలుపులను 3 అడుగులనుంచి 6 అడుగుల దాకా పెంచాలని కొంతకాలంనుంచి పూండిలోని సిటినాగు పరిశోధనా కేంద్రం ఆలోచిస్తోంది. ఇలా తలుపుల ఎత్తును పెంచినందువల్ల, ఆనకట్ట కేమంత ప్రమాదంలేదని తేలింది. అయినా ఇప్పటి ఆనకట్టకు ముంగిట విడిగా ఒక శాశ్వత నిర్మాణాన్ని నిర్మించాలని అంచనా తయారుచేయబడింది. ఇప్పటి ఆనకట్ట కాపుదలగా ఉపకరిస్తుంది. ఎటువంటి తలుపులను వాడాలి అనే విషయం గురించి పరిశోధనలు జరుపబడినాయి. ఆరడుగుల "డ్రమ్" రకం తలుపుల నిర్మాణానికిగాను రూ. 2.72 కోట్లు అవుతుందని అంచనా వేయబడింది. ఈ పథకం ఫలితంగా, మొదటి పంటకింద సుమారు రూ. 1.1 లక్షల ఎకరాలకు, రెండవ పంటకింద సుమారు 10,000 ల ఎకరాలకు కొత్తగా ఆయకట్టు లభించవచ్చును. ఈ పథకం రెండవ ప్రణాళికలో లేదు. కాబట్టి ప్రజలు కనుక ప్రత్యేక చందాలనివ్వటానికి ముందుకు వస్తే, యీ కార్యక్రమానికి పూనుకోవాలని అనుకుంటున్నాం. అయినా యీ బడ్జెట్‌లో నామమాత్రంగా రూ. 100 లు కేటాయించాం. ఈ పథకపు పరిశీలనకు, స్థల నిర్ణయానికి ఒక విభాగాన్ని మంజూరు చేశాం.

20. రెండవ ప్రణాళికకింద తెలంగాణాలో 11 మధ్యరకం ప్రాజెక్టులు ఉద్దేశించబడినాయి. వాటిలో దొరిపల్లివాగు ప్రాజెక్టు వాయిదా వేయబడింది. చిన్న ఏరు ప్రాజెక్టును వదలివేయటం జరిగింది. ఇక మిగతా తొమ్మిది పథకాలకు, హైద్రాబాదు జిల్లాలోని లఖ్నపూర్ ప్రాజెక్టు, ఇట్పల్లి ప్రాజెక్టు, ఆదిలాబాదు జిల్లాలోని స్వర్ణప్రాజెక్టు మంజూరు చేయబడినాయి. పాలివాగు ప్రాజెక్టు, రామడుగు ప్రాజెక్టు పరిశీలనలో ఉన్నాయి. బొంబాయి రాష్ట్ర ప్రభుత్వం తమ రాష్ట్రంలోని భూముల ముంపుకు స్పష్టంగా అంగీకారాన్ని ప్రకటించనంతవరకు, ఆదిలాబాదు జిల్లాలోని సుద్దవాగు ప్రాజెక్టును గురించి పూనుకొనటానికి వీలులేదు. బొంబాయి ప్రభుత్వాన్ని సంప్రదిస్తున్నాం. మెదక్ జిల్లాలో నల్లవాగు, నక్కవాగు ప్రాజెక్టులను గురించి సవివరంగా పరిశీలనలు

చురుగ్గా సాగుతున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలోని భీమసాగర్ ప్రాజెక్టును వదలివేయవలసి వచ్చింది. ఎందుకంటె, శ్రీశైలం జలాశయం కారణంగా దీని ఆయకట్టు ముంపుకు గురిఅవుతుంది. వదలివేసిన పథకాలస్థానే కొత్తపథకాలను నిర్ణయించే విషయం పరిశీలనలో ఉన్నది.

**చిన్ననీటి సాగు పథకాలు :**

21. చిన్న పథకాలవలన చాలా ప్రయోజనాలున్నాయి. ఆహారోత్పత్తి వెంటనే పెరుగుతుంది. స్థానిక వనరులను పూర్తిగా వినియోగించుకొనగలుగుతాం. అందుకనే వీటికి అగ్రస్థానాన్ని ఇస్తున్నాం. 1955లో హైద్రాబాదులో సమావేశమైన ప్రాంతీయ (చిన్న నీటిసాగు) సమావేశంకూడా యీ పథకాలకే అగ్రతాంబూలం ఇవ్వాలని, కార్యక్రమం యీవిధంగా ఉండాలని నిశ్చయించింది.

అ. ఇప్పటి పనులను నిర్వహించాలి,

ఆ. శిథిలమైనవాటిని తిరిగి ఉద్ధరించాలి.

ఇ. కొత్తవాటిని నిర్మించాలి.

ఈ విధానంప్రకారం, 1958-59 ఆర్థిక సంవత్సరంనుంచి ప్రణాళిక కేటాయింపుల్లోంచి కొన్ని మొత్తాలు చిన్న జలాధారాల అభివృద్ధికి, మరమ్మతులకు సమకూర్చబడుతున్నాయి. వీటి అజ్మాయిషి రెవిన్యూశాఖది.

22. ఆంధ్రప్రాంతంలో, 200 ఎకరాలు, అంతకు తక్కువవున్న ఆయకట్టువున్న జలాధారాలన్నీ రెవిన్యూశాఖ అజ్మాయిషిలో వున్నాయి. రాష్ట్రమంతటా ఒకేవిధానం అమలులోవుంటే బాగుంటుందిగదా అని తెలంగాణాలో పబ్లిక్‌వర్క్సుశాఖ బాగుపరచిన జలాధారాలన్నిటిని, 100 ఎకరాలు, అంతకు తక్కువ ఆయకట్టువున్న వాటినన్నిటిని, 1959 నవంబరు ఒకటో తేదీనుంచి రెవిన్యూశాఖకు అప్పగించాలని ఆదేశించటం జరిగింది. పూర్వంలో తెలంగాణాలో 10 ఎకరాలు, అంతకుతక్కువ ఆయకట్టువున్న జలాధారాలు మాత్రమే రెవిన్యూశాఖ అజ్మాయిషిలో ఉండేవి. మిగతావన్నీ పబ్లిక్‌వర్క్సు శాఖకు చెందివుండేవి.

23. ఆంధ్రప్రాంతంలో చిన్న జలాధారాలకింద సాగు అనుకొన్నదానికన్న అధికంగా పెరిగింది. కాని పూర్వపు జమీందారీ ప్రాంతాల్లో చాలా చెరువులు పనికిరాకుండా పోయినాయి. తత్ఫలితంగా ఎంతోభూమి సాగులేకుండా ఉండవలసి వస్తోంది. ఇలాగే తెలంగాణాలో కూడా ఉద్దేశించిన ఆయకట్టులో సుమారు సగంభాగం, యీ చిన్న జలాధారాలు శిథిలావస్థలో వుండటం మూలంగా సాగులేకుండా ఉండిపోతోంది. కాబట్టి వీటిని అభివృద్ధి చేసితీరాలి. అందుకని శ్రీకాకుళం, విశాఖపట్నం, నెల్లూరు, చిత్తూరు, అనంతపురం

జిల్లాల్లో రివిన్యూ శాఖకింద చిన్న నీటిపారుదలకు నియమించిన సిబ్బందిని పెంచటం జరిగింది. ప్రతి జిల్లాలోనూ ఒక సహాయ ఇంజనీర్ నియమించ బడ్డాడు. ఇందుమూలంగా ఆయా ప్రాంతాల్లో కలెక్టర్లకు సాంకేతిక సహాయము ఎక్కువ లభిస్తుంది. పనులు చురుగ్గా సాగుతాయి.

24. రివిన్యూశాఖ అజ్మాయిషీలోవున్న చెరువుల మరమ్మతులకు, అభివృద్ధులకు 1959-60 లో ఆంధ్రప్రాంతానికి రూ. 17.40 లక్షలు, తెలంగాణాకు రూ. 5.05 లక్షలు అందుబాటులో ఉన్నాయి. ఈ ఏడాది ప్రణాళిక కేటాయింపు ఆధారం చేసుకొని, ఆరంభించిన పనులు అనుకొన్నట్టుగానే కొనసాగ వచ్చును. ఇదేవిధంగా 1960-61 సంవత్సరంలో ఉభయ ప్రాంతాల్లోని పంట చెరువుల అభివృద్ధికిగాను, ఆంధ్రకు రూ. 1600 లక్షలు, తెలంగాణాకు రూ. 4.42 లక్షలు లభించగలవు.

25 ఈమధ్య మన ప్రభుత్వం ప్రజాస్వామిక వికేంద్రీకరణ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇందుమూలంగా, చిన్న నీటివనరులకు సంబంధించిన రివిన్యూశాఖ అధికారాలను, డబ్బును, బాధ్యతలను పంచాయతీ సమితులకు అప్పగించాలనే ప్రతిపాదన ఒకటి ఉంది. ఈ విషయమై త్వరలోనే నిర్ణయం జరుగుతుంది

26. ఇక పబ్లిక్ వర్క్స్ శాఖకింద నున్న చిన్న నీటి వనరుల విషయంలో, రెండవ ప్రణాళికా కాలానికి, ఆంధ్ర ప్రాంతానికి రూ 242.90 లక్షలు కేటాయించ బడినాయి. అందులో రూ 172.90 లక్షలు మామూలు చిన్ననీటి వనరుల పనులకు, రూ. 70.00 లక్షలు పంటచెరువుల పునరుద్ధరణకు వినియోగింప బడుతాయి. అలాగే, తెలంగాణాలోని గండ్లుపడ్డ చెరువులకు, చిన్ననీటి వనరుల పథకాలకు రూ. 251.02 లక్షలు కేటాయించ బడినాయి. అంటే ఉభయ ప్రాంతాలకు కలిపి మొత్తం రూ 493.92 లక్షలు కేటాయించ బడినాయి. ఇందులో రూ 191.2' లక్షలు రెండవ ప్రణాళిక మొదటి మూడేళ్ళలో ఖర్చు అయింది.

27. 1959-60 కి రూ. 145.01 లక్షలు కేటాయించ బడినాయి— ఆంధ్రాకు రూ. 70 లక్షలు; తెలంగాణాకు రూ. 75.81 లక్షలు 1960-61 సంవత్సరానికి రూ. 166.50 లక్షలు కేటాయించబడినాయి. 68.20 లక్షలు, పాత జమిందారీ ప్రాంతాల్లోని చెరువుల అభివృద్ధికి, గండ్లుపడ్డ చెరువుల మరమ్మతులకు 'కట్ట నిర్మాణం' పద్దుకింద ఖర్చు చేయవచ్చునని, ఇటీవల ప్రభుత్వం నిశ్చయించింది. అందువలన కేంద్ర ప్రభుత్వగ్రాంటు ఇందుకు ఉపయోగించ వీలు కలిగింది. అయితే, రూ. 20,000 లు, అంతకన్నా ఎక్కువ ఖర్చు అయ్యే చెరువులకే ఇది వర్తిస్తుంది. స్థానిక ప్రజల సహకారాన్ని, ఉత్సాహాన్ని పొంది, పని తొందరగా జరిగేట్టు చూడటానికిగాను, ఇంకా కొన్ని రాయితీలను ప్రభుత్వము సమకూర్చింది.

వరద నివారణ పథకాలు :

28 నీటిపారు పనులకు, పంటపొలాలకు, ప్రజలకు వరదలవల్ల కలుగుతున్న నష్టాన్ని నివారించేందుకై, రాష్ట్రంలోని నదులన్నింటికీ ఒక సమగ్ర పథకం తయారుచేయబడింది. ఖర్చు రూ. 60 కోట్లు ఉంటుంది. కనీసం ఆరు కోట్లయినా కేటాయించవలసి ఉంటుందని, పదేపదే విజ్ఞప్తిచేసినా, కేంద్ర ప్రభుత్వం రెండవ ప్రణాళిక క్రింద రూ. 1.77 కోట్లకు మాత్రమే కేటాయించింది. 1959 మార్చి నెల చివరకు. అప్పటికే రూ. 101.57 లక్షల ఖర్చు అయింది. 1959-60 బడ్జెట్‌లో చివరికి తేలిన కేటాయింపు రూ. 60 లక్షలు. 1960-61 సంవత్సరానికి రూ. 119 లక్షలు కేటాయించబడినాయి. ఏమ్మెలగ ఎర్రకాలవ, తాండవ పనులకు సంబంధించిన వరద నివారణ జలాశయాలను గురించి, ఉప్పుటేరును వెడల్పుచేసే పథకం గురించి, కేంద్ర జల విద్యుచ్ఛక్తి సమితి సాంకేతిక పరిశీలనలు జరుపుతోంది. అఖండ గోదావరి వరదకట్టలను ఎత్తుచేసి, గట్టిపరచే అంచనాలను కూడా యీ సమితి పరిశీలిస్తోంది. ఈ అంచనాలబట్టి ఖర్చు రూ. 168.29 లక్షలు ఉంటుంది. ఏలేరు జలాశయము పథకం పరిశీలనలో ఉన్నది. వరదల ఉధృతాన్ని తగ్గించే జలాశయాల ఫలితంగానూ, వరద నివారణ పథకాల మూలంగానూ, సుమారు 400 లక్షల ఎకరాలకు ముంపు ప్రమాదం తొలగవచ్చును. రెండవ ప్రణాళిక ముగింపునాటికి, సుమారు లక్ష ఎకరాల ప్రాంతానికి వరద బాధ తప్పుతుంది.

29 ఈ పనులను తొందరగా కొనసాగించేందుకు గాను, ప్రత్యేకంగా ఒక కేంద్రం మంజూరు చేయబడింది. దీనికి ఒక సూపరింటెండింగ్ ఇంజనీరు ఉంటాడు. ప్రధాన కార్యాలయం ధవళేశ్వరంలో ఉంటుంది. ఈ పనులకు సంబంధించిన మూడవ పంచవర్ష ప్రణాళిక కూడా తయారవుతోంది. 1960 డిసెంబరుకు ముందు తలపెట్టిన పథకాలన్నింటిని గురించి పరిశోధనలు పూర్తి చేయటానికి తగు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందు మూలంగా, వచ్చే పదాది ముగింపునాటికి వాటిని మంజూరుచేయటానికి వీలవుతుంది. దీని నిమిత్తమై అనుభవమున్నట్టి సూపరింటెండింగ్ ఇంజనీర్లక్రింద, ప్రత్యేక పరిశీలనా కేంద్రాలు ఆంధ్ర ప్రాంతంలోనూ, తెలంగాణా ప్రాంతంలోనూ పని చేస్తున్నాయి.

అల్లూరి సత్యనారాయణరాజు,
పబ్లిక్ వర్క్సుశాఖ మంత్రి.

*